సంపుటము VII
నెం. 5

20 ఏప్రిల్, 1990,
శుక్రవారము,
(శక సం. 1912,
చైత్రం - 30).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

<u>విషయ సూచిక</u>

| | | పేజీ నెం. |
|---|---|---|
| 1. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. 569 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు. | .. 606 |
| 3. | సభా కార్యక్రమము. | .. 611 |
| 4. | రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు: | |
| | (1) విశాఖపట్నంలో ఉక్కు కర్మాగార స్థాపనకు జరిపిన ఆందోళనలో మరణించిన వారిపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పన మరియు మరణించినవారి స్మారక చిహ్నాల నిర్మాణం గురించి. | .. 633 |
| | (2) ఫుడ్స్ ఫ్యాక్టరీలో నిధుల దుర్వినియోగం గురించి. | .. 638 |

(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ, ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది
1992.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ పి. రామచంద్రారెడ్డి |
| ఉపసభాపతి | : శ్రీ ఎ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ కె. ప్రభాకరరావు |
| | : శ్రీమతి ఎస్. ఉమాదేవి వెంకట్రామరెడ్డి |
| | : శ్రీ డి. శ్రీపాదరావు |
| | : శ్రీ కె. కళావెంకటరావు |
| | : శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : శ్రీ జి. యాదగిరిరెడ్డి |
| కార్యదర్శి | : శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : శ్రీ పి. సత్యనారాయణశాస్త్రి |
| ఉపకార్యదర్శులు | : శ్రీ వి.వి. భాస్కరరావు |
| | : శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీమతి ఎస్.జి. సుమిత్రాబాయి |
| | : శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : శ్రీ జి. సూర్యనారాయణరెడ్డి |
| | : శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| | : శ్రీ టి.వి. రామారావు |
| | : శ్రీ జి. రంగారెడ్డి |
| | : శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : శ్రీ ఏ.డి. భాస్కరరెడ్డి |
| ఛీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎం.హెచ్. కేశవరావు |

పేజీ నెం.

5. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గలిగిన విషయములు:

(1) పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరములోని ఎం.ఆర్.కె. పాలిటెక్నిక్‌లోని దుర్వినియోగములను గురించి. .. 640

(2) నెల్లూరు జిల్లాలోని తీవ్ర అనావృష్టి పరిస్థితుల గురించి. .. 643

6. 1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన. . 649

(1) అభ్యర్థన నెం. XXI - పట్టణాభివృద్ధి.
(2) అభ్యర్థన నెం. XXXVI - గ్రామీణాభివృద్ధి.
(3) అభ్యర్థన నెం. XLIX - స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలకు నష్ట పరిహారములు మరియు ప్రత్యేక కేటాయింపులు.
(ప్రతిపాదించబడినవి)

7. అనధికార తీర్మానం:

భారత రాజ్యాంగంలో 'పనిహక్కు' నిర్దేశాన్ని చేర్చుటక్కై భారత ప్రభుత్వాన్ని ఒప్పించవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి. .. 655

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(రెండవ సమావేశము : ఇరవై నాల్గవ రోజు)

---

శుక్రవారము, ఏప్రిల్ 20, 1990.

---

(సభ ఉదయం 8.30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న నెం. 281 (1638) మొదటి ప్రశ్న సభ్యులు కోరినందు వలన వాయిదా వేయడమైనది.

### ఎల్.బి. నగర్‌లోని సిరీస్ కంపెనీవల్ల నీటి కాలుష్యము

282-

*1579- సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), మహమ్మద్ రజబ్ అలీ (సుజాత నగర్), డి. చినమల్లయ్య (ఇందుర్తి), కె. బిక్షం (బూర్గంపహాడ్), సి. విఠల్ రెడ్డి:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎల్.బి. నగర్ మరియు పరిసర ప్రాంతములలో సిరీస్ కంపెనీ వల్ల నీటి కాలుష్యము ఏర్పడిన విషయము వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని నివారించుటకు తీసుకున్న చర్యలేమి?

ముఖ్యమంత్రి (డా. ఎం. చెన్నారెడ్డి):- (అ) అవునండీ.

(ఆ) ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నిర్ణయించిన కాలుష్య నివారణ ప్రమాణాలను పరిశ్రమ పాటించనందున 1986, పరిసరాల సంరక్షణ చట్టంలోని 5వ విభాగం క్రింద సంజాయిషీ నోటీసు జారీచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మండలి సిఫారసు చేసింది. ఆ ప్రకారంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రైవట్యం ననుసరించి ఆ పరిశ్రమకు సంజాయిషీ నోటీసును జారీచేయడమయింది. ప్రస్తుతం ఆ విషయం హైకోర్టులో పెండింగులో ఉంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి 1986 సంవత్సరములో రాష్ట్ర ప్రభుత్వానికి సిరీస్ కంపెనీ వారి మీద సంజాయిషీ నోటీసు జారీ చేయాలని రికమెండు చేశారు. వారు రికమెండు చేసి నాలుగు సంవత్సరాలు అయినది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

యిన్ని సంవత్సరాలు పెండింగులో ఉంచవలసిన అవసరం ఎందుకు ఏర్పడవలసి వచ్చింది· ప్రాసిక్యూషను చేయమని ఆదేశాలు యిచ్చేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుందా?

డా· ఎం· చెన్నారెడ్డి:- యిది మొట్టమొదట మున్సిఫ్ కోర్టులో విచారణకు వచ్చింది· అది ఉండగా వారికి నోటీసు యివ్వడం జరిగింది· అఫీషియల్స్ అక్కడకు పోయి చూసి వచ్చారు· The Metro Water Works of Hyderabad laid the water distribution lines at a cost of Rs. 2.35 lakhs in a year. వారు యిచ్చిన సూచన ప్రకారం 2,35,000 రూపాయలతో పైపు లైను వేశారు· దీనితో తృప్తి కాలేదు· వారు హైకోర్టుకు వెళ్ళారు·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- ముఖ్యమంత్రిగారు యిచ్చిన సమాధానం వల్ల ఈ సమస్యకు న్యాయం కలగడం లేదని నా అభిప్రాయం· అక్కడ ఒకవైపు కాలుష్యము ఏర్పడుతూంది· వారు దీనిని కోర్టు ద్వారా లిటిగేషను సాగిస్తున్నారు· హైకోర్టులో ఈ కేసును సత్వర పరిష్కారం చేసి కాలుష్య నివారణకు ఎందుకు ప్రయత్నం చేయరు· యిది ప్రజోపయోగకరమైన సమస్య కాబట్టి ప్రభుత్వము ఎందుకు శ్రద్ధ తీసుకోవడం లేదు· ముఖ్యమంత్రిగారు హైకోర్టులోని కేసును పెండింగులో కొనసాగనివ్వకుండా వెంటనే సత్వర పరిష్కారం కోసము ఎందుకు ప్రయత్నం చేయరు?

డా· ఎం· చెన్నారెడ్డి:- పరిస్థితి నాకు కూడా సంతృప్తికరంగా లేదు· ఉన్న పరిస్థితిలో డిపార్టుమెంటు ద్వారా ప్రయత్నం చేసిన తరువాత చివరకు 1989 సంవత్సరము అక్టోబరు నెలలో రికమెండు చేస్తూ వచ్చింది· It was recommended to the State Government to issue show-cause notice. నవంబరు 1989లో వారికి నోటీసు యివ్వడం జరిగింది· The Inspector of Factories in November, 1989 had observed some leakages of Ammonia and Sulphur Components in electrical industry. Further, upgrading the affluent treatment plant and scribbing equipment to scrib Sulphur and Ammonia intially proposed. యిది జరుగుతూ ఉన్నప్పుడు వారు హైకోర్టుకు పోయారు· నవంబరు 1989లో వారు కోర్టుకు పోయారు కాబట్టి కోర్టులో యిది ఉండగా ఏమీ చేయడానికి వీలులేదు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- సిరీస్ కంపెనీ, తదితర కంపెనీల వలన అక్కడ వాటరు పొల్యూషను అవుతున్నది· దీని వలన చాలా ప్రాణాంతకంగా తయారు అయింది అక్కడ· అందులో కెమికల్స్ పడి ఆ వాటరు పొల్యూటెడ్ అయి చాలా మంది ప్రాణాలు పోతున్నాయి· ఈ విధంగా వాటరు పొల్యూషను వలన ప్రాణాంతకంగా తయారు అయినది అని రెండు మూడు రీసెర్చి సంస్థలు వారు కనుగొన్నారు· డి·డి·టి·, సల్ఫరు కాని వచ్చినే బాగుంటుంది· దీని గురించి వెంటనే సమావేశం ఏర్పరచేందుకు ముఖ్యమంత్రి గారు హామీ యిస్తారా?

డా· ఎం· చెన్నారెడ్డి:- అక్కడ ఉన్నటువంటి సరూర్‌నగర్ ఎసోసియేషను వారు 29-1-1990 తేదీన వెళ్ళి స్టే పెట్టారు· మూడు పార్టీస్‌కు సంబంధించి కేసు హైకోర్టులో పెండింగులో ఉండగా మనం ఏమి చేయలేము· ఏకర్చులో ఏదైనా ఆలోచన చేయవలసి ఉంటేమో, దాని గురించి ప్రయత్నం చేస్తాను·

శ్రీ ఎం· నరసింహారెడ్డి (శ్యాంపేట):– నేను మొదటిసారి అసెంబ్లీ సభ్యుడుగా ఎన్నిక అయినప్పుడు అప్పట్లో కెమికల్ రికవరీ ప్లాంటు గురించి చెప్పడం జరిగింది· వాటరు పొల్యూషను వలన బావులలో నీరు నల్లబడిపోయి నర్సరీ చావడం మొదలు పెట్టడం జరిగింది· అక్కడ త్రాగే నీరు పొల్యూషను అవుతున్నది· విడిచిపెట్టిన కెమికల్సు త్రాగే నీటిలో కలుస్తున్నాయి· రికవరీ ప్లాంటు పెట్టమని చెప్పినా సిరీస్ కంపెనీ రికవరీ ప్లాంటు పెట్టలేదు· అక్కడున్నటువంటి చుట్టుప్రక్కల సరూరు నగర్ వాసులకు, ఎల్·బీ· నగరవాసులకు ఎంతో యిబ్బంది కలుగుతున్నది· తక్షణమే చర్యలు తీసుకుంటారా?

మిస్టర్ స్పీకర్:– దానికి సమాధానము వచ్చింది, కూర్చోండి నరసింహారెడ్డిగారు·

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– 5–10 ఏండ్ల నుండి అలాగే జరుపుతూ పోతున్నారు· అందువల్లనే ముఖ్యమంత్రిగారి దృష్టికి, తమరి దృష్టికి తెస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:– అది చెప్పారు, కూర్చోండి·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:– ఆ చుట్టు ముట్టూ ప్రజలు నివసించే పరిస్థితిలో లేరు· దుర్వాసన విపరీతంగా వేస్తున్నది· వెంటనే దాన్ని ఆపడానికి వెంటనే పేరే ల్లైను కన్‌స్ట్రక్టు చేయడానికి ప్రభుత్వము ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వడానికి ముఖ్యమంత్రిగారు హామీ ఇస్తారా?

డా· ఎం· చెన్నారెడ్డి:– నేను మనవి చేశాను· ఆ విధంగా ఇన్‌స్ట్రక్షన్స్ అయితే అయ్యాయి· ఆదేశాలు ఇవ్వడం జరిగింది· 2 1/2 లక్షలు ఖర్చుచేసి, పైపులు వేసినా, దానివల్ల ఉపయోగం లేదు· దానిపైన చర్యలు తీసుకొన్నప్పుడు, వారు హైకోర్టుకు పోయారు· కాబట్టి అది హైకోర్టులో జనవరి నుండి పెండింగులో వుంది·

శ్రీ ఎం· రఘుమారెడ్డి (నల్గొండ):– ఈ విషయం గత 4–5 సంవత్సరాలుగా మా దృష్టికి వచ్చింది· నేను అక్కడ ప్రజా ప్రతినిధిగా వున్నప్పుడు, సిరీస్ కంపెనీతో స్థానిక ఎం·ఎల్·ఏ· గారు, మానేజిమెంటు, ఆ ప్రాంత వాస్తవ్యులు 3–4 సార్లు సమావేశము జరిపాము·

మిస్టర్ స్పీకర్:– రఘుమారెడ్డిగారు అది కోర్టులో పెండింగులో వుంది· ఇపుడు అడిగేది ఏమిటి?

శ్రీ ఎం· రఘుమారెడ్డి:– ఆ విషయం నాకు మొత్తం తెలుసు· దాని విషయంలో, మేమందరం సమావేశమైనప్పుడు, ఒక ప్రతిపాదన చేశాము· అక్కడ నుండి కాలుష్యాన్ని రింగు రోడ్డు ద్వారా, మూసీనదికి తీసుకొనిపోయే ప్రతిపాదన చేశాము· ట్రాన్స్‌పరెంటు పైప్స్ తెప్పించి, పైప్స్ ద్వారా మూసీకి తీసుకొనిపోయే ప్రతిపాదన వుండే, ఆ కాస్టును ఓనర్స్ భరిస్తారని మా ముందు అంగీకారానికి వచ్చారు· అది ప్రభుత్వానికి తెలుసునా? తెలిస్తే, ఏమి చేయబోతున్నారు? కోర్టులో ఈ వ్యవహారం పెండింగులో వుంది కదా అన్నారు· ప్రభుత్వము తాత్కాలికంగానైనా ఇది చేయమని కోరడం జరిగింది· కంపెనీ వారు అంగీకరించారు· ఈ విషయం ముఖ్యమంత్రిగారికి తెలుసా? తెలిస్తే, ఏమి చర్యలు తీసుకొంటున్నారు? ఎన్ని రోజులలో ఈ కార్యక్రమాన్ని తాత్కాలికంగానైనా అప్పజెప్పడానికి ప్రయత్నం చేస్తారు?

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- అధ్యక్షా, .....

Mr. Speaker:- Please resume your seat. I have not permitted anybody. Next Question No. 283 is postponed at the request of the Minister.

(ఇంటరప్షన్స్)

దయచేసి కూర్చోండి. నేను ఎవరినీ పిలువలేదు. అవన్నీ రికార్డులోకి వెళ్ళవు. Question Nos. 284 and 285 are postponed. The Minister as well as the Members requested. These will be posted after three days.

జంటనగరాలలో పాఠశాలలకు, దేవాలయాలకు సమీపంలో సారాయి దుకాణాలు

286-

*1437- సర్వశ్రీ పి. దాసు (సత్యవేడు), పి. శంకర్‌రావు (షాద్‌నగర్), టి. జీవన్ రెడ్డి (జగిత్యాల), ఎ. వీరప్ప (నల్లమడ), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- సివిల్ సప్లయిల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) జంటనగరాలైన హైదరాబాదు, సికిందరాబాద్‌లలో పాఠశాల భవనాలు, దేవాలయాలు యితర సార్వజనిక ప్రదేశాలలో అనేక సారాయి, మద్యముల దుకాణాలు ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) నగర పరిసర ప్రాంతాల్లోని అనేక మద్యము దుకాణాలు అనుమతి లేకుండానే బార్లను నడుపుతూ, రాష్ట్ర ఖజానాకు నష్టం కలిగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలియునా; అయినచో, సారా దుకాణాలను యితర ప్రదేశాలకు మార్చుటకు, అనధికారంగా బార్లను నడుపుటను నివారించుటకు తీసికొన్న చర్యలేవి?

అబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):- (అ) 1969, ఆంధ్రప్రదేశ్ అబ్కారీ (సారాయి, కల్లు లైసెన్సుల సాధారణ షరతులు) నియమావళి (5)వ నియమం ప్రకారం హైదరాబాదు, సికిందరాబాదు జంటనగరాలలో సారాయి దుకాణాలు ఉన్నాయి. అంటే, జంటనగరాలలోని విద్యా సంస్థలు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు వంటి ప్రార్థనా స్థలాల నుండి 50 మీటర్ల దూరంలో వున్నాయి. చిల్లర దుకాణాలలో విడిగా మద్యం అమ్మకాలను అనుమతించడం జరుగనందున, మద్యం దుకాణాలకు లైసెన్సును జారీ చేయడానికి దూరం ఎంత వుండాలనే విషయాన్ని నిర్దిష్టం పరచడం జరుగలేదు.

(ఆ) శాఖకు చెందిన అమలు విభాగం, రెగ్యులరు సంచారదళాలు గట్టి నిఘా వేసి లైసెన్సులను రద్దు పరచడంతో పాటు కాంపౌండు ఫీజు వసూలు వేయడం ద్వారా తప్పు చేసినవారిని శిక్షిస్తున్నారు.

శ్రీ పి. శంకరరావు:– జంటనగరాలలో గుడులకు, బడులకు దగ్గరలో వున్న సారా, లిక్కర్ దుకాణాలను వెంటనే తీసివేస్తారా? ఫ్యూచర్‌లో ఇటువంటి దుకాణాలను స్కూళ్లకు, దేవళాలకు, మసీదులకు, లేక చర్చిలకు దగ్గరగా లేకుండా వుండే ఏర్పాట్లు చేసి, అటువంటి వాటికి లైసెన్స్ ఇవ్వకుండా ఆదేశాలు ఇస్తారా? ఇల్లీగల్‌గా నడిపే వాటిపై రెయిడ్ చేసి, వాటిని మూసివేసి, రాష్ట్ర రెవిన్యూకు దెబ్బతినకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎం. పద్మనాభం:– సారా షాప్స్, అలాగే, కల్లు షాప్స్, రెసిడెన్షియల్ లొకాలిటీస్‌కు మందిరాలు, మసీదులకు, చర్చిలకు, స్కూళ్లకుగాని దగ్గరున్న చోట, ఆక్షన్‌కు ముందే తెలియజేస్తే, వాటిని వేరేచోట్లకు మార్పించడం జరుగుతుంది. మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో మార్చడం జరగదు. బార్స్ 3 లక్షల జనాభాకు పైన వున్న టవున్స్‌లో మాత్రమే వాటికి రెస్ట్రిక్షన్స్ లేవు. ఏదయినా ఆబ్జెక్షన్స్ వుంటే మాత్రం, పర్మిషన్ ఇవ్వకుండా ఉండడం జరుగుతుంది తప్ప, ఆబ్జెక్షన్స్‌లేని సందర్భములలో అవి ఇవ్వడం జరుగుచున్నదని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఎక్కడయితే పాఠశాలలుగాని, హరిజనవాడలుగాని, దేవాలయాలుగాని, మసీదులుగాని, చర్చిలుగాని వుంటాయో, అక్కడ మత్తు పదార్థాలు సారాగాని, కల్లుగాని వాటి దుకాణాలు పెట్టకుండా వుండాలని ఆదేశాలు స్పష్టంగా వున్నాయి. వున్నా లైసెన్సు ఇస్తున్నారు. ఆ విధంగా లైసెన్సులు ఇచ్చే అధికారులపై వ్యతిరేకంగా ఏమి చర్యలు తీసుకుంటారు? వెంటనే విచారణచేసి, రాష్ట్ర వ్యాప్తంగా, ఇక్కడనుండే మీరు ప్రత్యేకంగా అధికారులను పంపి, విచారణ చేసి, లైసెన్సులు రద్దు చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎం. పద్మనాభం:– 50 మీటర్సు లోపల పెట్టకూడదనే నిబంధన వుంది. 50 మీటర్సుకు లోపల వుంటే అవి నా దృష్టికి వస్తే రేపు ఆక్షన్ లోపల అవి తీయడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– నేను మీ దృష్టికి తీసుకొని రావలెనా?

శ్రీ ఎం. పద్మనాభం:– 3 లక్షల జనాభాకు లోపల వున్న టవున్స్‌లో విద్యా సంస్థలుగాని, మసీదులుగాని, చర్చిలుగాని వాటికి 100 మీటర్సు లోపల పెట్టకూడదనే నిబంధన వుంది. ఎక్కడయినా పెట్టినట్లు వుంటే, నా దృష్టికి వస్తే, వాటిని తొలగించడానికి ఏర్పాటు చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. శంకరరావు:– కుమ్మక్కయి, కరప్షన్‌కు అలవాటై పర్మిషన్ ఇచ్చిన వారిపై ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. బ్రాందీ దుకాణాలకు పర్మిషన్ ఇచ్చారు. అవి దుకాణాలు పోయి, బార్ షాప్స్‌గా తయారయ్యాయి. ఇటువంటి కరప్టెడ్ ఆఫీషియల్స్‌పై వెంటనే చర్యలు తీసుకొని వారిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను?

శ్రీ ఎం. పద్మనాభం:– అన్‌లైసెన్స్‌డ్ షాప్స్ రన్ చేసే వారిపైన ఎప్పటికప్పుడు నిఘా విభాగము చెక్ చేస్తున్నది.

మిస్టర్ స్పీకర్:– బ్రాంధీ షాపులు బార్స్‌లాగా తయారయ్యాయని అంటున్నారు.

శ్రీ ఎం. పద్మనాథం:– లూజ్ సేల్స్ ఎఫ్.ఎల్. 24 అని దాన్ని రిటెయిల్ షాప్‌లో అమ్మకూడదనే నిబంధనుంది. 1986–87లో 58 కేసులు, 1987–88లో 43 కేసులు, 1988–89లో 10 కేసులు, 1989–90లో అంటే 20–3–1990 వరకు 4 కేసులు బుక్ చేశాము. ఇంకా ఏవైనా నా దృష్టికి తెస్తే, వాటిమీద చర్యలు తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– ఇప్పటిలోగా ఇటువంటి ప్రశ్నలు అసెంబ్లీలో చాలాసారులు వచ్చాయి. ఎప్పటికి ఏమి చెబుతూ వచ్చారంటే, వచ్చే ఆబ్కారీ సంవత్సరం నుండి చూస్తామని, ప్రతిసారి ఇట్లాగే చెబుతూ వస్తున్నారు. అక్టోబరు ఇంకా 4–5 నెలలుంది. ఈ హర్రాజు జరిగే లోపల అక్కడక్కడ సమాచారాన్ని మీరే తెప్పించి పరీక్ష చేయించండి. సభ్యులను దేవులాడమంటే, ఎట్లా దేవులాడతారండి? నేను ఒకటి చెప్పవచ్చు. వారు యింకొకటి చెప్పవచ్చు. కావాలంటే డిపార్టుమెంటు ద్వారా చూచి, పవిత్ర స్థలాలను ఈ కాలుష్యం బారి నుండి దూరం చేయుటకు తగు చర్యలు తీసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. పద్మనాథం:– సర్వే చేయించి, రిపోర్టు తెప్పించి చర్యలు తీసుకొంటాను. టాడీ, యారాక్ మాత్రం మద్యలో తీసేదానికి వీలులేదు. షాప్సను షిఫ్టు చేయడానికి అధికారం లేదు. వచ్చే సంవత్సరం తమరు చెప్పినట్లుగా ఎక్కడెక్కడ ఈ బాధలున్నాయో గుర్తించి తగు చర్యలు తీసుకొంటానని మనవి చేస్తున్నాను.

50 శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ (సికిందరాబాద్):– అధ్యక్షా, నా కాన్‌స్టిట్యూయన్సీలో కనీసం 20 నుంచి 30 వరకు ఇల్లీగల్ యారాక్ షాపు ఉన్నాయి. చిలకలగూడాలో స్కూలు ప్రక్కనే కల్లు కాంపౌండు ఉంది. దానివల్ల ఆ స్కూలు పిల్లలకు స్కూలుకి రావడం చాల కష్టముగా ఉంది. అదేవిధంగా గాంధీనగర్‌లో ఎప్పుడూ కొట్లాటలు, కత్తిపోటులు జరుగుతున్నాయి ఇల్లీగల్ యారాక్ షాపుల గురించి. ఇంకా అడ్డగుట్ట ఏరియా, అది పెద్ద స్లమ్. మీకు తెలిసినదే. అక్కడ 7 ఇల్లీగల్ కల్లు షాపు ఉన్నాయి. అక్కడ ఎన్నో పోట్లాటలు జరుగుతున్నాయి. ఎంతోమంది పొడుచుకోవడం, చంపుకోవడం కూడ జరిగింది. అక్కడ ఉన్న పోలీసు స్టేషనులో చెబితే కూడ ఏమీ చేయలేకపోతున్నారు. ఈ విషయంలో మినిస్టరుగారు ఏ విధమైన చర్య తీసుకుంటారు?

శ్రీ ఎం. పద్మనాథం:– అధ్యక్షా, ఆ ఇల్లీగల్ షాపు లిస్టు నాకు పంపిస్తే నేను వెంటనే చర్య తీసుకుంటాను.

మిస్టర్ స్పీకర్:– 'మిడిల్ ఆఫ్ ది ఇయర్ తీసి వేయలేరు' అని అంటున్నారు కదా.

శ్రీ టి. పురుషోత్తమరావు (వరంగల్లు):– ఈ ప్రశ్న మార్కెటింగుకి సంబంధించిన ప్రశ్న. కల్లుని ఆల్కహాల్‌కి కంటెంటు తక్కువగా ఉండి ఇంకా బెస్టుగా ఈ టెక్నాలజీ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎం. పద్మనాథం:– అది సెపరేట్ క్వశ్చన్.

Mr. Speaker:– Question Nos. 287 (*1503) and 288 (*1296) are postponed.

## నెల్లూరు జిల్లా, పెళ్ళకూరు మండలం, పుల్లూరు గ్రామంలో భూముల ఆక్రమణ

289—

*1521— శ్రీ పసల పెంచలయ్య (సూళ్ళూరుపేట):— రెవెన్యూ శాఖ మంత్రి దయ చేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నెల్లూరు జిల్లా, పెళ్ళకూరు మండలం, పుల్లూరు గ్రామంలో గత 25 సంవత్సరాలుగా, ఆ గ్రామ హరిజనులు సాగుచేసుకొనుచున్న భూములను ఆ గ్రామ భూస్వాములు ఆక్రమించుకొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ భూముల విస్తీర్ణమెంత;

(ఇ) ఆ విషయాన్ని శాసనసభ్యులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినారా; అయినచో, అందుపై ప్రభుత్వం తీసికొన్న చర్యయేమి?

రెవెన్యూ శాఖ మంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):— (అ), (ఆ) లేదండి. సర్వే నెం. 115లోని 75.00 ఎకరాల ప్రభుత్వ భూమిపై పుల్లూరు గ్రామానికి చెందిన షెడ్యూలు కులాలు, ఇతర కులానికి చెందిన తదితర సభ్యుల మధ్య వివాదం వుంది. 1968 సంవత్సరంలో షెడ్యూలు కులాలతోపాటు ఇతరకులాలకు చెందిన కొంతమంది సభ్యులకు భూమిని కేటాయించడంవల్ల ఈ వివాదం చెలరేగింది. ఆ వివాదం ఇంకా కొనసాగుతుంది. రివిజను పిటీషను రూపంలో ఈ విషయం ప్రభుత్వం వద్ద ప్రస్తుతం పెండింగులో వుంది.

(ఇ) అవునండి. ఈ వివాదాన్ని శీఘ్రంగా పరిష్కరింపవలసిందిగా శాసనసభ్యులు సర్వశ్రీ 1. సి. దాసు, 2. పి. పెంచలయ్య, 3. సి.వి. శేషారెడ్డిగారలు ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు. ఈ రివిజన్ పిటీషన్‌ను విచారణ నిమిత్తం వాయిదా వేశారు.

శ్రీ పి. పెంచలయ్య:— ఈ విషయంలో రెవెన్యూ మంత్రిగారు సభను తప్పుత్రోవలో పెడుతున్నారు. 1959వ సంవత్సరం పుల్లూరు గ్రామంలో 115 సర్వే నంబరులో 75 ఎక రాల భూమిని 60 మంది హరిజనులకు కేటాయించారు; పట్టాలు ఇచ్చారు. ఈ లీజు పట్టాలు నాలుగు సంవత్సరాల గడువు పూర్తి అవగానే అప్పటి తాసీల్‌దారు వాళ్ళని, ఆ భూములు వాళ్ళ స్వాధీనంలో ఉన్నప్పటికి కూడ ఆ భూములను ఖాళీ చేయించుకుని 14 మంది నాన్ హరిజనులకు 12 మంది హరిజనులకు కేటాయించారు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:— మీరు ప్రశ్న అడగండి.

శ్రీ పి. పెంచలయ్య:— 1975వ సంవత్సరం డాక్టర్ చెన్నారెడ్డిగారి ప్రభుత్వం ఏర్పడినప్పుడు, 81వ సంవత్సరం కూడ రివ్యూ పిటీషన్ దాఖలు చేయడం జరిగింది. అప్పుడు ఈ భూములను హరిజనులకు కేటాయించారు. 5—1—85వ తారీఖున ఒక ఉత్తరువు జారీ చేసింది. అయితే భూములు మాత్రం హరిజనుల స్వాధీనంలో ఉన్నప్పటికి కూడ తాసీల్ దారు తప్పుచేసి కొంతమంది హరిజనులకు కాకుండా పట్టాలు ఇచ్చాడు.

మిస్టర్ స్పీకర్:— ఇది పద్ధతి కాదు. ప్రశ్న అడగండి.

శ్రీ పి. పెంచలయ్య:- కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వ పాలసీ మాత్రమే గాని.....

Sri D.K. Samarasimha Reddy:- In this particular case, I am now functioning as a quasi-judicial authority because I am now seized of the matter. Now, as it is, I cannot disclose or I cannot express my mind. I think, the Hon'ble Member will appreciate. One thing I can say. We are not interested in protecting this side or that side. Even the judgment of the revision has been given at the request made by the Harijans and the law will take its own course and justice will be done.

శ్రీ పి. పెంచలయ్య:- ఇది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనికి వచ్చిన తరువాతనే ఇది ఉత్పన్నం అయింది అధ్యక్షా, ఈ సమస్య. అందువల్ల నేను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రివిజనులో ఉంది. దానికి జడ్జిమెంటు ఇవ్వవలసి ఉంది. అది క్వాజీ జుడీషియల్ అని మంత్రిగారు చెప్పారు.

శ్రీ పి. పెంచలయ్య:- ఇంతకు ముందు రివిజనులో ఉంది. జడ్జిమెంటు ఇచ్చారు. మరల రెండవసారి రివిజన్ పిటిషన్ ఇచ్చారు. అట్లా ఎన్నిసార్లు అయినా పిటిషన్ వేయవచ్చునా. దానికి టైమ్ బార్ లేదా?

Mr. Speaker:- Was there any earlier revision petition?

Sri D.K. Samarasimha Reddy:- Earlier, an order has been passed. Against that order, again, the Sub Collector has passed order. Again, it is by way of an appeal. I made it very clear that we are interested in the disposal of the matter. The moment the Session is over, I will give a date and dispose off the matter.

శ్రీ సిహెచ్.వి. శేషారెడ్డి (సర్వేపల్లి):- ఎన్ని రోజులలో హరిజనులకు న్యాయం కలుగజేస్తారు?

Sri D.K. Samarasimha Reddy:- The moment the Session is over, I will give a date and dispose it off.

శ్రీ పి. పెంచలయ్య:- ఇది 1981లో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నారు; ఈ రివిజన్ పిటిషన్ పైన. కాని ఆ నిర్ణయాన్ని ఇప్పటి వరకు ప్రభుత్వ అధికారులు అమలు పరచలేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు మంత్రిగారు చెప్పింది వినలేదు.

శ్రీ పి. పెంచలయ్య:- అది అంతా అబద్ధం అండి. నా దగ్గర మెటీరియల్ ఉంది. ఆ ప్రభుత్వం వారు తీసుకున్న నిర్ణయం సర్.

Mr. Speaker:- Let revision be disposed off.

## క్రొత్త జిల్లాల ఏర్పాటు

*615- సర్వశ్రీ గౌతు శ్యామసుందర్ శివాజీ (సోంపేట), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం), ఎ. మాధవరెడ్డి, సిహెచ్. రామచంద్రారావు (తాళ్లరేవు):- రెవిన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో క్రొత్త జిల్లాలను ఏర్పాటుకు ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) అయినచో, వాటి వివరములు ఏవి?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదండీ.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భువనగిరి):- చిత్తూరు జిల్లా తిరుపతి కేంద్రంగా తీసుకొని బాలాజీ జిల్లాగా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా? అదే విధంగా పెద్ద జిల్లా అయిన ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల్‌ను కేంద్రంగా నిర్ణయం చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, మొదట ఆన్సర్‌లోనే నేను క్లియర్‌గా లేదండి అని సమాధానం యిచ్చాను. కాని కొన్ని ప్రపోజల్సు అయితే ఉన్నమాట వాస్తవమే. ఆ ప్రపోజల్సు ప్రపోజల్సుగానే ఉన్నాయి. గవర్నమెంటు ఆఫ్ ఇండియా ప్రపోజల్సు ఇన్‌స్ట్రక్షన్సును దృష్టిలో పెట్టుకుని జూరిస్‌డిక్షన్ ఆఫ్ ది విలేజ్, మండల్, డిస్ట్రిక్టు లెవెల్స్‌లో వాటిని మొత్తంగా ఫ్రీజ్ చేయాలి. కాబట్టి యిపుడు ఏమీ జిల్లాలలోని మార్పిడులు పనికిరావు. అందువల్లనే యిపుడు ఏమీ కొత్త జిల్లాల ఏర్పాటు ప్రపోజల్స్ లేవని మొదటనే ఆన్సరులో చెప్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. రామచంద్రారావు:- అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో 21 శాసన సభ నియోజకవర్గాలు 3 పార్లమెంటు నియోజకవర్గాలు ఉండి యీ రాష్ట్రంలోని పెద్ద జిల్లాగా, దేశం మొత్తంలో కూడా పెద్ద జిల్లాగా పేరు పొంది 45 లక్షల జనాభాతో 5 రెవెన్యూ డివిజన్లతో ఆ జిల్లా ఉంది. కాబట్టి యీ తూర్పు గోదావరి జిల్లాను రెండుగా విభజించి 2 ప్రత్యేక జిల్లాలుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. తరువాత కోనసీమను కేంద్రంగా చేస్తూ కోనసీమ జిల్లాగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులేమైనా ప్రభుత్వానికి అందినవా? అదేవిధంగా కోనసీమ జిల్లాను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేస్తుందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సర్, రిక్వెష్టులు అయితే చాలా ఉన్నాయి. కొత్త జిల్లాలు చేయడంలో చాలా ఖర్చు భరించవలసిన పరిస్థితి. దానిని దృష్టిలో ఉంచుకుంటే

ఓవర్ అండ్ ఎబొవ్ యీ జిల్లాల ఏర్పాటుకు 9 రిక్విజిషన్స్ వచ్చినాయి. పశ్చిమ గోదావరి జిల్లాను, ఖమ్మం జిల్లాలో భద్రాచలం జిల్లాగానూ, వరంగాల్ జిల్లాను, విజయవాడ అర్బన్ డిస్ట్రిక్టు జనరల్‌గా యిలా రిక్వెస్టులు వచ్చినాయి. అట్లాగే ఆదిలాబాదు జిల్లాలోని మంచిర్యాల్‌ను కేంద్రంగా ఒక జిల్లాను ఏర్పాటు చేయాలని నంద్యాల కేంద్రంగా కర్నూలు జిల్లాను విడకొట్టి ఒక జిల్లాను ఏర్పాటు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా అని, పాడేరు జిల్లా అని, రాజమండ్రి జిల్లా కేంద్రంగా తూర్పు గోదావరి జిల్లాను విడగొట్టాలని 9 విజ్ఞాపన పత్రాలు వచ్చాయి. ఈ విధంగా జిల్లాలను విడగొట్టుకుంటూ పోతే ఎక్కువ ఫైనాన్షియల్ కమిట్‌మెంటు వుంటుంది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుంటే యీ రిక్విజిషన్స్ అన్నీ కూడా ఫ్యూచర్‌లో ఏర్పాటు చేయడాన్ని పరిశీలించడానికి పెండింగులో పెట్టడం జరిగింది. ఇప్పుడు ఏమీ జిల్లాల విభజనకు నిర్ణయం తీసుకోలేదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారు యిప్పుడు రిక్వెస్టులు వచ్చినాయి కాని నిర్ణయాలు తీసుకోలేదని అన్నారు. ఇక ఆయనను ఏమి అడుగుతారు.

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):– ఇపుడు గత 10 సంవత్సరాలుగా ఏ జిల్లా విభజన జరగలేదు. మండలాల విభజన తీసుకున్నాము. ట్రయిబల్ ఏరియాస్‌లో నక్సలైట్స్ ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయాలని పాపులేషన్ బేసిస్‌మీద తీవ్రంగా పెరిగిన జనాభాను దృష్టిలో పెట్టుకొని యీ జిల్లాల విభజన చేస్తారా? జిల్లాలను కొత్తగా విభజన చేయడానికి వీలుగా సెంటర్‌ను ఒప్పించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– నేను యీ జిల్లాలను క్రియేట్ చేసే అవసరం లేదని కాని సభ్యుల యొక్క రిక్వెస్ట్ తప్పు అని కాని చెప్పలేదు. అయితే నేను యిందులో ఉన్న ప్రాబ్లమ్స్ ఏమిటో వివరించాను. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారికి సభ్యుల సూచన ప్రకారం జిల్లాల విభజన విషయంలో తెలియజేయగలనని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు:– తూర్పు గోదావరి జిల్లా సెంట్రల్ డెల్టా ప్రాంతం దాని మూడు ప్రక్కల గోదావరి, మరొక ప్రక్క సముద్రము, ఒక ప్రక్క డెల్టా భూమి ఉంది. కాబట్టి ఆ తూర్పు గోదావరి జిల్లాను విభజన చేస్తే తప్పు ఏమీ ప్రయోజనం ఉండదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటారు? గతములో రంగారెడ్డి జిల్లానుగాని, యితర జిల్లాలనుగాని విభజన చేసినపుడు ఏ విధంగా చేసారో అదే విధంగా యీ తూర్పు గోదావరి జిల్లాను కూడా విభజన చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– సభ్యుని కోరిక సబబుగానే ఉంది. దానిని కూడా పరిశీలనలోనికి యితర రిక్వెస్టులతోబాటు తీసుకుంటాము.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– ఈనాడు ఉన్న ఆర్థిక పరిస్థితి దృష్ట్యా 9 జిల్లాలను విభజన చేయకపోయినా పరిపాలనా సౌలభ్యము దృష్ట్యా 3 జిల్లాలను అయినా అవి ఆదిలాబాదు, ఖమ్మం, భద్రాచలం కేంద్రంగా, మరియు తూర్పు గోదావరి జిల్లా యీ మూడు అయినా విభజన చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ కె. వెంకటేశ్వరరావు:- ఈ రిక్వెస్టులు అన్నింటిని బట్టి విశాఖపట్నంను కూడా విభజించడానికి వీలుగా అది 10వ జిల్లాగా లిస్టులో మంత్రిగారు ఉంచుకుంటారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఐ విల్ బేర్ ఇట్ ఇన్ మై మైండ్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- మంత్రిగారు మాట్లాడుతూ యీ జిల్లాల విభజనకు చాలా డబ్బు కావాలని అంటున్నారు. అసలు జిల్లా విభజన చేయాలంటే ఎంత డబ్బు అవసరం అవుతుంది? ఒకచోట 10 లక్షల జనాభాతో ఒక నియోజకవర్గమని, మరొక 10,000 జనాభాతో ఒక నియోజకవర్గమును చేస్తూ పోతున్నారు. కాబట్టి యూనిఫారమ్‌గా యీ డబ్బు శాంక్షన్ చేయడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎంత డబ్బు ఖర్చవుతుంది అనే దానికి ప్రిసైజ్ ఫిగర్ నా వద్ద లేదు. It varies from place to place and circumstances to circumstances. It involves huge expenditure. కాని ఒక్క విషయం - It involves huge expenditure. అని మటుకు నా వద్ద ఉన్నది. అంతకంటే నేను ఎక్కువ చెప్పడానికి లేదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):- మా నల్లగొండ జిల్లా, వరంగల్లు జిల్లా, మెదక్ జిల్లా - ఈ ప్రాంతము ఏదయితే ఉందో అలాగే జనగాం చుట్టుపట్ల ఇది కరువు ప్రాంతము. గతములో కూడా నేను ఈ హవుస్‌లో చెప్పాను. ఈ కరువు ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పరచి దానికి ఇందిరాగాంధీ జిల్లాగా పెట్టే ప్రపోజల్ ఏమైనా ఉందా? ఈ కరువు ప్రాంతాన్ని ఇందిరాగాంధీ జిల్లాగా ఏర్పరచాలని నేను మంత్రిగారిని రిక్వెస్టు చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- లిస్టు చదివినారు, అది అందులో లేదు. మీరు రిక్విజిషన్ పంపండి.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి:- ఇందిరాగాంధీ జిల్లాగా నామకరణం చేయాలని, జిల్లాను ఏర్పరచాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- సభ్యుని కోర్కె కాగితము రూపములో పెట్టి పంపితే 9కి తోడు 12 క్రింద లెక్క కట్టి దీనిని కూడా పరిశీలిస్తాము.

(ఇంటరప్షన్)

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):- ఇంతకుముందు నంద్యాల పార్లమెంటు సభ్యుడు స్వామిభక్తి నిరూపించుకోవడానికి నంద్యాలను నందీశ్వర్, నందమూరి పేరు పెట్టమన్నారు. ఏమైనా ఒకవేళ కొత్త జిల్లా కనుక ఏర్పాటు చేస్తే అదే పేరు ఏమైనా పెడతారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

Mr. Speaker:- That will not arise here. కన్సిడరేషన్‌లో లేదన్నారు.

శ్రీ సిహెచ్. రామచంద్రరావు:- తూర్పు గోదావరి జిల్లాను రెండు జిల్లాలుగా ప్రభుత్వం చేయకపోయినట్లయితే అక్కడి ప్రజానీకమంతా నష్టం జరుగుతుందని ఆందోళన చేయబోతున్నారు. మీరు వెంటనే దానికి న్యాయం చేస్తారా, లేదా?

Mr. Speaker:- No, No. Need not arise.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రజానీకం నష్టపోతోంది.

Mr. Speaker:- Please resume your seat. The question is irrelevant. Don't disturb the House. Don't threaten.

(ఇంటరప్షన్స్)

త్రెటెన్స్ ఇవ్వడం సప్లిమెంటరీ కాదు. దయచేసి కూర్చోండి.

## హైదరాబాద్‌లోని దక్కన్ వైద్య కళాశాల

291-

*1427- సర్వశ్రీ పి. శంకర్‌రావు, టి. జీవన్‌రెడ్డి, సి. దాసు, ఎ. వీరప్ప:- రోడ్లు భవనముల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లోని దక్కన్ వైద్య కళాశాలను, 1989-90 విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను చేర్చుకొనుటకు ప్రభుత్వం అనుమతించిందా;

(ఆ) భారతీయ వైద్య మండలి సదరు కళాశాలను అనుమతించినదా; అయినచో, విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ గరపుటకు, సదరు కళాశాలను ఏ ఆసుపత్రికి అనుబంధించినారు;

(ఇ) కేటాయింపు నిబంధన మొదలగు వాటిని పాటించుచూ ఎంట్రన్స్ పరీక్షా ప్రాతిపదికపై సదరు కళాశాలలో విద్యార్థులు చేర్చుకొనబడినారా?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి):- (అ) లేదండీ. అయినప్పటికీ, సుప్రీంకోర్టు 22-9-1989న మధ్యకాలీన ఉత్తరువు జారీచేసింది. 1989-1990లో మొదటి సంవత్సరం ఎం.బి.బి.ఎస్. కోర్సులోకి దక్కన్ వైద్య కళాశాల 100 మంది విద్యార్థులను తీసుకొనడానికి అనుమతించవలసిందిగా ఆ ఉత్తరువులో ప్రభుత్వాన్ని ఆదేశించింది.

(ఆ) వైద్య కళాశాలలోని సౌకర్యాలు, విద్యా ప్రమాణాలను అనుసరించి మాత్రమే భారతీయ వైద్య మండలి గుర్తింపును మంజూరు చేయవలసి ఉంటుంది. భారతీయ వైద్య మండలి ఈ కళాశాలకు ఇప్పటివరకు మంజూరుఇవ్వలేదు. అయితే, 1988లో 50 మంది విద్యార్థులను చేర్చుకొనడానికి కళాశాల అధికార వర్గానికి 1988, జూన్‌లో వారు అనుమతి ఇచ్చారు. భారతీయ వైద్య మండలి తనిఖీ నివేదిక ప్రకారం, (1) సికింద్రాబాదులోని దక్షిణ మధ్య రైల్వే ఆసుపత్రి, (2) బార్కస్‌లోని ప్రిన్సెస్ ఆస్రా ఆసుపత్రి

(3) ముస్లిం మెటర్నిటీ ఆసుపత్రి, (4) కేంద్ర రిజర్వు పోలీసు సిబ్బంది ఆసుపత్రిని దక్కన్ వైద్య కళాశాలకు అనుబంధించడం జరిగింది.

(ఇ) లేదండీ.

డా. పి. శంకరరావు:- రూల్ ఆఫ్ రిజర్వేషన్ అక్కడ పాటిస్తున్నారా? తరువాత ఏ ఏ హాస్పిటల్స్‌లో స్టూడెంట్స్‌కు ప్రాక్టికల్ ట్రెయినింగు ఇస్తున్నారు? ఆ హాస్పిటల్స్ గవర్నమెంట్ ద్వారా, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ద్వారా రికగ్నయిజ్ అయి ఉన్నాయా? కాలేజీలో ఉన్న స్ట్రెంగ్త్ ఎంత? ఎంట్రన్స్ టెస్ట్‌లో పాస్ అయిన వారినే కాకుండా ఇంకా డొనేషన్‌తో అక్కడ తీసుకుంటున్నారా? డొనేషన్ పద్ధతి ఇంకా ఉందా? ఇంకొకటి - అక్కడ అడ్మిషన్స్‌లో స్పెషలైజ్డ్ సబ్జెక్ట్స్‌కు కూడా అడ్మిషన్స్ తీసుకుంటున్నారా? ఇవి కూడా మంత్రిగారు తెలియజేయాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:- ఈ కళాశాల 1984లో మరి అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం 7-9-1984 తేదీన ఇన్ ప్రిన్సిపల్ ఎగ్రీ అయినట్లు, తరువాత ఈ కళాశాల ప్రారంభించడానికి ఏక్షన్ కమెన్స్ చేయమని ఉత్తరువు జారీ చేసింది. తరువాత, 1986లో అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వం ఈ ఉత్తరువును కేన్సిల్ చేసింది. తరువాత దారుసలాం ట్రస్టు - దక్కన్ మెడికల్ కాలేజీ స్థాపించినటువంటివారు కోర్టులకు వెడుతూ వస్తున్నారు. కోర్టులో ఇన్‌టెరిమ్ ఆర్డర్స్ పొందారు ముందు హైకోర్టులో. తరువాత ఆర్డర్సు ఆబ్సొల్యూట్ చేయడం జరిగింది. అక్కడ కూడా మరల ఈ దారుసలాం ట్రస్టు వారు పోయి 1988లో 100 మంది అడ్మిషన్‌కు, 1989లో 100 మంది అడ్మిషన్‌కు ఉత్తరువులు తెచ్చుకోవడం కూడా జరిగింది. ఇక్కడ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు. లేటెస్టు ఆర్డర్ ప్రకారం - సుప్రీం కోర్టు వారు ఇచ్చినది ఏమిటంటే 70 మంది ముస్లిమ్‌లను మెరిట్ ప్రకారం చేర్చుకోవాలని, 30 మంది ఇతరులను మెరిట్ ప్రకారం చేర్చుకోవాలని 1989లో ఇచ్చినటువంటి ఉత్తరువు 18-12-1989న సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఫలితంగా అది వచ్చింది. మెరిట్ ప్రకారంగా చేర్చుకోమన్నారు. రిజర్వేషన్ మాత్రం పాటించడం లేదని స్పష్టమవుతోంది. 1984-1985లో 100 మందిని చేర్చుకున్నారు. 1985-1986లో 50 మందిని చేర్చుకున్నారు. 1986-87లో 100 మందిని చేర్చుకున్నారు. కాని ఈ విషయములో ప్రభుత్వం అనుమతి, కోర్టు అనుమతి కాని లేదు. 1987-1988లో ఎవరిని చేర్చుకోలేదు. 1988-1989లో 100 మందిని సుప్రీంకోర్టు ఇన్‌టెరిమ్ ఆర్డర్ ప్రకారం చేర్చుకున్నారు. 1989-1990లో 100 మందిని ఇన్‌టెరిమ్ ఆర్డర్ ప్రకారంగా చేర్చుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో పాస్ అయిన వారిని తీసుకున్నారా లేక వారి దగ్గర అప్లికేషన్స్ పెట్టిన వారిని తీసుకున్నారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి:- కోర్టు డైరక్షన్ మాత్రం ఎమ్‌సెట్ లోంచి మెరిట్ ప్రకారం తీసుకోమని అర్థం అని నాకు అనిపిస్తోంది. కాని ఆ విధంగా పాటించడం లేదు. సుప్రీంకోర్టు వారు ఇక్కడ ఉన్నటువంటి సిటీ సివిల్ కోర్టు ప్రిన్సిపల్ జడ్జిని ఎంక్వయిరీ చేయమని ఆదేశిస్తే, ఆయన ఎంక్వయిరీలో వారు ఏదీ కూడా ప్రాపర్‌గా చేయలేదని అడ్మిషన్స్ కూడా సిటీ సివిల్ కోర్టు ప్రిన్సిపల్ జడ్జి రిపోర్టు ఇచ్చారు. దాని మీద ఇంతవరకు సుప్రీంకోర్టు ఫైనల్ జడ్జిమెంట్ ఇవ్వలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మన రాష్ట్రములో సీట్స్ సరిపోక స్టూడెంట్స్ చాలా మంది మెడిసన్ సీట్స్‌కు కర్నాటక, మహారాష్ట్రలకు వెళ్ళడం వల్ల లక్షల, కోట్ల రూపాయలు మన రాష్ట్రం నుంచి వెళ్ళిపోవడం జరుగుతోంది. ప్రైవేటు మెడికల్ కాలేజీలకు పర్మిషన్ ఇచ్చే ప్రతిపాదన ఏమైనా ప్రభుత్వం దగ్గర కొత్తగా ఉందా? మరి అటువంటిది ఉన్నట్లయితే ఈ సంవత్సరం ప్రైవేటు కాలేజీలకు పర్మిషన్ ఇస్తున్నారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- దాని విషయములో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మూడు ప్రాంతాలలో మూడు కాలేజీలు - నెల్లూరు, అనంతపూర్, నిజామాబాదులలో మన ఎజెండాలో చేర్చడానికి ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. మంత్రిమండలి సమావేశములో చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

డా. పి. శంకరరావు:- రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఇంప్లిమెంట్ చేయకపోవడం గురించి ప్రభుత్వం ఏమైనా చర్య తీసుకుంటుందా? ఉత్తరువులు ఇవ్వడం వేరే అది ఇంప్లిమెంటేషన్ వేరే. టైమ్ బౌండ్‌గా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా?

Sri Nallapareddy Srinivasulu Reddy:- It all depends upon the final judgment to be delivered by the Supreme Court.

SEATS IN REGIONAL ENGINEERING COLLEGE

292-

*1600-Q.- Sri M. Omkar (Narsampet):- Will the Minister for Technical Education be pleased to state:

(a) the number of seats earmarked for the students of Andhra Pradesh in different Regional Engineering Colleges in the Country; and

(b) the manner in which the said seats are filled-up during 1989-1990 and with names of candidates admitted?

Minister for Technical Education (Sri K. Eswar Kumar):- (a) 165 seats.

(b) These 165 seats were filled as per EAMCET ranking and as per option exercised by the candidate to choose his branch of Engineering depending on the vacancy position.

The list of candidate admitted during 1989-1990 is placed on the Table of the House.

## ANSWER TO ITEM (b) OF L.A.Q. NO. 1600 (STARRED)

Andhra Pradesh candidates nominated to other Regional Engineering Colleges for admission in B.Tech Courses during the session 1989-1990

| Sl. No. | Rank at EAMCET 1989 | Name | Category | Branch of Engineering |
|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) |
| **1. Motilal Nehru Regional Engineering College, Allahabad:** | | | | |
| 1. | 1543 | A. Suryaprakash | Open | Civil |
| 2. | 1645 | C. Arun | Open | Civil |
| 3. | 899 | G.V.K. Kishore | Open | Electrical |
| 4. | 440 | M.Sreeramachandramurthy | Open | Mechanical |
| 5. | 460 | C. Muralikrishna | Open | Mechanical |
| 6. | 535 | V. Anand | Open | Mechanical |
| 7. | 273 | P.V. Anil Kumar | Open | E.C.E. |
| 8. | 319 | P. Suresh Chandra | Open | E.C.E. |
| 9. | 204 | B. Chandrasekhar | Open | Computer Seience |
| 10. | 251 | A.K. Sharma | Open | Computer Science |
| 11. | 10330 | C. Dayakar Babu | SC | Mechanical |
| 12. | 6883 | G. Giri Raju | SC | E.C.E. |
| 13. | 14659 | K. Venkateswara Rao | ST | Production Engg. |
| **2. Moulana Azad College of Technology, Bhopal:** | | | | |
| 1. | 2030 | A. Kripal | Open | Civil |
| 2. | 1889 | Miss. Padmaja, K. | Open | Civil |
| 3. | 930 | Rohit Kumar Gupta | Open | Electrical |
| 4. | 217 | S. Pandey | Open | Mechanical |
| 5. | 587 | P. Anish | Open | Mechanical |
| 6. | 182 | S.N.V. Divakar Varma | Open | E.C.E. |
| 7. | 254 | K. Soumya Kumar | Open | Computer Science |
| 8. | 2235 | Sudhindra Srinivas, K. | Open | Architecture |
| 9. | 11880 | R. Adarsh Kumar | SC | Electrical |
| 10. | 12752 | Miss. M. Neeraja | SC | Architecture |
| 11. | 13613 | S.R.K. Ramesh | ST | Civil |
| **3. Calicut Regional Engineering College, Calicut:** | | | | |
| 1. | 1802 | G. Vijay | Open | Civil |
| 2. | 1893 | T. Shoba Ratna | Open | Civil |
| 3. | 944 | B. Venkateswarulu | Open | Electrical |
| 4. | 544 | B. Srinivasa Reddy | Open | Mechanical |
| 5. | 566 | G. Punna Rao | Open | Mechanical |
| 6. | 197 | K. Lakshmikanth | Open | E.C.E. |
| 7. | 242 | M. Pratima Pai | Open | E.C.E. |
| 8. | 167 | V. Vinod Kumar | Open | Computer Science |
| 9. | 2072 | S.S. Subrahmanyam Kumar | Open | Architecture |
| 10. | 520 | R.V.R. Krishna Reddy | Open | Production Engg. |
| 11. | 2026 | V.V. Giri Raghavan | Open | Without Branch |
| 12. | 12680 | A. Hari Mohan | SC | Civil |
| 13. | 12713 | M. Nagarjuna | SC | Architecture |
| 14. | 13591 | V. Narasimha Rao | ST | Mechanical |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 4. Regional Engineering College, Durgapur: | | | | |
| 1. | 919 | Mohammed Ghouse, T. | Open | Electrical |
| 2. | 1245 | Tania Banerjee | Open | Electrical |
| 3. | 688 | T. Ramesh | Open | Mechanical |
| 4. | 756 | T. Ranganath | Open | Mechanical |
| 5. | 176 | Hazra Subhrendu Anil | Open | Mechanical |
| 6. | 1429 | B. Ranganath | Open | Metallurgy |
| 7. | 1449 | Asish, D. | Open | Metallurgy |
| 8. | 917 | B.V. Anil | Open | Chemical |
| 9. | 12675 | R. Vidyasagar | SC | Civil |
| 10. | 13979 | S. Hanumantha Naik | ST | Mechanical |
| 5. Malaviya Regional Engineering College, Jaipur: | | | | |
| 1. | 1533 | G. Vamsi Krishna | Open | Civil |
| 2. | 1108 | G.V. Rajesh | Open | Electrical |
| 3. | 1115 | Ch. Srinivasa | Open | Electrical |
| 4. | 649 | D. Sanjeev Kumar | Open | Mechanical |
| 5. | 360 | B. Sreenivasa Reddy | Open | E.C.E. |
| 6. | 372 | G. Jaya Dev | Open | E.C.E. |
| 7. | 1274 | J. Sateesh Kumar | Open | Metallurgy |
| 8. | 1347 | M.V.N.N. Sharma | Open | Metallurgy |
| 9. | 1928 | P. Visweswar | Open | Architecture |
| 10. | 12735 | P. Srinivas | SC | Civil |
| 11. | 10254 | S.K. Raj Kumar | SC | Mechanical |
| 12. | 12838 | D. Balaiah | SC | Architecture |
| 13. | 14097 | K. Ramsai | ST | E.C.E. |
| 14. | 14690 | Naik Sreenivasulu | ST | Metallurgy |
| 6. Regional Institute of Technology, Jamshedpur: | | | | |
| 1. | 1261 | K.V. Suresh Kumar | Open | Electrical |
| 2. | 604 | D.S. Sastry | Open | Mechanical |
| 3. | 612 | C.K. Chakravarthi | Open | Mechanical |
| 4. | 363 | P. Venkataraja | Open | E.C.E. |
| 5. | 1297 | V.V. Sivananda Kumar | Open | Metallurgy |
| 6. | 10476 | Ch. Raghu | SC | Mechanical |
| 7. | 12755 | G. Prabhakara Rao | SC | Metallurgy |
| 8. | 15153 | S.V. Murthy | ST | Electrical |
| 9. | 15034 | M. Lakshman | ST | Production Engg. |
| 7. Regional Engineering College, Kurukshetra (Haryana): | | | | |
| 1. | 1408 | Daman Dogra | Open | Civil |
| 2. | 1732 | Keerti Agrawal | Open | Civil |
| 3. | 1059 | M. Srinivasu | Open | Electricial |
| 4. | 1105 | R. Gourishankar | Open | Electrical |
| 5. | 695 | S. Vijay | Open | Mechanical |
| 6. | 702 | T.N. Arun Kumar | Open | Mechanical |
| 7. | 710 | G. Narahari Babu | Open | Mechanical |
| 8. | 72 | D. Prashant | Open | E.C.E. |
| 9. | 446 | M. Satya Prasad | Open | E.C.E. |
| 10. | 2067 | G. Suresh Babu | Open | Without Branch |
| 11. | 12690 | J. Raju | SC | Electrical |
| 12. | 11176 | K.E.R. Kumar | SC | Mechanical |
| 13. | 12754 | M. Pratap Kumar | SC | Without Branch |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 8. | Visveswaraya Regional College of Engineering, Nagpur: | | | |
| 1. | 1162 | D. Chakrapani | Open | Civil |
| 2. | 715 | T. Sathyamathan | Open | Electrical |
| 3. | 81 | A.V.S. Vidyanath | Open | E.C.E. |
| 4. | 342 | Arindum Dutta | Open | Mechanical |
| 5. | 200 | K. Mallikarjuna Reddy | Open | Computer Science |
| 6. | 1959 | Nandini Bhaskara Rao | Open | Architecture |
| 7. | 1458 | Y.V. Sambasiva Rao | Open | Mining |
| 8. | 1077 | K.S. Sreenivas | Open | Metallurgy |
| 9. | 12634 | P. Chandrasekhar | SC | Civil |
| 10. | 10202 | V. Jwalanand | SC | Mechanical |
| 11. | 12818 | P.V. Satya Sai Babu | SC | Architecture |
| 12. | 13164 | Sadar Singh Bhukya | ST | Computer Science |
| 9. | Regional Engineering College, Rourkela: | | | |
| 1. | 1727 | M. Bhaskar | Open | Civil |
| 2. | 1127 | V.V. Nagesh Chander Rao | Open | Electrical |
| 3. | 1180 | M. Tituparna | Open | Electrical |
| 4. | 575 | P.V.R.R. Reddy | Open | Mechanical |
| 5. | 1283 | H. Srikanth | Open | Metallurgy |
| 6. | 813 | A. Bhupal Reddy | Open | Chemical |
| 7. | 1528 | B. Srikanth | Open | Mining |
| 8. | 473 | A. Sivakumar | Open | A.E. & I.E. |
| 9. | 10295 | L. Sridhar | SC | Mechanical |
| 10. | 8039 | P. Ramesh | SC | A.E. & I.E. |
| 10. | Regional Engineering College, Silchari: | | | |
| 1. | 2159 | K. Srinivas | Open | Civil |
| 2. | 1334 | K.V. Kasinadh | Open | Electrical |
| 3. | 836 | K. Thirumurthulu | Open | Mechanical |
| 4. | 581 | J.V. Sasidhar | Open | Computer Science |
| 5. | 12797 | M. Rajendra Kumar | SC | Civil |
| 6. | 12687 | G. Ankaiah | SC | Mechanical |
| 11. | Regional Engineering College, Hazrathbel, Srinagar: | | | |
| 1. | 1672 | G.K. Chakravarthy | Open | Civil |
| 2. | 1330 | M. Padmanabham | Open | Electrical |
| 3. | 942 | B.H. Laxmesh | Open | Mechanical |
| 4. | 1640 | M. Srikanth | Open | Metallurgy |
| 5. | 1065 | A. Ahmed | Open | Chemical |
| 6. | 1316 | V. Venugopala Reddy | Open | Chemical |
| 7. | 12764 | G. Suresh | SC | Civil |
| 8. | 12363 | M. Ajaya Prakash Rao | SC | E.C.E. |
| 9. | 15300 | B. Narayana Naik | ST | Metallurgy |
| 12. | Sardar Vallabhbai Regional College of Engg. & Technology, Surat: | | | |
| 1. | 1757 | V. Rama Kumar | Open | Civil |
| 2. | 1763 | S. Srinivasa Murthy | Open | Civil |
| 3. | 1778 | A.V. Bhaskar | Open | Civil |
| 4. | 1117 | S. Vittal | Open | Electrical |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| 5. | 1416 | Sanjay Bhargava | Open | Electrical |
| 6. | 496 | K.V. Subba Rao | Open | Mechanical |
| 7. | 584 | A. Senthil Kumar | Open | Mechanical |
| 8. | 588 | P. Ravi Prasad | Open | Mechanical |
| 9. | 400 | B. Jagannadha Kumar | Open | E.C.E. |
| 10. | 331 | R. Anil Kumar | Open | Computer Science |
| 11. | 594 | N.V. Koteswara Rao | Open | Production Engg. |
| 12. | 11324 | K. Sathish Kumar | SC | Mechanical |
| 13. | 11405 | K. Suresh Kumar | Sc | Mechanical |
| 14. | 9571 | P. Sreenivasa Rao | SC | E.C.E. |
| 15. | 13785 | U. Brahmam | ST | Electrical |

13. <u>Karnataka Regional Engineering College, Surathkal, Srinivasanagar:</u>

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 960 | V. Lakshmikantha Reddy | Open | Civil |
| 2. | 670 | Ch. Keerthy | Open | Civil |
| 3. | 688 | G.S. Anantha Padmanabha | Open | Electrical |
| 4. | 108 | A. Nagendra | Open | Mechanical |
| 5. | 219 | T. Mahidhar | Open | Mechanical |
| 6. | 96 | V. Nanda Kishor | Open | E.C.E. |
| 7. | 50 | R. Sridhara | Open | Computer Science |
| 8. | 705 | P.K.S. Chakravarthy | Open | Chemical |
| 9. | 1102 | T.V. Ramesh | Open | Without Branch |
| 10. | 1611 | I. Arun Kumar | Open | Without Branch |
| 11. | 12654 | Ch. Rajsekhar | SC | Civil |
| 12. | 9681 | S. Srinivasa Rao | SC | Mechanical |

14. <u>Regional Engineering College, Tiruchirapalli:</u>

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 1368 | A.V. Siva Kumar | Open | Civil |
| 2. | 355 | K. Ram Kumar | Open | Electrical |
| 3. | 172 | Ch.M. Sriram | Open | Mechanical |
| 4. | 14 | D.S.S. Madhav | Open | E.C.E. |
| 5. | 285 | Sangita Srinivasan | Open | Chemical |
| 6. | 446 | Ch. Vasantha Rao | Open | Chemical |
| 7. | 8 | Chandra Subhachandra | Open | Computer Science |
| 8. | 999 | V. Chinni Krishna | Open | Metallurgy |
| 9. | 12643 | Y. Srikanth | SC | Civil |
| 10. | 9222 | K. Srinivasulu | SC | Mechanical |
| 11. | 6622 | D.A. Jashava | SC | Computer Science |
| 12. | 12730 | V. Lakshman Balaji | SC | Architecture |
| 13. | 14232 | A. Muralikrishna | ST | Metallurgy |

15. <u>Regional Engineering College, Hamirpur:</u>

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 1953 | Kapil Kachru | Open | Civil |
| 2. | 15067 | M.V.B.S. Chakrawarthy | ST | Electrical |

16. <u>Regional Engineering College, Jalandhar:</u>

| | | | | |
|---|---|---|---|---|
| 1. | 1474 | P. Venkateswara Reddy | Open | Industrial Met. |
| 2. | 13103 | K. Venkateswarulu | SC | Textile Engg. |

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మొత్తం 165 సీట్లలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ 20 ప్రకారం 33 మంది బి.సి. అభ్యర్థులకు సీట్లు రావాలి. కాని వారికి ఇవ్వలేదు, అందుకు ఉ. కారణం ఏమిటి? ఇక రెండవది ఎస్.టి.లలో అసలు అబొరిజినల్స్ వున్నారో - ముఖ్యంగా కోయ, గోండు వంటి వారు ఎవరైతే అబొరిజినల్స్‌గా [illegible] జాతులలో వున్నారో మరి ఎస్.టి.లకు ఇచ్చిన 10 సీట్లలో అలాంటి వారికి [illegible] లేకపోవడానికి కారణం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి):- ఎస్.సి.లు ఎంత మంది, ఎస్.టి.లు ఎంత మంది, బి.సి.లు ఎంత మంది వున్నారో మీ దగ్గర సమాచారం ఉంటే చెప్పండి.

శ్రీ కె. ఈశ్వరకుమార్:- 310 సీట్లలో స్టేట్ గవర్నమెంట్ 50 పర్సెంట్ ఫిలప్ చేయడం జరుగుతోంది. వరంగల్‌లోని ఆర్.ఇ.సి.లోని మిగతా 50 పర్సెంట్ సీట్లకు ఇతర రాష్ట్రాల నుంచి అభ్యర్థులను పంపడం జరుగుతోంది. ఆ పర్సెంటేజ్ కూడా చెపుతాను. మన కోటాలో ఎస్.సి. స్టూడెంట్స్‌కు 15 పర్సెంట్ ఇవ్వడం జరుగుతున్నది.

మిస్టర్ స్పీకర్:- పర్సెంటేజ్ కాదు. టోటల్‌గా ఎంత మంది విద్యార్థులను చేర్చుకొన్నారు, అందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి. అభ్యర్థులు ఎందరు వున్నారో చెపితే సరిపోతుంది. ఆ ఫిగర్స్ ఉందా?

శ్రీ కె. ఈశ్వరకుమార్:- అది తరువాత తెలియజేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్:- వారు లిస్టు ఇచ్చారు. అందులో ఎస్.సి.లకు 34, ఎస్.టి.లకు 13, ఓపెన్ కాంపిటేషన్‌లో 118 మందికి - మొత్తం 165 మంది విద్యార్థులకు అడ్మిషన్ ఇచ్చినట్లు ఉంది. ఇందులో ఒక్క బి.సి. అభ్యర్థికి కూడా ఇచ్చినట్లు లేదు. వారికి 20 పర్సెంట్ రిజర్వేషన్ ప్రకారం 33 సీట్లు రావలసి వుంది. దేశంలో వున్నటువంటి వివిధ రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీలలో మన స్టేట్‌కు ఇచ్చిన కోటాలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం మన ధర్మం. దీనికి సెంట్రల్ గవర్నమెంట్ రూల్స్ అడ్డం రావు. మనకు ఇచ్చిన కోటాకు సంబంధించి రిజర్వేషను రూలును పాటించే హక్కు మనకు ఉంది.

శ్రీ కె. ఈశ్వరకుమార్:- ఆంధ్రప్రదేశ్ నుంచి సెలక్టు అయ్యే 165 మంది కేండిడేట్స్‌లో బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషను కంపల్సరీగా పాటిస్తున్నాం. గౌరవ సభ్యులకు బి.సి.లకు ఇవ్వడంలేదన్నారు, అది కరెక్టు కాదని మీ ద్వారా విన్నవించుకొంటున్నాను. సెంట్రల్ గవర్నమెంట్ అయితే రిజర్వేషన్ వుండదు. మన స్టేట్‌కు సంబంధించినంతవరకు ఎస్.టి.లకు సెంట్రల్ గవర్నమెంట్ ఫార్ములా ప్రకారం 6 పర్సెంట్ వుంటే ఇంకో 1 1/2 పర్సెంట్ ఎక్కువగా అంటే 7 1/2 పర్సెంట్ రిజర్వేషన్ కల్పిస్తున్నామని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- 1989-1990లో అడ్మిట్ అయిన అభ్యర్థులలో ఎంత మంది ఎస్.సి., ఎస్.టి., బి.సి. అభ్యర్థులు వున్నారో ఆ లిస్టు తయారుచేసి సర్క్యులేట్ చేయండి.

శ్రీ కె. ఈశ్వరకుమార్:- యస్, సర్.

శ్రీ ఎం. ఓంకార్:- మాకు లిస్టు ఇచ్చారు. అందులో వరంగల్ ఆర్.ఇ.సి., మిగతా రాష్ట్రాలలోని ఆర్.ఇ.సి.లలో వున్న అభ్యర్థుల లిస్టు ఇచ్చారు. అభ్యర్థుల పేర్లతో సహా, కాస్ట్సుతో సహా లిస్టు ఇచ్చారు. అందులోంచే చెపుతున్నాను. 16 రీజినల్ ఇంజనీరింగ్ కళాశాలల్లో 165 సీట్లు మనకు ఇచ్చారు. అందులో 34 మంది ఎస్.సి.లు, 13 మంది ఎస్.టి.లు, 118 మంది ఓపెన్ కాంపిటీషన్ వారు వున్నారు. బి.సి.లు ఒక్కరు కూడా లేరు. ఆ విషయం నేను అడిగాను.

మిస్టర్ స్పీకర్:- మీరు లిస్టు చూడండి. అది సెంట్రల్ గవర్నమెంట్ ఇనిస్టిట్యూషన్ కాబట్టి బి.సి.లకు రిజర్వేషన్ ఇచ్చి వుండకపోవచ్చు. ఓపెన్ కాంపిటీషన్ సీట్లలో బి.సి. అభ్యర్థులు వుండి వుండవచ్చు. లిస్టు చదవండి.

శ్రీ ఎం. ఓంకార్:- రిజర్వేషన్ కానటువంటివన్నీ ఓపెన్ కాంపిటీషన్ సీట్లు.

మిస్టర్ స్పీకర్:- వర్కింగ్ రాంగ్ యూజ్ చేసి ఉంటారు.

శ్రీ ఎం. ఓంకార్:- రిజర్వేషను రూలు ప్రకారం ఎస్.సి., ఎస్.టి., బి.సి. అభ్యర్థులు కనక ఓపెన్ కాంపిటీషన్‌లో సెలక్టు అయితే వారు ఓ.సి. క్రిందే లెక్క. వారు రిజర్వేషన్ క్రిందికి రారు. ఓపెన్ కాంపిటీషన్‌లో సెలక్టు కానివారు రిజర్వేషన్ కోటాలో వస్తారు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారిని లిస్టు సర్క్యులేట్ చేయమన్నాం.

శ్రీ ఎం. ఓంకార్:- వారు కంప్లీట్‌గా లిస్టు సర్క్యులేట్ చేశారు. అందులో ఏమీ దాచలేదు. అయితే అందులో బి.సి.లకు రిజర్వేషను పాటించలేదు. గతంలో ఏమి జరిగినా ఇకముందు అయినా బి.సి.లకు రిజర్వేషను రూలు పాటిస్తారా? ఇక రెండవ ఉప ప్రశ్న ఏమిటంటే ఒరిజినల్‌గా షెడ్యూల్ ఏరియాలలో పుట్టి పెరిగిన కోయ, గోండు, కొండరెడ్డి కులాలకు చెందిన గిరిజనులకు ఒక్క సీటు కూడా ఇవ్వకపోవడానికి కారణం ఏమిటి? ఈ విషయంలో ఏమి జాగ్రత్తలు తీసుకొంటారు?

మిస్టర్ స్పీకర్:- స్ప్లిట్‌చేసి కరెక్టు లిస్టు ఫర్నిష్ చేయమన్నాం.

శ్రీ ఎం. ఓంకార్:- ఎస్.సి.లు 34 మంది, ఎస్.టి.లు 13 మంది, ఓ.సి.లు 118 మంది - మొత్తం 165 మంది. ఇలా నేను స్ప్లిట్‌చేసే చెప్పాను కదా?

మిస్టర్ స్పీకర్:- బి.సి.లను స్ప్లిట్ చేయకుండా ఓపెన్ కాంపిటీషన్‌లో కలిపినట్లు ఉంది. ఫరదర్ స్ప్లిట్‌చేస్తే తెలుస్తుంది.

శ్రీ ఎం. ఓంకార్:- మీరు ప్రశ్నను వ్రాయిదావేసి రెండు విషయాలు అదృతంగా వారికి సూచించండి. నెంబర్ వన్ బి.సి.ల రిజర్వేషన్ సంగతి ఏమిటనేది.

మిస్టర్ స్పీకర్:- వేము వేస్తున్నామని అన్నారు, మీరు వినలేదు. దానిని ఫరదర్‌గా [illegible] చేయుటుందాం.

శ్రీ ఎం. ఓంకార్:- రెండవది నిజంగా ఏజెన్సీ ఏరియాలలో ఉండే కోయ, గోండుల సంగతి ఏమిటి? వారిలో ఒక్కరికీ రాలేదు.

మిస్టర్ స్పీకర్:- జనరల్‌గా లంబాడీలు వస్తారు. వివరాలు తెలియాలంటే కాస్ట్ వైజ్‌గా ఫరదర్ స్పెసిఫిక్ వేయాలి.

శ్రీ ఎం. ఓంకార్:- నేను లంబాడీలకు వ్యతిరేకం కాదు. ఎరుకల వాళ్ళకు వ్యతిరేకం కాదు. మొదటి నుంచి అడవుల్లో పుట్టి పెరిగిన కోయలు, గోండులు, హిల్ రెడ్డీస్, ఎస్.టి.లు కాదన్నమాట. ఇక ఎస్.టి.లు అంటే ఎవరు అనుకోవాలి. హైదరాబాదులో అసెంబ్లీ చుట్టూ, మంత్రుల చుట్టూ తిరిగేవాళ్ళు కావాలి. అడవుల్లో, గుడిసెల్లో వున్నవారు కాదన్నమాట.

మిస్టర్ స్పీకర్:- మీకు తెలియనిది కాదు, బి.సి.లలో ఎ,బి,సి,డి, కేటగిరీలు ఉన్నాయి. కాని ఎస్.టి.లలో అట్లా లేదు. అలా 'లా' ఛేంజ్ చేయమనండి.

శ్రీ ఎం. ఓంకార్:- లా ఛేంజ్ చేయాలని ఎన్నోసార్లు మొత్తుకొంటున్నాం, వారు వినిపించుకోవడంలేదు. మాది అరణ్య రోదనేనా? అడవుల్లో వున్న నిజమైన గిరిజనులకు అవకాశం లేకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ (మంత్రిగారిని ఉద్దేశించి):- మొత్తం ఎంతమంది బి.సి., ఎస్.సి., ఎస్.టి.లకు ఇచ్చారు, ఎస్.టి.లలో ఎంత మందికి ఇచ్చారో కాస్ట్‌వైజ్‌గా ఇన్‌ఫర్మేషన్ రెడీచేసి పెట్టుకోండి. ఐ విల్ కాల్ యు నెక్స్ట్ టైం.

శ్రీ బి. సుందరరామిరెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీనగర్ రీజనల్ కాలేజీల్లో 1989-1990 సంవత్సరంలో 90 మంది ఎడ్మిట్ అయ్యారు.....

మిస్టర్ స్పీకర్:- నోటీ చేయించండి.....

శ్రీ బి. సుందరరామిరెడ్డి:- అక్కడున్నటువంటి ఇంజనీరింగు కాలేజీలన్నీ మూతపడి ఉన్నాయి. స్టూడెంట్స్ అంతా వచ్చి ఉన్నారు. వారిని ఆంధ్రప్రదేశ్ కాలేజీలలో ఎకామడేట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? అక్కడ డిస్టర్బ్‌డ్ పరిస్థితులవల్ల కాలేజీలు మూతపడి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు విద్యార్థులు అంతా వచ్చి ఉన్నారు. వారి భవిష్యత్తు ఏమిటి? ఎకాడమిక్ ఇయర్ అంతా వేస్టు అయ్యే పరిస్థితులు ఉన్నాయి. వారి గురించి ప్రత్యేకంగా ఆలోచించి ఆంధ్రరాష్ట్రంలో ఉన్నటువంటి ఇంజనీరింగు కాలేజీల్లో ఎడ్మిట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. ఈశ్వరీకుమారి:- శ్రీనగర్‌లోని కొన్ని డిస్టర్బ్‌డ్ పరిస్థితులు రావడం వల్ల ఆ యూనివర్సిటీ క్లోజ్ చేయడం జరిగింది. దాని గురించి రీసెంటుగానే ఆ ఇన్‌ఫర్మేషన్ మాకు తెలియచేయడం జరిగింది. ఈ స్టూడెంట్సును ఫస్టు ఇయర్‌లో తీసుకురావాలంటే సెంట్రల్ గవర్నమెంటు యొక్క పర్మిషన్ తీసుకోవాలి. దాని గురించి.... Already we have written.

మిస్టర్ స్పీకర్:- మన కాలేజీకి కాదు.....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రీజినల్ ఇంజనీరింగు కాలేజీల్లో అదర్ స్టేట్సుకు 50 పర్సెంటు కోటా ఉంటుంది. అదే విధంగా మన రాష్ట్రంలో వరంగల్‌లో రీజినల్ కాలేజీలో 50 శాతం ఇతర రాష్ట్రాలకు ఉంటాయి. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థులకు ఏ ప్రాతిపదిక మీద వారికి ఎడ్మిషన్స్ ఇస్తున్నారు? అందులో రిజర్వేషన్స్ పాటిస్తున్నారా? మిగతా స్టేట్స్‌కు ఏ ప్రాతిపదిక మీద ఇస్తున్నారు?

శ్రీ కె. ఈశ్వరకుమార్:- అధ్యక్షా, ఆర్.ఇ.సి.లో 50 శాతం సీట్లు మన వారికి, మన స్టేటు వరకు మన కంట్రోలులో ఉన్నది. ఎడ్మిషన్స్ అనేది ఎమ్‌సెట్ ఎగ్జామ్ ద్వారా వారికి ఇవ్వడం జరుగుతుంది. మిగతా 50 శాతం, మిగతా అన్ని ప్రాంతాల స్టూడెంట్స్‌ను తీసుకోవడం జరుగుతుంది. దాని మీద మన కంట్రోలు ఏమీ ఉండదు. సెంట్రల్ గవర్నమెంటు వారు స్టూడెంట్స్‌ను పంపితే అట్లా తీసుకోవడం జరుగుతుంది. సెంట్రల్ గవర్నమెంటు వారు రిజర్వేషన్ ఫాలో కావడంలేదని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- నో... అయాం సారీ... ఇంకా ఇన్‌ఫర్మేషన్ కావాలంటే వ్రాసి పంపండి. I will call after three days.

### ఇతర దేశాల నుండి మహిళలకు ఆర్థిక సహాయము

293-

*1383- శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మహిళల ప్రయోజనం నిమిత్తం ఇతర దేశాల నుండి, ఏదైనా ఆర్థిక సహాయము ప్రభుత్వమునకు వచ్చుచున్నదా;

(ఆ) అయినచో, దాని వివరములేవి?

మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి వి. శమంతకమణి):-(అ) మహిళల లబ్ధి నిమిత్తము కేంద్ర ప్రభుత్వము ద్వారా నార్వేజియన్ నిధులు ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థకు విడుదల చేయబడుచున్నవి.

(ఆ) ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థకు భారత ప్రభుత్వము ద్వారా నార్వేజియన్ నిధులు ఈ దిగువ సుదహరించిన శిక్షణ ఉత్పత్తి మరియు ఉపాధి పథకములకు మంజూరు చేయబడినవి.

అవి బస్వార్ రీలింగ్ యూనిట్లు, సైంటిఫిక్ అపరేటసు తయారీ, దారపు బంతుల తయారీ, ఆటబొమ్మల తయారీ మేసియేపరు ఆటోలాంప్సు వగైరా, ఇవి గాక విద్యావంతులైన నిరుద్యోగ మహిళలకు ప్రాంగణములో నిర్వహించు నిమిత్తము ఎలక్ట్రికల్ అప్లయిన్సెస్, కంప్యూటరు ప్రోగ్రామింగ్, రేడియో మరియు టి.వి. సెక్రటేరియల్ ప్రాక్టీసు, ఈ.ఎస్.ఎమ్. వగైరా కోర్సులకు కూడా విడుదల చేయబడినవి.

| వ.సెం. | విడుదల వేయబడిన సంవత్సరము | విడుదల వేయబడిన మొత్తము |
|---|---|---|
| 1. | 1984-1985 | 6,68,670 లక్షలు |
| 2. | 1986-1987 | 6,92,400 లక్షలు |
| 3. | 1987-1988 | 49,19,000 లక్షలు |
| 4. | 1988-1989 | 3,70,000 లక్షలు |
| | మొత్తము | 66,50,070 లక్షలు |

గత 4 సంవత్సరాల నుండి నిధులు విడుదల చేయబడ్డాయి. 1984-1985 సంవత్సరానికి ప్లాస్టిక్ కంటెయినర్ విభాగానికి రూ. 2 లక్షల 70 వేలు విడుదల చేశారు. ఏటూరు నాగారం, వరంగల్లు ప్రాంతంలో టస్సార్ రీలింగు విభాగానికి లక్షా 38 వేల 500 విడుదల చేయడం జరిగింది. సదాశివపేట, సంగారెడ్డి, గుంటూరు ప్రాంతాలలో దారం బంతులు తయారీకిగాను 2 లక్షల 60 వేల 170 రూపాయలు విడుదల చేయడం జరిగింది. మొత్తం 6 లక్షల 68 వేల 670 రూపాయలు. 1986-1987 సంవత్సరానికి ఆటబొమ్మల తయారీ పరికరాల విభాగానికి 2 లక్షల 5 వేల 400 రూపాయలు ఇచ్చారు. టస్సార్ రీలింగు యూనిట్కు, వింజాల, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలలోని ఒక్కొక్క యూనిట్కు లక్షా 97 వేల రూపాయల చొప్పున 3 లక్షల 70 వేలు. మినియేచర్ ఆటో లాంప వగ్గెరా వినియోగానికి లక్షా 17 వేలు ఇవ్వడం జరిగింది. మొత్తం 6 లక్షల 92 వేల 400 రూపాయలు అర్థలక్షా. 1987-1988 సంవత్సరానికి - విజయనగరం, అనంతపురం, ఆదిలాబాదు మహిళా ప్రాంగణాలలో గృహోపకరణ విద్యుత్ పరికర విభాగానికి రూ. 6 లక్షల 28 వేలు, రంగారెడ్డి, తిరుపతి మహిళా ప్రాంగణాలకు కంప్యూటర్ ప్రోగ్రామ్కుగాను రూ. 6 లక్షల 44 వేలు; నిజామాబాదు, ఏలూరు, గుంటూరు ప్రాంగణాలలో రేడియో, టి.వి. విభాగానికి 4 లక్షల 52 వేల రూపాయలు; విజయనగరం, ఆదిలాబాదు, రంగారెడ్డి నిజామాబాదు, ఏలూరు ప్రాంగణాలలో సెక్రెటేరియల్ ప్రాక్టీసెస్కు రూ.18 లక్షల 50 వేలు గ్రామీణ మహిళా శిశు సంక్షేమం నిమిత్తం గుంటూరు, తిరుపతి ప్రాంగణాలలో రూ. 2 లక్షల 50 వేల రూపాయలు; తిరుపతి, గుంటూరు ప్రాంగణాలలో హాస్పిటల్ మేనేజిమెంటు విభాగానికి 6 లక్షల 82 వేల 500 రూపాయలు; అనంతపూర్, విజయనగరం, ఆదిలాబాదు ప్రాంగణాలకు ఎ.ఎస్. విభాగానికి రూ. 4 లక్షల 12 వేల 500 - మొత్తం 49 లక్షల 19 వేలు అర్థలక్షా. 1988-1989 సంవత్సరానికి గాను, రాజమండ్రి మహిళా ప్రాంగణానికి తివాచీల తయారీకిగాను లక్షా 82 వేల 500 రూపాయలు; విజయనగరం ప్రింటింగు ప్రెస్ విభాగానికి లక్షా 87 వేల 500; మొత్తం 3 లక్షల 70 వేలు. గత 4 సంవత్సరాల మొత్తం అర్థలక్షా, 66 లక్షల 50 వేల 70 రూపాయలు విడుదల వేయబడ్డాయి.

శ్రీ టి. బాల్రెడ్డి:- మంత్రివర్యులు వివరంగా డబ్బు విషయం చెప్పారు, చాలా ధన్యవాదాలు. కాని, యీ మహిళా సంక్షేమం గురించి వివిధ ట్రేడ్లలో మహిళల సంఖ్య ఎంత? ఆ వివరాలు తెలుపలేదు. ట్రెయిన్డ్ అయిన మహిళల సంఖ్య తెలుపాలని కోరుతున్నాను. రెండవది - ట్రేడ్లకు.....

మిస్టర్ స్పీకర్:– తమరు ప్రశ్న ఏమిటో చూడండి? చూసుకుని అడగండి... ఏమి ఉన్నది?.....

శ్రీ టి. బాల్‌రెడ్డి:– వివిధ దేశాల నుండి ఆర్థిక సహాయం వచ్చింది; ఖర్చు చేస్తున్నారని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– స్టూడెంట్స్ గురించి అడుగలేదు.

శ్రీ టి. బాల్‌రెడ్డి:– సప్లిమెంటరీ అడుగవద్దా అధ్యక్షా.... తప్పు ఏమి ఉన్నది? అడుగకూడదంటే ఎట్లా?....

మిస్టర్ స్పీకర్:– ఈ బెదిరింపులు పనికిరావు బాల్‌రెడ్డిగారు..... మీరు అడిగింది రిలవెంటు కాదు.

o శ్రీ టి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ప్రతిసారి సప్లిమెంటరీ అడగవద్దా? ఇలా అంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:– సప్లిమెంటరీ అడిగే దానికి సంబంధం వుండాలి. ఇక్కడ సంబంధం లేదండి. I have not allowed him. It is not relevant. Let him not shout. I ask the Member to keep quiet.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆయన హృదయంలో కల్మషం లేదు. ఆయన ధోరణిని మనం అర్థం చేసుకోవాలి.

Mr. Speaker:- I am trying to correct the Member when we are debating.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, దీనివల్ల ఎంతమంది బెనిఫిట్ పొందు తున్నారు?

Mr. Speaker:- They should respect the Chair. కల్మషంలేని వారు ఛైయిర్‌కు రెస్పెక్టు యిస్తారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఆయన ఉప్ప ధోరణిలో మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్:– ఆయన అడగను, వెళ్ళిపోతాను అంటున్నారు. రిలవెంట్ అడగండి యిష్టం వచ్చినట్లు అడగవద్దు.

శ్రీ టి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తాను. మాలో కల్మషం లేదు. నా మాట ధోరణి ఆ విధంగా వుంది. తమరు సప్లిమెంటరీ అడగవద్దంటే ఎలా?

మిస్టర్ స్పీకర్:– నేను అడగవద్దనలేదు. నేను ఏమన్నానో చెబుతాను, వినండి. మీరు ఫైనాన్షియల్ అసిస్టెన్స్ గురించి అడిగారు. బెనిఫిషరీస్ ఎంతమంది అనేది కూడా

ఆ ప్రశ్నతోబాటు అడిగి వుంటే, రిటెన్ ఆన్సర్ వచ్చి వుండేది. అడగండి, సమాచారం చెబుతారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- మహిళల గురించి వచ్చే డబ్బు విషయంలో ఖర్చు వివరాలు మంత్రిణిగారు చాలా స్పష్టంగా చెప్పారు. అందుకు నా ధన్యవాదాలు. ఒక ప్రశ్న అడుగ దలచుకున్నాను. ట్రెయిన్డ్ మహిళల సంఖ్య తెలుపలేదు. ఆ వివరాలు తెలుపుతారా. ట్రెయిన్డ్ మహిళల సంక్షేమం గురించి, ఉపాధి కల్పన గురించి ఏమయినా లోన్సు యిస్తున్నారా? తద్వారా ఎంత మందికి జీవనోపాధి కల్పించగలిగారు? ఆ వివరాలను దయచేసి మంత్రిణిగారు తెలుపుతారా?

శ్రీమతి పి. శమంతకమణి:- అధ్యక్షా, దారపు బంతులు మరియు టస్సార్ విభాగంలో ఒక్కొక్క సంవత్సరం 12 వందల మంది ట్రెయినింగ్ అయి వెడుతూ వుంటారు. స్పెసిఫిక్‌గా ఎంతమంది అనేది, ఆయా ప్రాంతాల నుండి, ఆయా సంవత్సరాల్లో వచ్చే వుంటుంది కనుక, ఇప్పుడే యిన్‌ఫర్మేషన్ చెప్పడం కష్టం. మహిళా ప్రాంగణాల విషయంలో, ఒక్కొక్క ప్రాంగణంలో వందమంది విద్యార్థినులు శిక్షణ పొందుతూ వుంటారు. శిక్షణ అనంతరం వారికి ఈ యొక్క వుమెన్ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ద్వారా లోన్సు యిచ్చి వారి యొక్క స్వయంఉపాధి కల్పనకు ఏర్పాటు చేయడం, లేదా ప్రభుత్వోద్యోగాల్లో ఏవయినా అవకాశాలు వుంటే, తద్వారా వారికి ఉద్యోగావకాశాలను కల్పించడానికి కూడా మేము కృషి చేస్తున్నాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, నేను రిలవెంట్ ప్రశ్నే అడుగుతున్నాను. మంత్రిగారు, ప్రతి సంవత్సరం వచ్చే నిధుల విషయంలో, ఏయే జిల్లాలకు ఎంత కేటాయించిందీ చాలా వివరంగా చెప్పినందుకు సంతోషం. వారు లిస్టు అందజేస్తారా? ఏయే సంవత్సరాల్లో, జిల్లాల వారీగా ఎంతమందికి యిచ్చారు? లిస్టు అందజేస్తారా? ఈ కేటాయించబడిన నిధులు ఆయా జిల్లాలలో దుర్వినియోగం అవుతున్నాయి. శాసనసభ్యులందరికీ, ఏయే జిల్లాలలో ఎంత డబ్బు, ఎంతమంది కొరకు కేటాయించింది తెలిపే లిస్టును సప్లయ్ చేస్తారా?

శ్రీమతి పి. శమంతకమణి:- గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ నిధుల దుర్వినియోగం విషయంలో వారికి ఏవయినా వివరాలు తెలిసి వుంటే, స్పెసిఫిక్‌గా, ఏ ప్రాంతంలో ఈ నిధులు దుర్వినియోగం చెంది వున్నాయో ఆ ప్రాంత శాసనసభ్యులు తెలియజేస్తే, మేము వారి విషయంలో శ్రద్ధ తీసుకొని చర్య తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, లిస్టు యివ్వడానికి ఏమిటి అభ్యంతరం?

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, సప్లిమెంటరీ అడగడానికి మాకూ ఛాన్సు కావాలి.

మిస్టర్ స్పీకర్:- మీకు ఈ సబ్జెక్టు మీద అంత యింటరెస్టు వుందా?

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మహిళల సంక్షేమం కొరకు ఏ జిల్లాలో ఎన్ని మహిళా మండలాలు వున్నాయి? వాటికు [illegible]

అంటే, అది అధికార దుర్వినియోగం, అవినీతి అనే అనుమానం నాకు వుంది. మహిళా ప్రాంగణాలు ఎన్ని వున్నాయి? యిన్స్టిట్యూషన్స్ ఎన్ని వున్నాయి? సంఖ్య అయినా చెప్ప మనండి. చదువుకున్న మహిళల విషయం చెప్పడం లేదు. ట్రెయిన్డ్ మహిళల సంఖ్య కూడా చెప్పడం లేదు. కనీసం మహిళా ప్రాంగణాల సంఖ్య అయినా చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– ఎంత ఫైనాన్షియల్ అసిస్టెన్స్ వచ్చిందనేది తమరు చెప్పారు. బెనిఫిషరీస్ ఎంతమంది అనేది, యాజ్ పెర్ యియర్, లిస్టు సర్క్యులేట్ చేయగలిగితే ఫుల్ యిన్ఫర్మేషన్ అవుతుంది. ఆ సమాచారం తెప్పించి సర్క్యులేట్ చేయండి.

శ్రీమతి పి. శమంతకమణి:– అట్లాగే చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, We want to strengthen the hands of the Hon'ble Minister. అధికారులు మిస్గైడ్ చేస్తున్నారు. అందు వల్ల జిల్లావారీ కేటాయింపులు దుర్వినియోగం కావడానికి పూర్తి అవకాశం వుంది. లిస్టులు మెయిన్టెయిన్ చేయడం లేదేమో అనే అనుమానం మంత్రిగారి రిప్లయ్ వల్ల కలుగుతోంది.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారిని లిస్టు కొరకు అడగడం జరిగింది. శివరామరాజు గారూ, మీరు అడగండి.

శ్రీ డి. శివరామరాజు:– ఇప్పుడు అవసరం లేదండి. అవసరమైన మంచి క్వశ్చన్స్ విషయంలో కాదంటూ, ఇప్పుడు అడగమనడం ఎందుకు? మేము అడిగినప్పుడు యివ్వండి.

మిస్టర్ స్పీకర్:– అడగ్గానే అవకాశం యివ్వకపోతే, మర్చిపోతారా, తమరు.

శ్రీ డి. శివరామరాజు:– నాకు తెలిస్తే అడుగుతాను. ఎవరూ అడగనివి నా మీద పారేస్తే ఎలా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, గౌరవ మంత్రిణిగారు మహిళా ప్రాంగ ణాలకు సంబంధించి 100 మంది ట్రెయినీస్కు ట్రెయినింగ్ యిస్తూ వున్నామని చెప్పారు. సంస్థలో డిఫరెంట్ ట్రేడ్స్ వున్నాయి. ఈ ట్రేడ్ కొరకు ప్రత్యేకంగా ఎంతయితే నంబర్ చెప్పారో, వందమంది బెనిఫిషరీస్ వున్నారనేటటువంటిది సత్యదూరము. వందమంది టోటల్గా ప్రాంగణంలో వుంటారు. ఈ డబ్బుతో ఎంతమంది బెనిఫిట్ పొందుతున్నారు? ఎంత మందికి ట్రెయినింగ్ యిస్తున్నారనేది స్పెసిఫిక్గా చెప్పవలసిందిగా మంత్రిణిగారిని కోరుతున్నాను. మంత్రిగారు ప్రాంగణంలో 100 మంది మహిళలకు ట్రెయినింగ్ యిస్తున్నామని అన్నారు. అది సత్యదూరం. వంద మందికి రకరకాల కోర్సెస్ వున్నాయి. వీరు చెప్పినటువంటి సహాయం ద్వారా ఎంతమంది బెనిఫిట్ పొందుతున్నారనే దానికి స్పెసిఫిక్ ఆన్సర్ కావాలి.

శ్రీమతి పి. శమంతకమణి:– గౌరవసభ్యులు ప్రతిభాభారతిగారు చెప్పినట్లుగా ప్రాంగణంలో వంద మంది విద్యార్థినులు 5 ట్రేడ్స్లో శిక్షణ పొందుతున్నారు. ఈ యొక్క నిధులు వచ్చినప్పుడు 1987–1988, 1988–1989 సంవత్సరాల్లో, తెలుగుదేశం ప్రభు త్వంలో వారే మంత్రులుగా వున్నందున, వారికి ఈ విషయం బాగా తెలిసి వుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా, ఇప్పుడు నేను అన్సర్ చేయాలంటే, వారు యిప్పుడు ఎందుకు మంత్రిగా వుండాలి? నేను ఆన్సర్ చెబితే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్:– మంత్రిగారూ, ఆ సమాచారం యిప్పుడు మీ దగ్గర వుంటే యివ్వండి. లేకపోతే లేదు.

శ్రీమతి వి. శమంతకమణి:– స్పెసిఫిక్‌గా ఆమె అడిగితే చెబుతాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:– అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:– ప్రతిభా భారతిగారూ, Do not quarrel.

శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఇవ్వెర్లు):– అధ్యక్షా, మీరు ఒకటే అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్:– మీకు రిటెన్ అన్సర్ వస్తుంది. ప్రతిదీ సీరియస్‌గా తీసుకోవద్దు. కూర్చోండి. అప్పుడప్పుడూ కొన్ని వుంటూ వుంటాయి. మీరు కూర్చోండి.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:– మంత్రిగారు క్లియర్‌గా అన్సర్ యివ్వాలి. లేకపోతే ఎలా? మంత్రిగారు మాట్లాడే పద్ధతి అదేనా?

Mr. Speaker:- I do not want your assistance.

## కొత్త వ్యవసాయ కళాశాలల ప్రారంభము

284–

*947– సర్వశ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు), కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ), ఎస్. సంతోష్‌రెడ్డి (ఆర్మూరు):– వ్యవసాయ శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంచే కొత్త వ్యవసాయ, పశు వైద్య కళాశాలలను ప్రారంభించుటకేదైనా ప్రతిపాదనగలదా;

(ఆ) అయినచో, వాటిని ఎచ్చట ప్రారంభించెదరు; అవి ఎప్పటి నుండి పనిచేయుట ప్రారంభించనున్నవి; వాటికి చేసిన ఆర్థిక కేటాయింపులెంతెంత?

వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి):– (అ), (ఆ) ఒక్కొక్క కళాశాలకు రూ. 554.00 లక్షల పెట్టుబడి వ్యయంతో ఖమ్మం జిల్లా అశ్వరావుపేటలో ఒక కళాశాలను, శ్రీకాకుళం జిల్లా, నెయిరాలో మరొక కళాశాల వంతున ప్రభుత్వం 1989–1990లో రెండు వ్యవసయ కళాశాలలను మంజూరు చేసింది. 1989–1990లో ఈ కళాశాలలు ఒక్కొక్క దానికి రూ. 55.00 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. అవి పనిచేయడం ప్రారంభించాయి. 8వ ప్రణాళికా కాలంలో నంద్యాల వద్ద ఒక కొత్త వ్యవసాయ కళాశాలను కూడా ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది. ఆర్థికపరమైన ఇబ్బందులవల్ల, రాష్ట్రంలో మరే ఇతర పశు వైద్య కళాశాలను ప్రారంభించే ప్రతిపాదన లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- గత సంవత్సరం రెండు వెటర్నరీ కాలేజీలను స్థాపించినట్లు చెప్పారు. అశ్వారావుపేట, నైరాలలో అగ్రికల్చర్ కాలేజీలు పెట్టినట్లు, నంద్యాలలో మరొక కాలేజీకి ప్రపోజల్ ఉందని అన్నారు. వెటర్నరీ కాలేజీల కోసం ఐ.సి.ఎ.ఆర్. అప్రూవల్ ఇచ్చి, ప్రారంభించుకోమని అన్నారు. మొత్తం మీద 7వ ప్రణాళికలో మూడు ఇన్స్టిట్యూషన్సను అగ్రికల్చర్ యూనివర్సిటీ ఓపెన్ చేసుకోడానికి ఐ.సి.ఎ.ఆర్. గ్రాంటు ఇస్తామన్నారు. మొదటిది అశ్వారావుపేటలో, రెండవది నైరాలో ఉంది. ఆ కాలేజీ పెట్టడానికి వారు వైజాగ్‌లోని హనుమంతు డెయిరీ ఫార్మ్ చూశారు. గుంటూరులో, బాపట్లలో చూశారు. చూసి ఒక రిపోర్టు ఇచ్చారు. ఇది గవర్నమెంట్ వద్ద పెండింగులో ఉంది. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఫిషరీస్ కాలేజీ లేదు. కాకినాడ, బాపట్లలో పెట్టాలని ప్రభుత్వం వద్ద ప్రపోజల్ పెండింగులో ఉంది. కడపలో ఒక వెటర్నరీ కాలేజీ విషయం పెండింగులో ఉంది. వీటి గురించి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటారు?

Sri N. Janardhana Reddy:- Sir, requests are there from almost every district but I have clearly mentioned that it is not possible this year due to financial constraint. So, next year, we can review and decide.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- కనీసం ఫిషరీస్ కాలేజీ గురించి అయినా ఆలోచించాలి. 957 కి.మీ. కోస్టల్ ఏరియా ఉంది. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా జిల్లాలో ఫిష్ కల్చర్ డెవలప్ చేస్తున్నారు. కనీసం ఫిషరీస్ కాలేజీ అయినా ప్రారంభించే ప్రయత్నం చేస్తారా? ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా లేదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఫిష్ కల్చర్ కోసం స్కూలు కావలసిన అవసరం ఉంది. ఫిష్ కల్చర్ కావాలని ఐ.సి.ఎ.ఆర్. మీటింగ్‌లో నేను వెళ్ళినప్పుడు మెన్షన్ చేశాను. ఆనాటి ఛైర్మన్ రణధువ సూత్రప్రాయంగా అంగీకరించారు. ఇప్పుడు ఐ.సి.ఎ.ఆర్.చే ఫలానా ప్రాంతం అని కాక, ఎక్కడ టెక్నికల్‌గా ఫిజిబిలిటీ, అవసరం ఉందో అక్కడ వారే పెట్టాలని, లేదంటే మన రాష్ట్ర ప్రభుత్వమే పూనుకుని చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పాము. ఆ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లెటర్ వ్రాశాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మూడు ప్రదేశాలు చూశారు. కమిటీ ఎక్కడ పెట్టాలని రిపోర్టు ఇచ్చింది. చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- ఐ విల్ కం టు ది లేటర్. నాట్ ఇన్ కంటిన్యుయేషన్.

శ్రీ కె. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఏది అడిగినా లేదంటారు. My heart bleeds for the people of Nizamabad District Sir. Nevertheless due to the financial restraints, the Hon'ble Minister has said that it is not possible to start new colleges - but if and when they do propose, I request the Hon'ble Minister to consider Nizamabad District. And also Sir, since due to these financial restraints, we are not able to start new colleges, I request

the Minister to atleast start Research Centres, wherein the students after passing out from the Agricultural Colleges, they take up six months course. In such courses, the area should be identified as to what type of crop has to be grown; and in such areas such types of research centres should be taken up. For example, in Nizamabad District, Armoor and Balkonda constituencies are very popular for turmeric. But unfortunately we do not have any turmeric research centre there. I request the Hon'ble Minister to kindly consider atleast to start a Research Centre there.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- గౌరవ సభ్యుని ఉద్దేశాలతో నేను ఏకీభవిస్తున్నాను. అగ్రికల్చర్ డిమాండ్ మీద ఇచ్చిన ఉపన్యాసంలో కూడా చెప్పాను. I agree with the ideas of Mr. Suresh Reddy. Agricutural College is not the answer. The only answer is Polytechnic - Krishi Kendras and Research Centres. We will definitely consider his request in future.

శ్రీ ఎన్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, మొన్నటి రోజు శ్రీకాకుళం జిల్లాలో వెటర్నరీ కళాశాల ఏర్పాటు చేసే విషయంలోను తెలంగాణాలో కూడా మూడు ప్రాంతాల అసమానతలను తొలగించడానికి విద్యా విషయకంగా వెటర్నరీ కళాశాల, వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేస్తారా అంటే మంత్రిగారు స్పష్టంగా చెప్పారు. ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే సమాధానం ఇస్తామని అన్నారు. మేము ప్రత్యేకమయిన ప్రశ్న వేశాము. మొన్నటి రోజు ఆముదాల వలసలో పశు వైద్యశాల పెడతామని హామీ ఇచ్చారు. నిజామాబాదు జిల్లా తెలంగాణాలో ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందినది. ఇటువంటి జిల్లా అన్ని విషయాలలో నిర్లక్ష్యం చేయబడు తోంది. ఇప్పుడయినా ఒక విధాన నిర్ణయం తీసుకుని వ్యవసాయ కళాశాల ఏర్పాటుకు ఆలోచిస్తారా? హామీ ఇవ్వాలి. బోధన్‌లోని రుద్రూరులో ఒక వ్యవసాయ క్షేత్రం ఉంది. 100 ఎకరాల భూమి ఉంది. అక్కడ వ్యవసాయ కళాశాల పెడతారా? పశు వైద్యశాల పెట్ట డానికి చర్య తీసుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- స్పెసిఫిక్ ప్రశ్న వేస్తే చెబుతాను అని బహూశా నేను చెప్ప లేదని అనుకుంటున్నాను. (Let me correct the records) I have not committed to have Veterinery Colleges in Srikakulam or in Vizianagaram. It is only I have mentioned about Report. That I did not mention. Now also I am not assuring in this House.

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు చెప్పండి. రుద్రూరులో పెట్టే విషయం చెప్పండి. Are you going to start any College in Rudruru? The Hon'ble Member is trying to tempt you to tell something. Is there Research Centre in Nizamabad?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- వారు చెప్పినా, తమరు చెప్పినా నేను టెంప్ట్ కాను. ఎందుకంటే, Either you or he cannot make me tempt, because I am being guided by the facts.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- మంత్రిగారు స్పష్టంగా చెప్పలేదు. చాలా సమయ స్ఫూర్తిగా చెబుతున్నారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- వారు ఎస్యూరెన్స్ అడుగుతున్నారు. ఒకవేళ పెట్టేట్లయితే, అక్కడ పెడతారా అని అడుగుతున్నారు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- నిజామాబాదు జిల్లాలో కాలేజీ పెట్టాలనే ఆలోచన ఉంటే, వారు చెప్పిన సలహా స్వీకరిస్తాను.

మిస్టర్ స్పీకర్:- కాలేజీలు పెడితే నిజామాబాదులో పెట్టండి. రీసెర్చి సెంటర్ పెడితే నిజామాబాదులో పెట్టండి అని వారిద్దరు సభ్యులూ అడుగుతున్నారు. If at all you are sanctioning you give them first.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- మంత్రిగారు సురేష్‌రెడ్డిగారికి హామీ ఇస్తున్నానని అన్నారు. రీసెర్చి సెంటర్ పెట్టడానికి హామీ ఇచ్చారు. మాకు కూడా ఎస్యూరెన్స్ అవసరం. అగ్రికల్చర్ యూనివర్సిటీ వారు ఇచ్చిన నివేదికలనాధారంగా చేసుకుని ఇదే సభలో పెట్టడానికి వీలులేదు అన్నారు. గతంలో మూడుసార్లు ఈ ప్రశ్న వచ్చినప్పుడు పెట్టడానికి వీలు లేదన్నారు. జగిత్యాలలో రీసెర్చి సెంటర్ అన్నారు. మంత్రిగారు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- సురేష్‌రెడ్డిగారు టర్మరిక్ మీద రీసెర్చి సెంటర్ కోసం అడిగారు. దానిని కన్సిడర్ చేస్తాము. అదే చెప్పాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మఖ్తల్):- ఈ సంవత్సరం ఆర్థిక పరిస్థితి వల్ల వీలు కాదన్నారు. వచ్చే సంవత్సరం రెవ్యూ చేసి అవకాశం ఉంటే పెడతామన్నారు. అప్పుడయినా, తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలు చాలా ఉన్నాయి కనుక కన్సిడర్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్:- కాలేజీల కోసం కాకుండా, రీసెర్చి ఇన్స్టిట్యూషన్స్‌కి ప్రయత్నిస్తే బాగుంటుందని వారన్నట్లు నాకు గుర్తు. Instead of pressing for colleges, let us try to Research Centres.

Sri N. Janardhana Reddy:- In that way, we have started polytechnic in his own district.

శ్రీ వి. నర్సిరెడ్డి:- క్రొత్తగా కాలేజీలు పెట్టేటప్పుడయినా, వెనుకబడిన ప్రాంతాలను కన్సిడర్ చేస్తారా?

Sri N. Janardhana Reddy:- The best thing is to have Research Centres, Krishi Vigyana Kendras. In that way we can have better extension work in agriculture.

శ్రీ సి. నర్సిరెడ్డి:- ఆ పనయినా చేస్తారా?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఆ పని మొదట వారి జిల్లాలోనే పాలెంలో పెట్టాము. ఎందుకు ఇంకా అడుగుతున్నారో?

శ్రీ సి. నర్సిరెడ్డి:- మహబూబ్‌నగర్ జిల్లా గురించి అడగలేదు. తెలంగాణాలో వెనుకబడిన ఇతర ప్రాంతాల గురించి అడుగుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి):- కృష్ణా జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లాలో రైతులు ఫిష్ కల్చర్ చాలా అభివృద్ధి చేయడం జరిగింది. సుమారు రూ. 50, 60 కోట్ల కిమ్మత్తు గల చేపలను కలకత్తాకు ఎగుమతి చేస్తున్నారు. అయితే ఈ రెండు జిల్లాల్లో రీసెర్చి సెంటర్ లేదు. అందుకని అనేక క్రొత్త వ్యాధులు వస్తున్నాయి. అందువల్ల ఆ రెండు జిల్లాలలో రీసెర్చి సెంటర్స్ పెట్టడానికి మరి మంత్రిగారికి ఆలోచన ఉన్నదా?

మిస్టర్ స్పీకర్:- చేపలు ఎవరివి?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- చేపలు ఎవరివయినా అగ్రికల్చర్ యూనివర్సిటీ క్రింద ఎడ్యుకేషన్ నా సబ్జెక్టు. నేను చెప్పాను. ఫలానా దగ్గర అని కాదు. ఆంధ్ర రాష్ట్రం it is purely... let us go on technical opinion మీ జిల్లా, మా జిల్లా అని కాదు - ఆంధ్ర రాష్ట్రంలో ఉంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- పాలిటెక్నిక్ రీసర్చ్ స్టేషన్స్ పెట్టే దానికి సుముఖంగా ఉన్నారు. వ్యవసాయంలో ఇప్పటికే సెరికల్చర్, డెయిరీ అభివృద్ధి అవుతున్నాయి. ముఖ్యంగా చిత్తూరు, అనంతపురం జిల్లాలలో సెరికల్చర్ చాలా బాగుంది. కానీ అక్కడ వాళ్ళకు టెక్నికల్ నాలెడ్జ్ లేనందువల్ల క్రాప్స్ ఫెయిలవుతున్నాయి. కనుక చిత్తూరు, అనంతపురం జిల్లాలలో పాలిటెక్నిక్ కాలేజెస్ డిప్లమా ఇన్ డెయిరీ సెరికల్చర్ కానీ పెట్టడానికి ప్రతిపాదన ఉందా? ఈ సంవత్సరం చేస్తారా? ఈ రెండు కాలేజీలు పెట్టడం పెద్ద కష్టం కాదు.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ప్రతిపాదన లేదు. ఈ సంవత్సరం చేసేది లేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాలేజీలు పెట్టకపోతే ఎట్లా? చాలా అన్యాయం? కనీసం రీసెర్చ్ సెంటర్స్ పెట్టండి. అధ్యక్షా, మీరు కూడా రైతే. సెరికల్చర్ వల్ల ఎకరానికి 30 నుంచీ 50 వేల వరకూ లాభం వస్తుంది. పట్టు పరిశ్రమలో వస్తుంది. రైతుకు ఎంతో ఆదాయం ఉంది. ఒక్కోసారి క్రాప్ ఫెయిల్ అవుతోంది, అనుభవం లేనందు వల్ల. ఉద్యోగాలు లేకుండా ఉన్నా, డిప్లమా ఇవ్వలేకపోయినా రెండు ఎకరాలలో సెరికల్చర్ వేసుకొంటే అతను బాగుపడతాడు. దయచేసి ఆలోచించండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- దయచేసి ఆలోచించమన్నారు. ఆలోచిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– అధ్యక్షా, మంత్రిగారు టెంప్ట్ చేయలేరు అంటున్నారు. టెంప్ట్ చేసే విషయం కాదు. ప్రభుత్వం యొక్క బాధ్యత. చంద్రబాబు నాయుడుగారు రెయిజ్ చేసినప్పుడు సెరికల్చర్‌లో అనేక పెస్ట్స్ అటాక్ వల్ల కానీ, లాస్సెస్ వల్ల కానీ రైతులు అనుభవం లేని కారణం వల్ల దెబ్బ తింటున్నారని చెప్పారు. ఇటీజ్ ఏ న్యూ కాన్సెప్ట్. ఇన్ని అగ్రికల్చర్ డిమాండుకు లిప్పయి. ఇష్యూ, it is a new concept – with little water they are able to get lot of income. The concept of agriculture have changed, అని అంటూ, వారు ఎంతో అప్రిషియేట్ చేసారు. మరి ఈ సందర్భంగా సెరికల్చర్ వల్ల రైతుల ఆదాయం పెంచుకోవడానికీ, వాళ్ళను ఎడ్యుకేట్ చేయడానికీ రీసెర్చి స్టేషన్స్ లేక ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్స్ కానీ పెట్టడానికి ఆలోచన ఉందా? టెంప్ట్ చేయలేరు అని అంటే దురదృష్టం. బహుశ ఇప్పుడయినా టెంప్ట్ అయ్యి సరయిన సమాధానం ఇస్తారని ఆశిస్తున్నాను. దీనిలో ప్రభుత్వం యొక్క బాధ్యత ఉంది. దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.

Sri N. Janardhana Reddy:- Sir, the Party could not attract/tempt the people. How could I get tempted now? నేను టెంప్ట్ అంటే అస్యూరెన్సుకు టెంప్ట్ కావాలి అన్న దానికి – నాట్ అదర్ వే – నేను చెప్పాను. Sericulture is an important subject. అన్న దానికి ఏమి చేయాలని ఆలోచించమన్నారు. ఆలోచిస్తాము అన్నాను. అంతకు మించి నేను నెగటివ్ ఆన్సర్ చెప్పలేదు. వారు ప్రతిపాదన ఉన్నదా అంటే లేదు అన్నాను. ఆలోచించమంటే ఆలోచిస్తానూ అన్నాను. మా ఆలోచన అంటే చాలా గొప్పది. మాటలు కాదు చేతలు ఉంటాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సెరికల్చర్, పాలిటెక్నిక్ కాలేజెస్ ఎక్కడయితే ఉన్నాయో అక్కడ మీరు డిప్లమా కోర్సెస్ పెట్టడానికి అవకాశం ఉంది. దయచేసి ఆలోచించండి. ఎక్జిస్టింగ్ ఇన్స్టిట్యూట్స్‌లో డిప్లమా కోర్సు పెట్టినట్లయితే కొంతవరకు ఉపయోగపడుతుంది. సమాధానం చెప్పవలసినదిగా మనవిచేస్తున్నాను.

Sri N. Janardhana Reddy:- Let us have a look about it.

శ్రీ టి. జీవనరెడ్డి:– టెక్నికల్‌గా ఎక్కడ ఫెసిలిటీ ఉంటుందో అక్కడ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వ కాలంలో మన రాష్ట్రంలో ఉన్న మూడు ప్రాంతాలలో మూడు వ్యవసాయ కళాశాలలు నెలకొల్పడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో కరీంనగర్, జగిత్యాల మధ్య వ్యవసాయ కళాశాల నెలకొల్పడానికి అన్ని సదుపాయాలూ ఉన్నప్పుడు దానిని కాదని తెలంగాణా బోర్డర్ ప్రాంతం అయినటువంటి అశ్వారావుపేటలో ఎటువంటి సదుపాయాలూ లేకున్నప్పటికీ కళాశాల అక్కడ నెలకొల్పడంలో ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటి? అశ్వారావుపేట కళాశాలలో ఇప్పటికి కూడా విద్యార్థులు విద్యను అభ్యసించని మాట వాస్తవమా? వారు హైదరాబాదులో విద్యను అభ్యసిస్తున్నారా? మంత్రిగారు స్పష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:– తెలంగాణా ప్రాంతంలో కాలేజీ పెట్టాలని 1982లో నిర్ణయం జరిగింది. తరువాత వచ్చిన ప్రభుత్వం అశ్వారావుపేట నిర్ణయించారు. అక్కడ కాలేజీ ప్రారంభించారు. దానిని వేరుగా మార్చడానికి గానీ ఏదీ కానీ మీకు తెలుసు – ప్రాక్టికల్‌గా ఇటీజ్ నాట్ పాజిబుల్.

శ్రీ టి. జీవనరెడ్డి:– కళాశాల ఎక్కడ నడుస్తున్నది? అశ్వారావుపేటలో మంజూరు చేసిన కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారా? హైదరాబాదులో విద్యను అభ్యసిస్తున్నారు. నేను మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగాను.

Sri N. Janardhana Reddy:- They are supposed to be in Aswaraopet. హైదరాబాదులో ఉన్నారు అని ఆయన అంటే ఎందుకు ఉన్నారో ఆలోచిస్తాను.

శ్రీ టి. జీవనరెడ్డి:– సార్ ఇదేమిటి? అక్కడ సదుపాయాలు లేకున్నా కళాశాల పెట్టినా హైదరాబాదులో చదువుకొంటున్నారు. అశ్వారావుపేటలో కాలేజీ పెట్టాము అంటే ఏమి సబబుగా ఉంటుంది?

మిస్టర్ స్పీకర్:– విచారణ చేస్తాము అన్నారు.

శ్రీ టి. జీవనరెడ్డి:– తెలంగాణాలో ఉంది అంటే నెగ్లెక్ట్ చేస్తే అది మీకు భావ్యమా?

Mr. Speaker:- Leave it. I will go to next question please.

(అంతరాయం)

శ్రీ టి. జీవనరెడ్డి:– పేరుకి మాత్రమే తెలంగాణా. ఆంధ్ర బోర్డర్‌లో ఉంది.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అశ్వారావుపేట తెలంగాణాలోనే ఉంది. ఆంధ్రలో లేదు.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– సార్, నాకు సరయిన సమాధానం రాలేదు.

Mr. Speaker:- No controversy. Any proposals in that region? Or is it not referred earlier? సప్లిమెంటరీస్ ఎందుకు? మీరు అడిగినవి రాలేదు. సర్దుబాటు లేని సప్లిమెంటరీస్ ఎందుకు చెప్పండి? కూర్చోండి.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:– పరిపాలనాదక్షులూ, అనుభవజ్ఞులూ మంత్రిగారు. మేమంటే చాలా మంచి అభిప్రాయం ఉంది – తెలంగాణా పట్ల. అధ్యక్షా, కాంట్రవర్సీ ఏమీ లేదు. నేను ఒక్కటే చెబుతున్నాను. హైదరాబాదు రాష్ట్రంలో రాజధానిని మినహాయిస్తే కోస్తా ఆంధ్రలో ఎన్ని కళాశాలలున్నాయి? రాయలసీమలో ఎన్ని ఉన్నాయి? తెలంగాణాలో ఎన్ని ఉన్నాయి? ఒకవేళ మూడు ప్రాంతాలలో అసమానతలు ఉంటే ఈ అసమానతలు తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటి? విధాన నిర్ణయం ఏమిటి? దాని మీద ఖచ్చితమయిన వివరణ ఇస్తారా?

Mr. Speaker:- Is there any proposals in that region?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:– సర్, బేసిక్‌గా నేను చెప్పాను. జీవనరెడ్డిగారు చెప్పినట్లు.... Sir, let him not think about regional thinking. I am not a man to think on regional lines. Let us bury those feelings.

(Interruptions)

Mr. Speaker:- No interruptions please, దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- ఇంబ్యాలెన్సెస్ ఉన్నాయి అని వారు అనుకుంటే వచ్చి మాట్లాడమనండి, I will give the answer.

Mr. Speaker:- Let us leave it there please.

## నావిపేట మండల రైతులకు పంటల భీమా చెల్లింపు

285-

*1526- శ్రీ కె. రమాకాంత్ (బోధన్):- వ్యవసాయశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1986 సంవత్సరము నుండి బోధన్ నియోజకవర్గం, నావిపేట మండలంలోని బోనాల, తుంగిని, నాళేశ్వరం, నిజాంపూర్ మొదలైన గ్రామాల రైతులకు పంటల భీమాను భారతీయ స్టేటు బ్యాంకు చెల్లించని విషయం వాస్తవమేనా;

(ఆ) సదరు గ్రామాలు వర్షాభావ గ్రామాలుగా ప్రకటింపబడినందున సహకార బ్యాంకులతో పాటు ఇతర జాతీయ బ్యాంకులు ఆ గ్రామ రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, రైతులకు పంటల భీమాను ఎప్పటికి చెల్లించెదరు?

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి:- (అ) వాస్తవమేనండి.

(ఆ) అవునండి.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ కె. రమాకాంత్:- 1986వ సంవత్సరంలో కరువు పీడిత ప్రాంతాలుగా డిక్లేర్ చేసిన తరువాత అక్కడున్న 4 గ్రామాల ప్రజలకు దాదాపు రెండు లక్షల రూపాయలు భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు చెల్లించవలసి ఉంది. 4 సంవత్సరాలుగా చెల్లించలేదు. మిగతా బ్యాంక్సు చెల్లించాయి. అలాగే నిజామాబాదులో 84 లక్షల రూపాయలలో రూ. 70 లక్షలు చెల్లించి రూ. 14 లక్షలు చెల్లించలేదు. ఎప్పుడు చెల్లిస్తున్నారు?

Sri N. Janardhana Reddy:- Let the Hon. Member understand నేను లెక్చర్ చేయడం లేదు. ఎప్పుడయినా ఒక రైతుకు ఒక బ్యాంకు రుణం ఇస్తే ఖరీఫ్‌కు గానీ లేక రబీకి గానీ, ఇచ్చిన ఒక నెల రోజుల లోపల హైదరాబాదులోని జనరల్ ఇన్సూరెన్సు కంపెనీకి ఫలానా రైతు దగ్గర ఇంత ప్రీమియము తీసుకున్నాము అని పంపాలి. 1986లో ఈ గ్రామాలలో స్టేట్ బ్యాంకు వారు రుణం ఇచ్చి కాగితాలు జి.ఐ.సి.కి పంపినట్లు వారి దగ్గర నమోదు అయినది కానీ అది ఇక్కడకు చేరలేదు. స్టేట్ బ్యాంకు 3 సంవత్సరాలు

కళ్ళు మూసుకొని నిద్రపోయింది. 1987లో తిరిగి ఇదే మాదిరిగా జరిగినప్పుడు, 1989లో ఇప్పుడు రుణాలు ఇవ్వడం ప్రారంభించినప్పుడు దానిని గ్రహించి స్టేట్ బ్యాంకు వారు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి వ్రాసారు. ఇందులో జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ, స్టేటు బ్యాంకు, రైతుల మధ్యన వున్నది గాని ప్రభుత్వం దీనిలో చర్య తీసుకునేది లేకపోతే ప్రభుత్వం యొక్క యాక్షను గాని యినాక్షన్‌గాని ఏమీ వుండదు. ఇది entirely it is the mistake of the State Bank. అందువల్ల, దీని విషయం గౌరవసభ్యుడు ప్రశ్న వేసిన తరువాత ప్రభుత్వానికి తెలిసివచ్చింది. రైతులు కూడా మాకు యిట్లా జరిగిందని ఎవరూ చెప్పలేదు. గౌరవసభ్యులు ప్రశ్నవేసిన తరువాత, దాని మీద వెంటనే బొంబాయిలో వున్న జనరల్ యిన్స్యూరెన్స్ కంపెనీ జనరల్ మేనేజరుకు వ్రాయడం జరిగింది. వారు, దీనిని, మూడు సంవత్సరాలు అయిపోయిన తరువాత మేము ఏమీ చేయలేము అంటే తప్పు బ్యాంకుది గాబట్టి బ్యాంకే దీనిని భరించాలని బ్యాంకు వారికి కూడా వ్రాయడం జరిగింది. అవసరమైతే కేంద్రముతో మాట్లాడి, బ్యాంకులు చేసేటటువంటి తప్పుల విషయములో, రైతులకు సహాయపడే దానికి సిద్ధముగా వున్నాము. పైగా స్టేటు బ్యాంకు యిక్కడే కాదు, యింతకు ముందు కూడ మహబూబ్‌నగర్‌లో కొంత మంది రైతులకు యిదే విధంగా జరిగింది. ఈ స్టేటు బ్యాంకు ఒక్కటే రైతులపట్ల నిర్లక్ష్య భావముతో వున్నట్లుగా వుంది. స్టేటు బ్యాంకు జనరల్ మేనేజరుకు కూడా వ్రాయమనడం జరిగింది. స్టేటు బ్యాంకు ప్రత్యేకంగా మొట్టమొదటి నేషనలైజ్డు బ్యాంక్ అయినా రైతుల విషయములో సరైన విధంగా ప్రవర్తించవడం లేదని చెప్పడానికి నాకు బాధగా వుంది. దీనిని రెక్టిఫై చేయడానికి ప్రయత్నం చేస్తాము. అవసరమైతే కలక్టరుకు చెప్పి ఆ రుణాలను స్టేటు బ్యాంకు భరించేట్లు చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఇది పాలసీమేటర్.....

మిస్టర్ స్పీకర్:– It is a specific local question. మీరు దయచేసి కూర్చోండి. మీరు పాలసీ గురించి అడుగుతూ వుండవచ్చు. కాని యిది లోకల్ క్వశ్చన్.

శ్రీ కె. రమాకాంత్:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన జవాబుకు ధన్యవాదాలు. వారు, భారతీయ స్టేటు బ్యాంకు మీద వత్తిడి తీసుకువచ్చి వారు చేసిన తప్పిదముకు రైతులు గురి కాకుండా రైతులకు మంజూరు అయ్యేట్లు చేయించాలని సభాముఖంగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా.....

**Mr. Speaker:– It is a local issue.**

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పంటల భీమా పథకము విషయం వచ్చినప్పుడు మంత్రిగారు జవాబు యివ్వడానికి సిద్ధంగా వున్నప్పుడు, మేము ఆ అవకాశం తీసుకుంటాం In the best interest of the people లోకల్ విషయం అంటే ఎట్లా? పంటల భీమా పథకము అనేది – ఒక గ్రామములో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఒక భాగం కొట్టుకు పోయిందనుకోండి. ఒక భాగం కొట్టుకుపోతే వారు యివ్వడం లేదు. మీ వారు మొత్తం మునిగితేనే యిస్తామంటున్నారు, మొత్తం మండలం మునిగితేనే యిస్తామంటున్నారు. ఆ విధంగా గాకుండా సర్వే నెంబరువారీగా పంటల భీమా పథకము పెట్టడానికి మీ పరంగా ఏమైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– నా బడ్జెటు డిమాండు మీద నా రిప్లయి విని వుంటే మరల వీరికి చెప్పే అవసరం వచ్చి వుండేది కాదు· ఇప్పుడు డిస్ట్రిక్టు యాజ్ ఎ యూనిట్ తీసుకున్నా లేకపోతే మండలం యాజ్ ఎ యూనిట్ తీసుకున్నా 16 క్రాస్ కటింగ్స్ యిన్ వేరియబుల్‌గా చేయాలి· ఇప్పుడు మండలం తీసుకున్నా, దానికి 16 క్రాప్ కటింగ్స్ చేయలేము· స్కేల్ తగ్గింది గాబట్టి 8 క్రాప్ కటింగ్స్ తీసుకోండి అంటే కేంద్ర ప్రభుత్వము ఒప్పుకోవడం లేదు· 8 క్రాప్ కటింగ్స్ అంటే చిన్న విషయం కాదు· We don't have machinery. డిపార్టుమెంటే కాదు, యితర డిపార్టుమెంటుల వారిని పంపించినా, స్టాటిస్టికల్ డిపార్టుమెంటు అది పూర్తి చేయలేదు· విలేజ్ యాజ్ ఎ యూనిట్ తీసుకున్నా యిబ్బంది అవుతుంది· కాని విలేజ్ యాజ్ ఎ యూనిట్ చేయడానికి సిద్ధపడినా కష్టాలు వున్నవి· సర్వే నెంబరు యాజ్ ఎ యూనిట్ తీసుకోవడం యింపాజిబుల్· Only village can be thought of.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– విలేజ్ అయినా ఫర్వాలేదు· కనీసం అది అయినా చేయించండి· At present we will satisfy with that.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:– మంత్రిగారు చాలా ఓపిగ్గా సమాధానం చెప్పారు· బ్యాంక్ చేసిన పొరపాట్ల మీద· వారిని అభినందిస్తున్నాను· పశ్చిమ గోదావరి జిల్లాలో, తూర్పు గోదావరి జిల్లాలో ఖమ్మం జిల్లాలో ప్రీమియమ్స్ వసూలు చేసి యిస్తామని చెప్పి ఇవ్వకుండా వున్నారు· గత ప్రభుత్వం రికార్డులో వున్నవి· దయచేసి వాటి విషయం కూడ పరిశీలించండి· బోగస్‌గా మారింది యీ క్రాప్ ఇన్సూరెన్సు అనేది· దయచేసి దానిమీద చర్య తీసుకుంటారా? తమరు ఆలోచించి సమాధానం చెప్పాలని మనవిచేస్తున్నాను·

శ్రీ ఎన్· జనార్ధనరెడ్డి:– పశ్చిమ గోదావరి జిల్లాలో, తూర్పు గోదావరి జిల్లాలో 18 కోట్లు యివ్వవలసిందిగా నేను మూడు రోజుల నాడే కేంద్ర మంత్రి దేవీలాల్‌గారికి వ్రాశాను· అక్కడ, వేరే పార్లమెంటు మెంబర్లు కూడ రిప్రజంటు చేయడం జరిగింది· బహుశః త్వరగా దాని పేమెంటు చేస్తారు·

శ్రీ కె· గంగాధర్ (భాన్సువడ):– అధ్యక్షా, నిజామాబాదు జిల్లాలో భారతీయ స్టేట్ బ్యాంకే గాకుండా కోఆపరేటివ్ సొసైటీస్ ద్వారా యిచ్చినటువంటి అప్పులకు రైతులకు క్రాప్ యిన్సూరెన్సు డబ్బు వచ్చేది వున్నది· ఒక ఫేజ్ యివ్వడం జరిగింది· ఇంకా కొన్ని, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, నిజామాబాదు నుండి పంపిన ప్రపోజల్సు, అదేవిధంగా ఎపెక్స్ బ్యాంకు నుండి పంపించకుండా వారు అక్కడ పెట్టుకోవడం జరిగింది·

మిస్టర్ స్పీకర్:– మీరు సెపరేట్‌గా అడగండి· ఇది అయిదు పూర్లకు సంబంధించిన ప్రశ్న· అది ఎట్లా వుత్పన్నం అవుతుంది?

శ్రీ కె· గంగాధర్:– నిజామాబాదు జిల్లా ఎన్·డి·సి·సి· బ్యాంకు నుండి యీ క్రాప్ యిన్సూరెన్సు క్లెయిమ్స్ కొరకు అప్లికేషన్సు పంపించడం జరిగింది· కాని యింత వరకు వాటి క్లెయిమ్ జరగలేదు· అదేవిధంగా ఏడైతే భారతీయ స్టేట్ బ్యాంకు అప్లికేషన్సు పంపించలేదో, యిక్కడ ఎపెక్స్ బ్యాంకులో అప్లికేషన్సు పెట్టుకొని పంపించలేదు· దాని గురించి ఏమైనా చర్య తీసుకుంటుందా ప్రభుత్వం, ఏమైనా సహాయం చేస్తుందా?

Sri N. Janardhana Reddy:- This is a different case. The Hon'ble Member can write to me; then, I will reply him.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, తమకు కృతజ్ఞతలు యీ అవకాశం ఇచ్చి నందుకు. ఇది నిజామాబాదు జిల్లా అయినా, క్రాప్ యిన్సూరెన్సు గాబట్టి పశ్చిమ గోదావరి.....

మిస్టర్ స్పీకర్:- జనరల్గైజ్డు క్వశ్చన్స్ విద్యాసాగరరావుగారు వెంకటేశ్వరరావుగారు అడిగారు.

శ్రీ డి. శివరామరాజు:- నేను చెప్పింది సమంజసం కాకపోతే రిప్లయి ఇవ్వనక్కర లేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో క్రాప్ యిన్సూరెన్సు కొరకు కొన్ని మండలాలలో మండలం యూనిట్గాను కొన్ని మండలాలలో రెండు మండలాలను కలిపి ఒక యూనిట్గాను, మిగతా మండలాలలో 5 మండలాలను కలిపి ఒక యూనిట్గాను చేశారు. నా నియోజక వర్గంలో మూడు మండలాలు వున్నవి. రెండు మండలాలను కలిపి ఒక యూనిట్ చేసిన దానికి 90 పర్సంటు క్రాప్ యిన్స్యూరెన్సు రైతుకు బెనిఫిట్ వచ్చింది. ఒక మండలానికి రూపాయ కూడ రాలేదు. కారణం - మూడు మండలాలు సర్వనాశనం అయినవి - యీ రాని మండలం 5 మండలాలలో కలిసి వుంది. అందులో కారణం ఏమంటే - 5 మండలాలలో మూడు మండలాల అప్ల్యాండు మండలాలు, రెండు మండలాలు డెల్టా మండలాలు. ఈ 16 ఎక్స్పెరిమెంటల్ చేసినప్పుడు అప్ల్యాండు మండలములో ఏ ఒక్క ఎక్స్పెరిమెంట్ ఉపయోగం లేదు, యీ రెండు మండలాలలో కొద్దిగా వుంటే, యీ 5 మండలాలను యూనిట్గా చేయడం వల్ల నాశనం అయిపోయిన ఒక మండలానికి ఒక్క రూపాయి రావడం లేదు. ప్రక్కన వున్న రెండు మండలాలకు 95 పర్సంటు వస్తుంది. మీరు 18 కోట్లు అని చెప్పారే, అది జి.ఓ. వచ్చింది - 17.37 వచ్చింది రావడం - స్టేటు గవర్నమెంటు కూడ యివ్వడం జరిగింది. కనుక యిప్పటికైనా డెల్టా మండలాలను, అప్ల్యాండు మండలాలను కలపకుండా ప్రయత్నం చేసి, అన్యాయం జరిగిన గణపవరం మండలం, ఇతర మండలాలు, పశ్చిమ గోదావరి జిల్లాలో నష్టపోయిన మండలాలను సెపరేట్ యూనిట్గా ప్రయత్నం చేస్తారా? 16 ఎక్స్పెరిమెంటల్ జరిగాయి. ఇంతకు ముందు 10 ఎక్స్పెరిమెంటల్ వారు లెక్కలు వేసుకొని వెళ్ళారు, మన డిపార్టుమెంటు కూడ రికార్డు చేసినట్లుగా తెలిసింది. దానికి మీ యిన్ఫ్లూయెన్సును వుపయోగించి కేంద్ర ప్రభుత్వం చేత సింగిల్ మండలానికి ఒప్పిస్తే వారికి కూడ లాభం జరుగుతుంది. ఆ ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎస్. జనార్ధనరెడ్డి:- ఈ ఉపన్యాసం వారు నాకు ప్రత్యేకంగా వేయవచ్చు. నేను విని సహాయం చేస్తాను.

Mr. Speaker:- Write directly to him, he will do it.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, నేను ఒకటి అడుగుతున్నాను. ఎం.ఎల్.ఏ. క్వార్టర్సులో దొంగతనాలు జరుగుతున్నాయంటే మానభంగాలు కూడ జరుగుతున్నాయని చెప్పాలా? అలా ఉన్నాయి సమాధానాలు. అందుకే ప్రొవోక్ అవుతుంది యీ హౌస్. మంత్రులు బాధ్యతగా సమాధానాలు చెబితే తమరు అనుకున్నట్లు యీ హౌస్ నడుస్తుంది.

మిస్టర్ స్పీకర్:- రాజుగారు, మీరు అడిగింది మీ జిల్లాకు సంబంధించింది. యిక్కడ నిజామాబాదు జిల్లాలోని గ్రామాలకు సంబంధించి వుంది. పాలసీ మేటర్ వారు అడిగారు. మేము ఎక్స్‌పెక్ట్ చేశాము, మీరు ఏద్కైనా పాలసీ మేటర్ అడుగుతారని. లోకల్ గురించి అడిగారు. మీరు వ్రాయండి, చేస్తాం అన్నారు వారు. The Minister has shown sympathy.

## స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు

### కృష్ణా జిల్లాలోని ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్లను మూసివేయుట

293-ఎ

1692-(వై)- సర్వశ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం), పి. వెంకటేశ్వరరావు (ముదినేపల్లి):- గౌరవనీయులైన పౌరసరఫరాలు, అబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) మొలాసిస్ సరఫరా చేయనందుకుగాను కృష్ణా జిల్లాలోని బుద్ధవరం, గుడ్లవల్లేరులలోని ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్లను మూసివేసిన మాట వాస్తవమేనా;

(ఆ) కృష్ణా జిల్లాలో ఉన్న మూడు చక్కెర ఫ్యాక్టరీల నుండి మొలాసిస్‌ను సరఫరా చేయడానికి అనుమతులను ఎందుకు జారీ చేయలేదు;

(ఇ) బుద్ధవరం, గుడ్లవల్లేరులలోగల ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్లకు మొలాసిస్ సరఫరాను తిరిగి ప్రారంభిస్తారా;

(ఈ) అయితే, ఎప్పటి నుండి ప్రారంభిస్తారు?

పౌర సరఫరాలు, అబ్కారీ శాఖ మంత్రి (శ్రీ ఎం. పద్మనాభం):- (అ) లేదండీ.

(ఆ) ప్రస్తుత సంవత్సరంలో బుద్ధవరంలోని ఫీడ్ మిక్సింగ్ ప్లాంటుకు 300 మెట్రిక్ టన్నుల మొలాసిస్‌ను, గుడ్లవల్లేరులోని ఫీడ్ మిక్సింగ్ ప్లాంటుకు 200 మెట్రిక్ టన్నుల మొలాసిస్‌ను, కృష్ణా జిల్లా లక్ష్మీపురం కె.సి.పి. నుండి కేటాయించడం జరిగింది.

(ఇ), (ఈ) ఆ ప్లాంటులు రాష్ట్రం వెలుపల నుండి మొలాసిస్‌ను తీసుకోవడానికి సుముఖంగా ఉంటే, వెంటనే అంతర్ రాష్ట్రీయ కేటాయింపులను చేయడం జరుగుతుంది. ముందు ముందు స్థానికంగా మొలాసిస్ అధికంగా లభ్యమయ్యేటప్పుడు స్థానిక సరఫరాలను పునరుద్ధరించే విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది.

20 శ్రీ ఎం. రత్నబోస్:- అధ్యక్షా, 1965లో గన్నవరం దగ్గర ఉన్న బుద్ధవరంలోను, అలాగే కృష్ణా జిల్లాలో గుడ్లవల్లేరులోను ఫీడ్ మిక్సింగు ప్లాంట్సు స్థాపించడం జరిగింది. ఇవి పూర్తిగా ప్రభుత్వ సంస్థలు. బుద్ధవరంలో తయారయ్యే ఫీడ్ ఒక్క కృష్ణా జిల్లాకే కాకుండా పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల వారికి కూడా ఉపయోగపడుతున్నది. ఇక్కడ తయారయ్యే ఫీడ్ పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల వారు చాలా

ఎక్కువగా కొంటూ ఉంటారు. ఇక్కడ చాలా క్వాలిటీ కలిగిన ఫీడ్ తయారౌతుంది. దీనికి కావలసిన మొలాసిస్ చాలా తక్కువ. కృష్ణా జిల్లా నుంచి ఈ 2 ఫ్యాక్టరీలకు కావలసిన మొలాసిస్ కేవలం మూడు వేల టన్నులు మాత్రమే. కృష్ణా జిల్లాలో 3 షుగర్ కేన్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఈ షుగర్ ఫ్యాక్టరీలలో వచ్చే మొలాసిస్ చాలా ఎక్కువ. కృష్ణా జిల్లా రైతులకు కావలసిన మొలాసిస్‌ను ఈ ఫీడ్ మిక్సింగు ప్లాంట్సుకు ఇవ్వకుండా సారా మీద వచ్చే డబ్బుకు ఆశపడి రైతుల నోట్లో మట్టి కొట్టవద్దని కోరుతున్నాను. ఇవి పూర్తిగా ప్రభుత్వ సంస్థలు. మేము ఈ ప్రభుత్వ సంస్థలకు కేవలం 3 వేల టన్నుల మొలాసిస్ మాత్రమే కోరుతున్నాము. ఈ 3 వేల టన్నులు ఈ రెండు ఫ్యాక్టరీలకు అందించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- మన రాష్ట్ర అవసరాలకు 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల మొలాసిస్ కావాలి. మనకు ఉత్పత్తి అయ్యేది 2 లక్షల 59 వేల మెట్రిక్ టన్నులు అని అంచనా వేయడం జరిగింది. ఇంకా 91 వేల మెట్రిక్ టన్నుల మొలాసిస్ షార్టేజి ఉంది. అందువల్ల 300 టన్నుల లోపు కోటా ఉన్న యూనిట్సు ఏవైతే ఉన్నాయో వాటికి రాష్ట్రం లోనే ఇస్తున్నాము. ఈ రెండు యూనిట్సుకు కూడా గౌరవసభ్యులు చెబితే ఆ 500 టన్నుల మొలాసిస్ రిలీజు చేయడం జరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకుంటామంటే పర్మిషను ఇవ్వడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అంతకు మించి ఎక్కువగా కోటా రిలీజు చేయడానికి ప్రస్తుతం అవకాశం లేదని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- లోకల్గాజు చేయమని వారు అన్నారు. కృష్ణాజిల్లాలో ఉన్న మొలాసిస్ కృష్ణా జిల్లాలోనే డైరక్టుగా ఇమ్మని అన్నారు.

శ్రీ ఎం. పద్మనాభం:- రాష్ట్రం మొత్తం ఒక యూనిట్. రాష్ట్రంలో వచ్చిన మొలాసిస్ ఫస్టు ప్రియారిటీ యారక్‌కు. రెక్టిఫైడ్ స్పిరిట్ తయారుచేసి దానినుంచి వచ్చే దానితో యారక్ తయారు చేసుకొనడం జరుగుతుంది. ఫస్టు ప్రియారిటీ దానికి ఇవ్వడం జరుగుతుంది. ఉన్నంతలో ఈ ఫీడ్ మిక్సింగు ప్లాంట్సుకు కాని పౌల్ట్రీలకు కాని ఇవ్వడం జరుగుతుంది. 300 లోపు ఉన్నటువంటి వాటికి ఇక్కడ ఇస్తున్నాము. వారు చెప్పిన ప్రకారంగా చేయడానికి - లోకల్‌గా ఉన్న ఫ్యాక్టరీలలో ఉత్పత్తి అయ్యే మొలాసిస్ లోకల్‌గా ఇవ్వడానికి అవకాశం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ జె. ప్రసాదరావు (సత్తుపల్లి):- అధ్యక్షా, ఈ మొలాసిస్ ఫస్టు ప్రియారిటీ యారక్‌కు అని మంత్రిగారు చెబుతున్నారు. ఈవేళ రైతాంగం మొత్తం ఫీడ్ మిక్సింగు ప్లాంట్సు మీద ఆధారపడి ఉన్నారు. మొట్టమొదట దానికి ప్రియారిటీ ఇవ్వాలి. కేవలం డబ్బు వస్తుంది కనుక యారక్‌కు ఫస్టు ప్రియారిటీ ఇస్తామని చెప్పడం భావ్యం కాదు. అందుచేత మొలాసిస్‌ను వేరేచోట నుంచి ఇచ్చే పద్ధతి విరమించుకొని అగ్రికల్చర్ సెక్టారుకు మనం ప్రియారిటీ ఇవ్వాలి. దయచేసి మంత్రిగారు సరైన సమాధానం చెప్పాలి. ఏ జిల్లాలో ఉన్నటువంటి మొలాసిస్ ఆ జిల్లాలో ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నాను. మంత్రిగారికి కూడా వ్యవసాయం ఉందనే విషయం మరచిపోవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- ఫస్టు ప్రియారిటీ యారక్‌కే ఇవ్వవలసిన అవసరం ఉంది.

శ్రీ జె. ప్రసాదరావు:– అధ్యక్షా, అట్లాగ కాదు. వారు ఫస్టు ప్రియారిటీ సారాకు ఉంటుందని అంటున్నారు. ఇప్పుడు మీరుమా రెస్క్యూకు రావాలి. ఎందుకంటేఅగ్రికల్చరుకు పాడి పరిశ్రమకు ఫస్టు ప్రియారిటీ ఇవ్వాలి. వారు సారాకు ఫస్టు ప్రియారిటీ ఇస్తే కష్టం అవుతుంది; ప్రియారిటీ సారాకు కాదు, అగ్రికల్చర్ సెక్టారుకు కావాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:– యారక్‌కు సరిపడే చూసుకుని మిగిలినది మాత్రం ఫస్టు ప్రియారిటీ ఆ యూనిట్సుకు ఇవ్వడం జరుగుతుందని సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):– అధ్యక్షా, మొలాసిస్ సప్లయి చేయడంలో 91 వేల టన్నులు షార్టేజి ఉందని గౌరవనీయులైన మంత్రిగారు తెలిపారు. అయితే ఖండసారి మొలాసిస్‌కు రేటు ఎంత ఉంది? షుగర్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే మొలాసిస్ రేటు ఎంత ఉంది? మనం సప్లయి చేసే రేటు తక్కువ ఉంటే బ్లాక్ మార్కెట్‌లో ఎక్కువ జరుగు తుంది.

మిస్టర్ స్పీకర్:– మొలాసిస్ రేటు వారు చెప్పేది కాదు.

శ్రీ డి. శ్రీపాదరావు:– వారు చెప్పడానికి తయారుగా ఉన్నారు. ఒకవేళ ఇప్పుడు ఇన్ఫర్మేషను లేకపోతే తరువాత మాకు ఇన్ఫర్మేషను ఇమ్మని చెప్పండి.

మిస్టర్ స్పీకర్:– కన్‌ఫ్యూజను కాకండి. షుగర్ ఫ్యాక్టరీస్ మొలాసిస్ అయితే వేరే మినిస్టరు రిప్లయి చెబుతారు. క్రష్ చేసిన తరువాత వేస్ట్ నుంచి వచ్చేది అడుగుతూ ఉంటే వీరు చెబుతారు.

శ్రీ డి. శ్రీపాదరావు:– రేటు చెప్పమనండి. ఇప్పుడు ఇన్ఫర్మేషను లేకపోతే తరువాత మాకు సప్లయి చేయించండి.

మిస్టర్ స్పీకర్:– రేటు ఆయన ఎట్లాగ చెబుతారు. దానిలో మీకు అనుభవం లేనట్లు ఉంది.

శ్రీ డి. శ్రీపాదరావు:– ఇప్పుడు ఇన్ఫర్మేషను లేకపోతే తరువాత ఇమ్మని చెప్పండి.

శ్రీ ఎం. పద్మనాభం:– గవర్నమెంటు ఫిక్సు చేసిన రేటు ఖండసారి మొలాసిస్ బహుశా 190 రూపాయలు అనుకుంటాను. 250 రూపాయలకు పైన షుగర్ ఫ్యాక్టరీ మొలాసిస్ ఉందని నాకు గుర్తు. ఏదైనా నేను చెక్‌చేసి వారికి తెలియజేస్తాను అని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– శ్రీపాదరావుగారూ, గవర్నమెంటు ఫిక్సు చేసేది ఎందుకు వర్తించ దంటే 8%, 6% మొలాసిస్‌లో ఈల్డు వెళ్ళదు కనుక వారి ఇష్టం ఉన్న రేటు ఇస్తారు. మీరు చెప్పేది ఏమిటంటే మొలాసిస్‌ను వారినే అమ్ముకోనిస్తే ఎక్కువ ప్రయిసు ఇస్తారని జహీరాబాద్ వారిని అడిగితే చెబుతారు.

శ్రీ డి. శ్రీపాదరావు:– జహీరాబాద్‌వారు జవాబు చెబుతారా?

మిస్టర్ స్పీకర్:- హౌసు నుంచి షుగర్ ఎక్స్‌పర్ట్సు పోయాడు. శ్రీ పి. నరసింహా రెడ్డిని సబ్‌స్టిట్యూట్ చేసారు.

శ్రీ పి. నరసింహారెడ్డి (జహీరాబాదు):- జహీరాబాదులోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ మూడవ యూనిట్‌లో చాలా ఎక్కువ క్వాంటిటీ మొలాసిస్ ఉంటుంది. దానిని సక్రమంగా వాడుకొనుటకు అక్కడ ప్రభుత్వం ఒక లిక్కర్ ఇండస్ట్రీని పెట్టాలని మనవిచేస్తున్నాను. ఇక్కడ చక్కెర పరిశ్రమ మినిస్టరుగారు స్టేట్‌మెంటు ఇస్తూ ప్రతి యూనిట్‌కు ఒక లిక్కర్ ఇండస్ట్రీ పెడతామని చెప్పారు. కనుక అక్కడ మొలాసిస్‌ను ఉపయోగించుకొనుటకు అక్కడ ఒక లిక్కర్ ఇండస్ట్రీని స్థాపించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- అది ప్రత్యేకమైన ప్రశ్న.

Mr. Speaker:- He has already told that the molasses is required as first priority for industries. హౌక్కు పోకుండా కాపాడ డానికి ఇచ్చినాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఇప్పుడు ఈ రెండు ఫీడ్ మిక్సింగు ప్లాంట్ల మీద దాదాపు 16 వేల మంది పాల ఉత్పత్తిదార్లు ఆధారపడి ఉన్నారు. మీరు వీరికి ఎస్యూర్డు మొలాసిస్ ఇవ్వకపోతే పాల ఉత్పత్తిదార్లకు కష్టం అవుతుంది. మీ ప్రభుత్వం పాలకు ప్రియారిటీ ఇస్తుందా లేకపోతే సారాకు ఇస్తుందా అనేది మీరు తేల్చు కోవలసిన విషయం.

Mr. Speaker:- He has already told you that molasses is required as a first priority to the industries.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ ఫీడ్ మిక్సింగు ప్లాంట్లుకు వారు కోరితే ఇతర రాష్ట్రాల నుంచి మేము తీసుకొని వచ్చే ప్రయత్నం చేస్తాము అంటున్నారు. అంటే కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి షుగర్ ఫ్యాక్టరీల నుంచి మొలాసిస్‌లో కోత కోస్తారని చెప్పకనే చెబు తున్నారు. సభ్యులు అడిగినట్లుగా మీరు కృష్ణా జిల్లాలో ఉన్నటువంటి షుగర్ ఫ్యాక్టరీల నుంచి విధిగా మొలాసిస్ ఈ ఫీడ్ మిక్సింగు ప్లాంట్లుకు ఇవ్వవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఇస్తేనే మీరు ప్రియారిటీ ఇచ్చినట్లు అవుతుంది. దీనివల్ల 16 వే. మంది పాల ఉత్పత్తిదారులు ఎఫెక్టు అవుతారు కనుక పాలకు కూడా స్కేర్సిటీ ఏర్పడుతుంది. కనుక మీరు ప్రియారిటీ పాలకన్నా సారానే మిన్న అనే స్లోగన్ తీసివేయండి. మీరు పాల కోసం ప్రయత్నం చేయండని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. పద్మనాభం:- గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు నేను ముందే సమాధానం చెప్పాను. మా శాఖవరకు మాస్తే మాకు సారా ఏ ఫస్టు ప్రియారిటీ, పాలు కాదు అధ్యక్షా. అందుచేత ముందు సారాకే ప్రిఫరెన్సు ఇచ్చి తరువాత ఫీడ్ మిక్సింగు ప్లాంట్లుకు ఉన్నంతలో ఎక్కువగా రిలీజు చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ 16 వేలమంది పాల ఉత్పత్తిదారులకు మీరు ఉపాధి కల్పించండి.

(జవాబు లేదు)

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Speaker Sir, the production of molasses in our State has been very erratic; in certain areas where there is so much in surplus, we can cover everything including cattle and in certain other areas there is deficit. If he scientifically establishes molasses storage in this State, there will never be this type of question. Has there been any scientific storage system?

30 శ్రీ ఎం. పద్మనాభం:- ఎగ్జామిన్ చేయిస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- మొలాసిస్ అనేది కృష్ణా జిల్లా రైతాంగం పండించిన చెరకు ద్వారా ఉత్పత్తి అయ్యేది. కృష్ణా జిల్లా రైతులు ఉత్పత్తి చేసిన మొలాసిస్‌ను వారి పశువులకు అడుగుతుంటే ఇవ్వకుండా సారాకు ప్రియారిటీ అనటం దురదృష్టకరం. మొలాసిస్ ఆ స్థానిక రైతాంగానికి, ఏ రైతుల నుంచి వస్తున్నదో వారికి ముందు ఇవ్వ మనే ప్రభుత్వ ధోరణి బాగాలేదు. ఆ ధోరణి మార్చుకుని, స్థానిక రైతాంగానికి ప్రియారిటీ ఇవ్వాలి - అవిధంగా ఆలోచిస్తారా?

శ్రీ ఎం. పద్మనాభం:- ఫస్టు ప్రియారిటీ అరక్కు, తరువాత పాల ఉత్పత్తిదారులకు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- గుడ్లవల్లేరు, బుద్ధవరం ఫీడ్ మిక్సింగ్ ప్లాంటులకు ఎన్ని టన్నుల మొలాసిస్ పడుతుంది? వారికి కృష్ణా జిల్లా నుంచే ఇస్తారా?

శ్రీ ఎం. పద్మనాభం:- బేస్ కోటా నాలుగు వేల టన్నులు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మొలాసిస్‌ను కొంత మంది దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. పునరాలోచించి ఒక నిపుణున్ని పంపి, ఎంత అవసరం ఉందో అంత పంపించండి. దుర్వినియోగం అవకుండా చూడండి.

శ్రీ ఎం. పద్మనాభం:- పరిశీలిస్తాము.

శ్రీ ఎం. ఓంకార్:- హౌసు అరక్ ఎడిక్టు కాకుండా చూడండి.

(నవ్వులు)

Mr. Speaker:- Mr. Omkar, excluding the Chair.

(Laughter)

Sri Ch. Vidyasagara Rao:- (Smiling) Sir, already, Minister is in full intoxication.

(Laughter)

శ్రీ సి. నర్సిరెడ్డి:- ప్రియారిటీ సారాకు ఇస్తామంటే పాలు త్రాగే వారందరు సారా త్రాగాలంటారా? ఫీడ్‌కు ఇవ్వడం అవసరం. ఫీడ్ కాస్టు దినదినానికి పెరిగిపోవడం వల్ల పాల

ఉత్పత్తి రేటు పెరుగుతున్నది. దీనిని తగ్గించడానికి మొలాసిస్ ఫ్రీగా గానీ సబ్సిడీ మీద గానీ ఇస్తారా?

Mr. Speaker:- It is all repeated, Mr. Narsi Reddy.

శ్రీ ఎం. పద్మనాభం:- అవకాశం లేదు.

శ్రీ పి. వెంకటరావు:- ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్సు ప్రయివేటువి కావు, ప్రభుత్వం నడుపుతున్నది. ఫస్ట్ ప్రియారిటీ సారా అని చెప్పారు. ఈ ప్రభుత్వానికి ఫస్ట్ ప్రియారిటీ సారా కాదు. It cannot be the first priority. The first priority must be people's issue. అక్కడి పాల ఉత్పత్తిదారులకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలి. ఆ రెండు యూనిట్స్ వయబుల్‌గా ఉండేట్లు, పబ్లిక్కుకు ఉపయోగపడేట్లు చేయవలసిన అవసరం ఉంది. అందుకు ప్రభుత్వం సహకరించాలి.

Mr. Speaker:- Mr. Venkata Rao, No. That is the policy. First priority is to give molasses to industry. It is a previous policy. What the MInister has said is not a new thing. It may be our desire. But, that is the policy since a long time.

శ్రీ ఎం. పద్మనాభం:- ఆలోచిస్తాము.

శ్రీ ఎం. రత్నబోస్:- 1965లో ఈ ఫ్యాక్టరీలు పెట్టారు పశువుల దాణా తయారు చేసేందుకు. సారాకు ఎక్కువ డబ్బు వస్తుందని పశువుల నోట్లో మట్టి కొట్టవద్దు. మొలాసిస్ కావాలంటే ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చుకోవాలని అన్నారు. ఇక్కడ మొలాసిస్ టన్ను రూ. 250/- ఉంటే, తమిళనాడు నుంచి తెచ్చుకోవాలంటే ట్రాన్స్‌పోర్టేషన్ కలిపి టన్నుకు రూ. 1200-1500 వరకు పడుతుంది. మొత్తం రైతు మీద పడుతుంది. ఒక బ్యాగ్ ఫీడ్ ఇప్పుడు వంద రూపాయలు ఉంది, తమిళనాడు నుంచి తెచ్చుకుని వేస్తే మూడు వందల రూపాయలకు పెరుగుతుంది. పాల రేటు కూడా పెరుగుతుంది. మా జిల్లా నుంచి వచ్చే మొలాసిస్ మా ఫీడ్ ప్లాంట్సుకే ఇవ్వండి. అట్లా కాకపోతే ఒక్క లీటరు పాలు కూడా మీ దగ్గర నుంచి రావు.

మిస్టర్ స్పీకర్:- అట్లా బెదిరింపులు వద్దండి.

## సభా కార్యక్రమము.

Mr. Speaker:- Now the Question and Answers are over. Any mention of the ZeroHour.

شری سید سجاد :- اسپیکر صاحب ہندی کی ایک نصابی کتاب میں ایک سوال کیا گیا ہے کہ کیا مسلمان کتوں سے بھی بدتر ہیں ؟ تفصیل لکھو۔ اس کتاب کے لکھنے والے ہیں منشر دھرما ویر۔ اسکی وجہ سے مسلمانوں کی دل آزاری ہوتی ہے اسکے خلاف سخت سے سخت کارروائی کی جائے۔

مسٹر اسپیکر :- وہ کتاب مجھے بھیجیئے اگر ایسا ہے تو ضرور کارروائی کرینگے ۔

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను మీకు మనవిచేస్తున్నాను - మీరు రాష్ట్ర ప్రజలను దృష్టిలో ఉంచుకొని - మీరు ఒక నిర్ణయం చేయాలి - డైరక్షన్ ఇవ్వాలి ప్రజలకు సంబంధించిన విషయాలు మేము కాదు, మీరు కూడా చూడాలి. ఒకటి ఏప్రిల్ 1990న ప్రభుత్వం ఒక జి.ఓ. వేసింది, మెడికల్ ఎడ్యుకేషన్ గురించింది అది. జి.ఓ. నెం. 238 ప్రకారం కర్నాటకలో కెంపెగౌడ Institute of Medical Sciences లో ఎమ్.బి.బి.ఎస్. సెకండ్ ఇయర్ చదువుతున్న పి. అనువ్రత్‌రెడ్డిని ఉస్మానియా మెడికల్ కాలేజీకి ట్రాన్స్‌ఫర్ చేసి, రెండవ సంవత్సరంలో ఓవర్ అండ్ ఎబవ్ స్పెషల్ సీటు క్రియేట్ చేసి అతన్ని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈ సీటు అతను ఎమ్.బి.బి.ఎస్. పూర్తి చేసే వరకు ఉంటుంది, తరువాత ఉండదు. అతను ఎప్పుడు పూర్తి చేస్తాడో తెలియదు. రఘురామిరెడ్డి, మెంటల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ కుమారుడు అతను - ముఖ్యమంత్రి బంధువు కాబట్టి -

Mr. Speaker:- Please.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I am quoting the G.O. I am not vaguely speaking.

Mr. Speaker:- Please stop at this stage. I have made a policy. If any Member wants to make any allegations against any Member of this House, I require a prior notice under the rules.

Sri Ch. Vidyasagara Rao:- It is a Government Order. I am mentioning the G.O.

Mr. Speaker:- Please hear me. There is one more thing. You try to avoid mentioning the names of those who are not Members of this House unless it is inevitable. You have mentioned two things. As far as the first part is concerned you are very much relevant. But the second part i.e., to say 'whose relative' is concerned it is an allegation on somebody. That should not be mentioned.

Sri Ch. Vidyasagara Rao:- Unless I mention.... మీకు అర్థం కావడానికి మెన్షన్ చేస్తున్నాను - because you will be helpless.

Mr. Speaker:- Please hear me. If you want to mention, I require a prior notice under the rules.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నేను నోటీసు ఇవ్వాలి అంటే - I am a legislator and I am a leader of a party. I am not supposed to give a prior notice. If they commit a mistake it is my duty - it is my bounden duty - to expose and correct the Government.

Mr. Speaker:- Your first part is very much relevant and I will ask the Minister to give a reply to it.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మబ్బు విడిచిన ఎండ చాలా తీక్షణంగా ఉంటుంది. అధ్యక్షా, అలాగే చాలా కాలం తరువాత అధికారంలోకి వచ్చినవారు తొందరబాటుతో ఎన్నో జి.ఓ.లు జారీ చేస్తున్నారు. రోజుకు ఒక జి.ఓ. ఇచ్చి ఒక శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం మీద నమ్మకం కోల్పోయే విధంగా చేస్తున్నారు. అయిదు సంవత్సరాల కోసం ప్రజలు మమ్మల్ని ఎన్నుకొన్నారు – మేము అడగకుండా ఎలా ఉంటాము. దయచేసి మీరు వెంటనే మంత్రితో జవాబు ఇప్పించాలి.

Mr. Speaker:- I am not happy.

Sri Ch. Vidyasagar Rao:- Because it must be thrashed out now. Otherwise.....

Mr. Speaker:- Please. Let us be very simple and very straight. Your first part is very simple and relevant. Confine to that, Answer may come. Let us wait.

Sri Nallapareddi Sreenivasul Reddi:- Mr. Speaker Sir,..

Mr. Speaker:- Regarding first part only you have to answer. Now, the Minister for Health & Medical will reply.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- ఇటువంటి ప్రిసిడెంట్స్ కూడా ఉన్నాయి. 10 మందికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో, వారు హ్యూమానిటేరియన్ గ్రౌండ్స్ మీద యితర రాష్ట్రాల నుంచి యిక్కడకు రావాలని కొంత మంది కోరుకుంటే వారి కుటుంబంలో ఉండే బాధలు, వారి యిబ్బందులు గమనించి అనేక సందర్భాలలో అన్ని ప్రభుత్వాలు, యింతకు ముందు ఉన్న ప్రభుత్వాలు సహాయం చేసి ఉన్నాయి. మా ప్రభుత్వం అందులో ఏదో ఒక అబ్బాయికి సహాయం చేసింది. సి.ఎం. గారికి మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయడం మంచిది కాదని చెబుతున్నాను. దీనిని అంతవరకే వదిలివేస్తున్నాను. ఐతే తొందరగా యిటువంటి ఆర్డరులు యిచ్చినారని అంటే, 10 మందికి సహాయం చేయడానికి యింత తొందరగా యిచ్చినందుకు మమ్ములను అభినందించండి.

(Interruptions)

Mr. Speaker:- No interruptions.

Sri Nallapareddi Sreenivasul Reddi:- No interruptions, please. ఇటువంటి కేసులు యితరత్రా యేమైనా ఉంటే వారిని లిస్టు యిమ్మనండి.

Sri K. Vidyadhara Rao:- Mr. Speaker, Sir.....

Sri Ch. Vidyasagar Rao:- Sir, whether it is the Policy of the Government... ఎంతమంది ఉన్నారో అంతమందికి సహాయం చేయమనండి.

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, please be silent. Mr. Vidyasagar Rao, you brought to the notice of the Minister. He has replied. On that there cannot be any debate.

Sri Ch.Vidyasagar Rao:- Is it the policy of the Government..... ఇప్పుడిది ఒకటే కేసు. ఇంకొక కేసులేదు చరిత్రలో. గతంలో ఒకసారి యిటు వంటి బాపతు కేసే – మన కాంగ్రెసు ప్రభుత్వం బాపతు కేసు – అది శాసనసభలో మెన్షన్ చేసినాను. మీకు తెలుసు.

Mr. Speaker:- Please hear me. During Zero Hour only mention and reply. No debate in this case.

Sri Ch. Vidyasagar Rao:- Mr. Speaker, Sir.....

Mr.Speaker:- Mr. Vidyasagar Rao, you brought to his (The Minister for Medical & Health) notice and he justified the Order. What more you want?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇతరులు అందరికీ అవకాశం యిస్తారా?

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు చెప్పినారు. దీనిమీద డిబేటు వద్దు.

Sri Ch. Vidyasagar Rao:- Sir, you have to take a very serious view. మినిస్టరుగారు యిటువంటి కేసులు యితరత్రా ఉంటే లిస్టు యిమ్మన్నారు. That you have to take into consideration. If it is the policy of the Government, then, I am going to give a list of the people.

Mr. Speaker:- Your mention is accepted by the Government.

Sri Ch. Vidyasagar Rao:- I want an answer from the Government through you, Sir. Whether the Government is accepting to give seats to such people whose students are residing in Karnataka? There are many students in Karnataka.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- నేను ఒక్కొక్క కేసు దాని మెరిట్సును దృష్టిలో పెట్టుకుని ఆలోచించి చేస్తాను.

Sri K. Vidyadhar Rao:- Mr. Speaker, Sir.....

Mr. Speaker:- Please resume your seat.

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ విధంగా ప్రభుత్వం యిష్టానుసారం చేసుకుంటూ పోతే మేము యేమీ అడగలేము. అడగకూడదనే నిబంధన తమరు పెట్టడం న్యాయం కాదు. వారు గైడ్‌లైన్స్, మెరిట్ అన్నారు. ఆ గైడ్‌లైన్స్, మెరిట్ యేమిటో సెలవు యివ్వమనండి. ఆ గైడ్‌లైన్స్, మెరిట్ ప్రకారం మా దగ్గర ఉన్న పిల్లకాయలను రికమెండు చేసి పంపిస్తాము. దయచేసి ఆ పిల్లకాయలకు సీట్స్ యిస్తామని మంత్రిగారిని చెప్పమనండి.

Sri Nallapareddi Sreenivasulu Reddi:- Sir, if you allow their interruptions whenever I stand, then it is difficult for me.

Mr. Speaker:- You also interrupted him. There are interruptions on both sides. Do not make allegations.

Sri Nallapareddi Sreenivasul Reddi:- Sir, basing on the merits of the case, we will take a decision. ఇప్పుడు ప్రతి కేసు దాని పూర్వాపరాలు, దాని అవసరాలు, దాని మెరిట్స్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- మినిస్టరుగారూ.....

(యింటరప్షన్స్)

Nobody hears me. గైడ్‌లైన్స్ ఉన్నాయా? ఉంటే చెప్పండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- జీరో అవర్‌లో ఫైలు అప్పటికప్పుడు తెమ్మంటే ఎట్లా సాధ్యం అవుతుంది?

మిస్టర్ స్పీకర్:- మిమ్ములను కంపెల్ చేయడం లేదు. ఉంటే ఉందని చెప్పండి. లేకపోతే లేదని చెప్పండి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:-ఫైలు చూడనిదే ఎట్లా తెలుస్తుంది? Let them give a notice.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, .....

Mr. Speaker:- No more on that. I do not allow debate on that. Please resume your seat.

Sri K. Vidyadhara Rao:- It is a great fraud on the part of the Government.

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, please resume your seat. Otherwise, I will close the Zero Hour.

Sri K. Vidyadhara Rao:- Mr. Speaker, Sir.....

Mr. Speaker:- No more on that. I already told you. Put off all the mikes. Nothing will go on record. Put off all the mikes. If you misuse the Zero Hour I will cancel the Zero Hour. One mention and one reply and you cannot debate on that. If you agree for that I will continue the Zero Hour. Otherwise, I will not allow the Zero Hour.

Sri K. Vidyadhara Rao:- (Looking at the Treasury Benches) Do not blackmail the people of Andhra Pradesh. మినిస్టరుగారు ఆ గైడ్‌లైన్స్ యేమిటో స్పష్టంగా చెప్పాలని చెప్పండి.

Mr. Speaker:- I cannot compel anybody to give answer. The Minister already told. I cannot compel you. You cannot compel me. His version is correct. Do no waste your energies. Do not shout without the mike. Help me to bring the House to order. I will call one by one. On this issue no more debate. The Minister has suggested. Give a separate notice and he said that he will answer. Leave it there. Let me go to other part of the business. I cannot confine to you alone.

Sri Ch. Vidyasagar Rao:- Sir, I do not also want to confine to this question only. But, I want to know whether the Government is going to provide these opportunities to other students also.

Mr. Speaker:- I am concerned with the rules and my business. I have already mentioned that there cannot be any debate on that. Do not repeat.

Sri Ch. Vidyasagara Rao:- Sir, I would not repeat the issue. Let the Minister give proper reply.

Mr. Speaker:- The Minister has already suggested to you to give a separate notice and that he will answer. Give a separate notice.

Sri Ch. Vidyasagar Rao:- I give a separate notice.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమ ద్వారా విజ్ఞప్తి చేసేదేమిటంటే సెపరేట్ నోటీసు యిమ్మంటున్నారు. ప్రతిభకు కూడా తిలోదికాలు యిచ్చి ఎస్ ఆర్ నో అని చెప్పడానికి, చెప్పను అనే వైఖరి యేమిటి? ఎంట్రన్స్ పరీక్ష ఏదీ లేకుండా ప్రతిభకు తిలోదికాలు యిచ్చి ఆ రకమైన జీ.ఓ. తీసుకువచ్చినారు. అది సరియైన పద్ధతి కాదు. ఇతరులకు ప్రతిభ ఉన్నా లేకపోయినా యిటువంటి అవకాశం యిస్తారా?

Sri Ch. Vidyasagara Rao:- The Maharashtra Governor had to resign on this ground.

Sri K. Vidyadhara Rao:- The Governor and the Chief Minister of Maharashtra had to resign on a similar issue. మీ యిష్టానుసారం చేస్తే రిజైన్ చేయవలసి వస్తుంది.

Mr. Speaker:- Mr. Vidyasagar Rao, your chance is over. Help others. Mr. Vidyadhara Rao, your chance has not come yet. You are depriving others of their opportunities, to raise other matters. Why you are interrupting in other's time? Your chance will come. Please resume your seat.

Sri K. Vidyadhara Rao:- Sir, Sir.....

Mr. Speaker:- If you do not maintain order I will not lose anything. I have started from here. Your chance will come. Why you advance your chance?

(Sri K. Vidyadhara Rao and Sri N. Chandrababu Naidu started speaking)

Mr. Speaker:- You have no business to interfere. If your chance come, you please rise. I advise you to resume your seats. When your chance comes you speak. Otherwise, I will close the Zero HOur and go to the next business.

Sri K. Vidyadhara Rao:- Mr. Speaker, Sir.....

Mr. Speaker:- I have not called you. When your chance comes. There is another party. You are unnecessarily interfering in between.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇది అన్యాయం. మా ఆందోళన మాదాలి. దీనికి జవాబు ఎవరు యిస్తారు? తమరు డైరెక్షన్ యివ్వండి.

Mr. Speaker:- I cannot compel anybody. Your chance is over. మీరు దయచేసి కూర్చోండి. వారు సమాధానం చెబుతారు.

శ్రీ ఎం. రఘుమారెడ్డి:- గైడ్‌లైన్స్ ఉంటే యిమ్మనండి.

Mr. Speaker:- Mr. Raghuma Reddy, your chance has not come. Your party's time has not come. You are wasting time. I will close the Zero Hour. You are not co-operating.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, అధ్యక్షా,.....

(ఇంటరప్షన్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారూ, నేను జీరో అవర్ కేన్సిల్ చేస్తాను. మీ ముందు వారు ఎంత చెప్పినా వినడం లేదు. రెండు పార్టీలు అయిన తర్వాత వారికి ఛాన్సు వస్తుంది. మినిస్టరుగారూ, వెంకటేశ్వరరావు అడిగింది యిష్టం ఉంటే చెప్పండి.

Sri Nallapareddi Srinivasul Reddi:- Sir, let us not convert Zero Hour into a debate. That is my submission. వెంకటేశ్వరరావుగారు చెప్పింది యేమిటంటే క్రొత్తగా అడ్మిట్ చేసుకున్నామని చెబుతున్నారు. బహుశ నేను ఫైలు చూడనిదే ఏమీ చెప్పలేను. గుర్తు పెట్టుకోవడం కష్టం. I am receiving hundreds of files every day and disposing off hundreds of files every day. ఆ విషయంలో ఉండేది ఏమిటని అప్పటికప్పుడు అడిగితే యీ జీరో అవర్‌లో చెప్పడం కష్టం. కాని విద్యాసాగరరావుగారు యితర గౌరవసభ్యులు చెప్పినది వాస్తవం కాదు. ఇది Transfer of a student.... విషయం.

Mr. Speaker:- Mr. Srinivasulu Reddy, Vidyasagara Rao's chance is over and you need not answer him. You have to reply only Sri B. Venkateswara Rao.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- వారు అడిగింది, వీరు అడిగింది తేడా ఉంది. మీరు అంత రెస్ట్రిక్షన్సు పెడితే నేను జవాబు చెప్పలేను. నేను కూర్చోవలసి వస్తుంది. వారు అడిగింది ట్రాన్స్‌ఫర్ విషయం. వీరు అడిగింది అడ్మిషన్ విషయం.

Mr. Speaker:- Please change your attitude towards the Chair. Vidyasagara Rao's chance is over. Answer Venkateswara Rao.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- విద్యాసాగర్‌రావుగారు ట్రాన్స్‌ఫర్ విషయం చెప్పినారు. వారు క్రొత్త అడ్మిసన్ అంటున్నారు. It is not an admission. It is a transfer from one college to another creating a new seat. వెంకటేశ్వరరావుగారు చెప్పినది మొదటి పార్టు వదిలివేసి రెండవ పార్టు తీసుకుంటే అసంపూర్తిగా ఉంటుంది. నేను యిరుకులో పడతాను. నేను సంపూర్ణంగా చెప్పాలంటే, It is a transfer from one college to the other college. రెండవ వారు క్రొత్త అడ్మిషన్ అనుకుంటున్నారు. అది కాదు. వారు నోటీసు యిస్తే నేను క్షుణ్ణంగా ఆన్సరు చేస్తాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా,.....

మిస్టర్ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారు మీరు నోటీసు యివ్వండి. దీనికి సమాధానం చెబుతారు. దీనికి వారి దగ్గర ఫోగట్టు లేదు అన్నారు. కనుక మీరు నోటీసు యివ్వండి.

(Interruptions)

Sri Mohd. Amanullah Khan (Chandrayanagutta):- Mr. Speaker, Sir, there is a procedure for giving admission in the Medical Colleges.

مسٹر اسپیکر:۔ آپ بیٹھ جائیے مسٹر امان اللہ خان صاحب۔

Sri Mohd. Amanullah Khan:- Sir, just one clarification. There is a procedure in the Andhra Pradesh State for giving admissions in the professional courses.

مسٹر اسپیکر:۔ مسٹر امان اللہ خان صاحب آپ بیٹھ جائیے۔ آپ میری بات سنیئے۔ آپ ایک نوٹس دیجئے۔ منسٹر صاحب تفصیلی جواب دینگے۔ اب آپ کچھ بھی پوچھینگے تو بھی وہ جواب دینے کیلئے تیار نہیں ہیں۔

Sri Mohd. Amanullah Khan:- Sir, without EAMCET (Engineering, Agricultural & Medical Combined Entrance Test) how he got admission? Whether it is a transfer or fresh admission? Without EAMCET he cannot be eligible.

శ్రీ సి. నర్సిరెడ్డి:- గత సంవత్సరము మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక ఇంజనీరింగు డిగ్రీ కళాశాల స్థాపించడానికి గవర్నమెంటు నిర్ణయం తీసుకున్నది. కలెక్టరుగారు రిపోర్టు పంపించారు. కాని దానిని యింత వరకు స్థాపించలేదు. ఎప్పుడు ప్రారంభిస్తారు.

శ్రీ కె. ఈశ్వరకుమార్:- ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ సి. నర్సిరెడ్డి:- అంతా అయిపోయింది. కలెక్టరు రిపోర్టు పంపించారు. బిల్డింగు స్థలము కూడా ఉంది. వచ్చే ఎకడమిక్ ఇయర్‌లో ప్రారంభిస్తే లాభము కలుగుతుంది.

శ్రీ కె. ఈశ్వరకుమార్:- ఏ ఇంజనీరింగు కళాశాల అయినా, పాలిటెక్నిక్ కళాశాల అయినా డైరెక్టుగా గవర్నమెంటు స్థాపించడానికి పవర్సు లేవు. వచ్చిన ప్రపోజల్సు ఎ.ఐ.సి.డి.కి డైరక్టు చేయడం అన్నది జరుగుతున్నది. No State Government can open a new Polytechnic. After the approval of AICD, it will be done.

శ్రీ సి. నర్సిరెడ్డి:- యిది క్రొత్త రిప్రజెంటేషను కాదు. గత ప్రభుత్వం నిర్ణయం చేసినది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- యిది హెల్త్‌కు సంబంధించినది. డాక్టర్లు, లాబ్ టెక్నిషియన్స్, ఎక్సరే టెక్నిషియన్సు నర్సింగు ఆర్డర్లీ, వార్డు స్టాఫ్ 100 పోస్టుల స్పెషాలిటీస్ వేకెన్సీస్ ఉన్నాయి. ఆస్పత్రులు రన్ కావడం లేదు. ఈ పరిస్థితులలో జి.ఓ. నెంబరు 763 విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. మొత్తం 20,000 పోస్టులు దాకా వేకెన్సీలు ఉన్నాయి. ఈ వేకెన్సీలు పూర్తి చేయడానికి మంత్రిగారు ఏమి ప్రయత్నం చేస్తున్నారో చెప్పండి. వెంటనే వేకెన్సీలు ఫిలప్ చేస్తారా? తరువాత 24, 25వ తేదీలలో టోకెన్ స్ట్రైకు చేస్తున్నారు. దీని గురించి మంత్రిగారు తప్పనిసరిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- ఆస్పత్రులకు సంబంధించి ఎన్నో వేకెన్సీలు ఉన్నాయి. ఆల్ కేటగిరీస్ వేకెన్సీస్ ఉన్నాయి. అవన్నీ ఫిలప్ చేయడానికి రెండు మూడు మీటింగులు నా ఛాంబరులో పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రయత్నం చేశాను. సివిల్ సర్జన్సు, డెప్యూటీ సివిల్ సర్జన్సు ఖాళీలు ఉన్నాయి. అసిస్టెంటు సివిల్ సర్జన్సు గురించి 800 మంది పానెల్ ఉంటే 400 మందికి యివ్వడం జరిగింది. సివిల్ సర్జన్స్, డెప్యూటీ సివిల్ సర్జన్సు ప్రమోషన్సు గురించి డి.పి.సి. మీట్ కావాలని చెప్పడం జరిగింది. మిగతా లాబ్ టెక్నీషియన్సు వగైరా పోస్టులను ఫిలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మీటింగు ఎప్పుడు ఏర్పాటు చేస్తారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, దాదాపు 80 కోట్ల రూపాయల కుంభకోణంలో మునిగి తేలుతుందని ఆరోపణ చెప్పక తప్పదు. రెవిన్యూ మినిస్టరుగారు మొన్న సమాధానం చెబుతూ మేము సుప్రీం కోర్టు విషయంలో కాంపర్‌మైజ్ అయ్యేది లేదు. విత్‌డ్రా చేసుకునే ప్రసక్తి లేదని చెప్పారు.....

మిస్టర్ స్పీకర్:- యిది ఏ డిపార్టుమెంటుకు చెందినది.

శ్రీ కె. విద్యాధరరావు:- చీఫ్ మినిస్టరుకు సంబంధించినది - హౌసింగు అండ్ మార్కెటింగు డిపార్టుమెంటుకు సంబంధించినది.

మిస్టర్ స్పీకర్:- హౌసింగు అండ్ మార్కెటింగు మినిస్టర్సు లేరు. రెవిన్యూ మినిస్టరుగారు ఉన్నారు - నోట్ చేసుకుంటారు.

శ్రీ కె. విద్యాధరరావు:- రెవిన్యూ మినిస్టరుకు సంబంధించినది.

Mr. Speaker:- He will take not of it.

Sri K. Vidyadhara Rao:- There is a specific case. మహబూబ్ మేన్షన్స్ స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వము నిజాం దగ్గర సేకరించి వీకరు సెక్షనుకు హౌసింగు గురించి నిర్ణయించితే అది మార్కెటింగు కమిటీ ద్వారా గత ప్రభుత్వము 1978 సంవత్సరములో కోట్లాది రూపాయలు చేతులు మారాయి. అప్పటి ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డిగారు కోట్ల రూపాయలు హరించారు, స్వాహా చేశారు.

Mr. Speaker:- I have already told you that if any member wants to raise......

శ్రీ కె. విద్యాధరరావు:- మంత్రిగారు స్టేటుమెంటు ఒకటి వస్తూ ఉంటే - కేబినెట్‌లో రిజల్యూషను యింకొక విధంగా వస్తుంది - పేపరులో వచ్చింది.

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, you are a Senior Member. డబ్బు, చేతులుమారింది అనే పదములు వాడకూడదు. How do you prove?

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రభుత్వము యొక్క విధానాల నిర్ణయం.

Mr. Speaker:- That is assumption.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యంగా రెవిన్యూ శాఖామాత్యులు ఒక సందర్భంలో మాట్లాడుతూ కాంప్రమైజ్ కామని చెప్పడం జరిగింది. కాని 16వ తేదీన కేబినెట్ కాంప్రమైజ్‌కు ఆమోదించింది. ఆమోదము పొంది అంగీకారం సుప్రీంకోర్టుకు తెలియచేసినట్లుగా ఈనాడు తెలియచేస్తున్నారు. శంకరయ్య అండ్ కో - శంకరయ్య యితర వ్యక్తులు దయానంద నాయకత్వాన బ్రదర్స్ సుప్రీంకోర్టులో అపీల్ చేయడం జరిగింది. మహబూబు మాన్షన్స్ విషయంలో ప్రభుత్వం ఏదైతే నిర్ణయం తీసుకుందో కొట్లు అమ్మేయాలని నిర్ణయం తీసుకుందో అది కాదని చెప్పి గత ప్రభుత్వము కూడా సిటిజన్ ఫోరం తరఫున హౌసింగు, మార్కెటింగు తరఫున ప్రభుత్వము థర్డ్ పార్టీగా సుప్రీం కోర్టులో దావా వేయడం జరిగింది. కంటెస్టు జరుగుతున్నది. ఈ సందర్భంగా ప్రభుత్వ నాయకత్వంలో శంకరయ్యగారు ఒక ప్రక్కన - అదే విధముగా సిటిజన్ ఫోరమ్, మార్కెటింగు, హౌసింగు బోర్డు కాంప్రమైజ్‌కు వచ్చినట్లుగా - ఆ కాంప్రమైజ్ మేరకు సుప్రీంకోర్టు కూడా నిర్ణయించినట్లు పేపరు ద్వారా తెలియ వచ్చింది. ఈ కాంప్రమైజ్‌ను కేబినెట్ ఆమోదించింది. కేబినెట్ ఆమోదించింది అంటే - ప్రభుత్వం తరఫున - హౌసింగు బోర్డు, మార్కెటింగు కమిటీ తరఫున - శంకరయ్య తన బ్రదర్స్‌కు అమ్ముడుపోవడానికి సిద్ధము అయినది.

Mr. Speaker:- You tell me, if you are interested in the subject, can't you mention the subject without going into controvercies? దయచేసి ఎవరిమైన మీ ఆరోపణలు చేసేటప్పుడు లంచము పదజాలము వచ్చినప్పుడు నాకు ప్రియర్ నోటీసు యివ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- 100 కోట్ల రూపాయల కుంభకోణంలో నలభై రెండు ఎకరాల యిండ్ల స్థలము.....

Mr. Speaker:- I have been advising you, don't go beyond the scope. You have mentioned the subject. Conclude it. I have to run this House. Do not create any problem for me. మొత్తం జీరో అవర్ అర్ధగంట. 9 పార్టీలకు విభజించాలి. ఒక్కొక్క పార్టీకి అయిదు నిముషాలు. అంత కన్నా యివ్వడానికి వీలులేదు. అయిదు నిముషాలలో ప్రశ్న అన్సరు అయిపోవాలి. మీరు సారాంశము చెప్పండి.

Sri K. Vidyadhara Rao:- I am coming Sir. మహబూబు మేన్షన్‌కు సంబంధించి 42 ఎకరాల 50 సెంట్లు స్థలము. అది హౌసింగు బోర్డు వీకరు సెక్షన్స్‌కు కట్టించే హౌసింగు కాలనీ గురించి. హౌసింగు బోర్డు దగ్గర నుంచి మార్కెట్ కమిటీ తీసుకుని మార్కెట్ వ్యాపారస్తులకు కట్టించి అద్దెకు యివ్వాలనే నిర్ణయమును గత ప్రభుత్వ కాలములో చీఫ్ మినిస్టరు చెన్నారెడ్డిగారి టైములో కొన్ని కోట్ల రూపాయలు విలువ చేసే దీనిని రియల్ ఎస్టేట్ క్రింద కొంతమంది వ్యక్తులకు - వారి ఇంటరెస్టెడ్ పార్టీస్‌కు దయానంద నాయకత్వములో అమ్మేయడం జరిగింది. ఆ అమ్మేసినప్పుడు కొన్ని కోట్ల రూపాయలు మోసము జరిగింది. ఈ మోసము గురించి అప్పట్లో కౌన్సిల్‌లోను, అసెంబ్లీలోను చర్చకు వచ్చింది....

మిస్టర్ స్పీకర్:- యిది జీరో అవర్ కాని మీరు లిమిటేషను దాటిపోతున్నారు. సబ్జక్టు మెన్షను చేయండి. I am not going to allow you to tell the history and the background for one hour. Already Zero Hour is over. It is the grace time. If you want to conclude, put one.

Sri K. Vidyadhara Rao:- When the House is in Session, they cannot take a policy decision or a compromise without informing us. ఎందుకు జరిగిందో అది చెప్పవలసిందిగా కోరుతున్నాను. హౌసింగ్ సొసైటీ క్రింద వుండాలనియా? ఏ పాలసీ క్రింద ఈ ప్రభుత్వము కాంప్రమైజ్ అయింది? కోర్టులో కాంప్రమైజ్ అయినట్లుగా తెలుస్తున్నది. ఏమిటా కాంప్రమైజ్?

Sri D.K. Samarasimha Reddy:- This matter pertains to a matter pending in the Supreme Court wherein so many files, so many orders of the Supreme Court have been involved. Right now, the moment the question is brought in Zero Hour, without looking into all those papers, I cannot give an answer. But, I can assure the Member that I will look into it.

శ్రీ కె. విద్యాధరరావు:- క్యాబినెట్ కాంప్రమైజ్ అయినట్లుగా వుంది. ఆ కాంప్రమైజ్ కండిషన్ ఏమి? చిత్తశుద్ధి వుంటే తెలపండి. చెన్నారెడ్డిగారు, రెవిన్యూ మినిస్టరుగారు కోట్లాది రూపాయలకు కుమ్మక్కయి ఇన్వాల్వ్ అయ్యారు.

Mr. Speaker:- No more on that. There cannot be a debate.

(At this stage Sarvasri K. Vidyadhara Rao, N. Chandrababu Naidu, M. Raghuma Reddy and B. Gopalakrishna Reddy stood up and started speaking simultaneously)

Mr. Speaker:- It will not go on record. All of you sit down. The principle that is applied to Mr. Vidyasagar Rao is applicable to you also. This is not the way.

(Interruption)

This is not the way. There is a procedure for such things.

(Interruptions)

It will not go on record. Nothing will go on record.

(Many Members from the TDP stood up and speaking)

(Sarvasri K. Vidyadhara Rao and N. Chandrababu Naidu continued speaking)

Mr. Speaker:- I am requesting all of you to resume your seats. Those who are standing in this House, I am requesting all of them to resume their seats (When Sarvasri B. Venkateswara Rao, N. Raghava Reddy, C. Vittal Reddy and D. China Mallaiah also stood up) besides the other TDP Hon. Members). Mallaiah also stood up besides the other TDP Hon. Members). Nothing will go on record.

(Interruption from the TDP Hon. Members)

Mr. Speaker:- Nothing will go on record. Please resume your seats. Nothing will go on record. Please resume your seats. I will cancel the Zero Hour and I will go to the other business.

(Interruption from the Hon. Members of TDP)

Mr. Speaker:- I am now allowing anybody. This is clear indiscipline. Please resume your seats. If you don't want other business...... Unless all of you sit, I won't give permission to anybody.

Sri A. Madhava Reddy:- Mr. Speaker, Sir.....

Mr. Speaker:- Mr. Madhava Reddy, please resume your seat. (Pointing out to all the Members stood up) Resume your seats. Yes, anybody from C.P.M.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈ విషయంలో అనేక, అనేక కేసులు వున్నాయి. సాధ్యము కాదని మంత్రిగారు అన్నారు. ఇది పది సంవత్సరాల నుండి పెండింగుగా వున్నటు వంటి సమస్య. ఇది చాలా సీరియస్ ప్రాబ్లం. అక్కడ మార్కెట్ కమిటీకి ఇవ్వాలా, ప్రయివేటు ట్రేడర్స్‌కు ఇవ్వాలా, లేక హౌసింగుకు ఇవ్వాలా అనే దానిపై చర్చ జరిగి గత ప్రభుత్వము ఒక నిర్ణయం తీసుకొంది. ఇవాళ ఆందోళన జరిగే విధంగా, ప్రయివేటు ట్రేడర్సుకు ఇచ్చే విధంగా, సుప్రీంకోర్టుతో ఈ ప్రభుత్వము రాజీ పడేటట్లుగా వుందని తెలుస్తున్నది. కోట్ల రూపాయలకు సంబంధించిన ఇష్యూ ఇది. ప్రభుత్వము పైన ప్రజలలో అనుమానము రాకుండా వుండాలంటే దీనిపైన చర్చకు అవకాశం ఇవ్వాలి. ప్రభుత్వ పక్షంగాని, ప్రతిపక్షం గాని, - ఇది చాలా ఆందోళన కలిగించే విషయం కావడంవల్ల, తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమంటే తమరు నిర్ణయం తీసుకోవాలి. శాసనసభ వ్యవహారాల మంత్రిగారు చొరవ తీసుకొని......

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఏదయినా స్టేట్మెంట్ అడగాలి గానీ, చర్చకు ఏమీ అవకాశ ముంటుంది? విద్యాధరరావుగారు, చంద్రబాబునాయుడుగారు మీరిద్దరూ కూర్చోండి. Sri Venkateswara Rao has said something. Let us hear from the Minister.

Sri D.K. Samarasimha Reddy:- There is a method evolved in the rules that regulate the business of this House. All the Members are aware of these rules. Let them recourse to the rules, we are prepared to answer. Other than that, I have nothing to add or nothing to delete.

మిస్టర్ స్పీకర్:- ఏదయినా దానికి సంబంధించిన సూ్య మోటోగా స్టేట్మెంట్ ఇస్తారా?

Sri D.K. Samarasimha Reddy:- We will examine Sir.

Mr. Speaker:- There ends the matter.

(Interruption)

I sought the advice from Mr. Venkateswara Rao. He has advised. If any advise you are going to give, I will permit you.

---

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, గౌరవమంత్రిగారు దేనికైనా ఒక మెథడ్ అనేది వుంటుందని అన్నారు. అందుకు మేము సిద్ధంగా వున్నాము. రూల్సు వున్నాయి. నాకు తెలుసు, మంత్రిగారికి తెలుసు, అందరికి తెలుసు. రూల్సును అధిగమించి స్టేట్మెంట్ ఇమ్మని అడగడం లేదు. గత ప్రభుత్వము అనేకసారులు అపోజిషన్ వారితో మీటింగు పెట్టారు. అందరికి తెలుసు. దాని విషయంలో స్టేట్మెంట్ ఇమ్మని అడుగుతున్నాము.

Mr. Speaker:- He said he will consider.

Sri Ch. Vidyasagar Rao:- You have to exercise your discretion Sir, by setting aside all the rules.

Mr. Speaker:- Mr. Vidyasagar Rao, I am very clear in my mind about the rule position. I am not competent.

శ్రీ ని. నర్సిరెడ్డి:- మంత్రిగారు ఏమి చెప్పారంటే, రూల్సు ప్రకారం లేవనెత్తండని అన్నారు. ఆ ప్రకారం మాట్లాడడానికి మాకేమీ అభ్యంతరం లేదు. ఒక విషయం మాత్రం ఇక్కడ గమనించాలి. ఇటువంటి అభాండాలు వారిప్పైన (ప్రభుత్వం పైన) చెబితే, దాన్పై చర్చకు అవకాశం లేకుండా పోతే, ప్రభుత్వము అభాసుపాలు అవడానికి వీలుంది. ప్రభుత్వము ఇండివిడ్యుల్కి జవాబుదారి అవుతుంది. కనుక ఈ విషయంలో ప్రభుత్వము

స్పందించి రావలెను. అందుకు ప్రభుత్వము స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా వుండాలని, అనుమానాలకు ప్రభుత్వము తావు ఇవ్వవద్దని సలహా ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– స్టేట్‌మెంట్ ఇస్తారా అంటే మంత్రిగారు యోచిస్తున్నామని అన్నారు. అంతటితో వదిలితే మంచిది. The ball is in your court; give some notice.

శ్రీ సి. నర్సిరెడ్డి:– ఇలాంటి విషయాలలో అనుమానాలు వస్తే, ఆ అనుమానాలను నివృత్తి చేసుకోవడం ప్రభుత్వము యొక్క బాధ్యత కాదా?

శ్రీ ఎం. ఓంకార్:– ఈ విషయంలో నా సూచన ఏమిటంటే, మిత్రులకు కూడ నేను 11. ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడు సభ దృష్టికి, ప్రజల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఉ. అయితే దీనిపై చర్చ కోసము మీరు అన్నట్లుగానే మేము నోటీసు ఇస్తాము. దయచేసి రేపే అది చర్చకు వచ్చేట్లు చూడండి అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:– ఇది రాష్ట్రంలో చాల తీవ్రమైనటువంటి సమస్యగా పరిగణించబడుతూ ఉంది. ఇప్పుడు ఇమ్మీడియట్‌గా వారు ప్రకటన చేయకపోయినా తరువాత దీనికి ఒక గంట, రెండు గంటల డిస్కషన్ అనుమతి ఇవ్వాలి. ఇప్పుడు మేము హాస్టీగా వారిని స్టేటుమెంటు ఇవ్వమని కోరడం వారు హాస్టీగా స్టేటుమెంటు చేసినా బాగుండదు. దీని మీద స్టేటుమెంటు రాకుండా వారు చేసినట్లయితే ప్రభుత్వము బ్లేమ్ అవుతుంది. కారణం ఏమిటంటే ఇది చాల పెద్ద ఆస్తి. దాదాపు 100 కోట్ల రూపాయల విలువగల ఆస్తి. సుప్రీమ్ కోర్టులో ఉన్నమాట వాస్తవమే. ఇదంతా పత్రికలలో వచ్చింది. ఆ విషయాన్నే ఇప్పుడు వారంతా చెప్పడం జరిగింది. దీనికి టూ అవర్సు డిస్కషన్‌కి ఇవ్వండి. గవర్నమెంటు నిర్దోషిగా ప్రజల ముందుకు రావడం అవసరం.

శ్రీ ఎన్. యతిరాజారావు:– ఇది నేను హౌసింగు మినిస్టరుగా ఉన్నప్పుడు ఈ క్వశ్చను విఠల్‌రెడ్డిగారు ఈ ప్రక్క నుంచి వేశారు. అందువల్ల నేను చూశాను. డిప్యూటీ లీడరుగారు చెప్పినట్లు దీనిపైన స్టేటుమెంటే కాకుండా 2 గంటల చర్చకు కూడ అవకాశం ఇవ్వండి. అప్పుడు ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుగారు ప్రతిపక్ష నాయకులు దీనిని గురించి తెగ్గేటరుగా చర్చించడం జరిగింది. అందుచేత తమరు సహృదయంతో సహకరించి చర్చకు అవకాశం ఇచ్చి ప్రభుత్వం వారిని వారిపై వచ్చిన ఆరోపణలను పోగొట్టుకోమనండి. దీనిమీద డిస్కషన్‌కి ఛాన్సు ఇవ్వండి.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):– అధ్యక్షా, జీరో అవరు అనవసరంగా దుర్వినియోగం అవుతోంది. ఎక్కువ సీరియస్ విషయాలు అత్యంత ప్రమాదకరమైనవి, ప్రాణాపాయము కలుగుతున్న విషయాలని జీరో అవరులో లేవనెత్తి వాటి పరిష్కార మార్గాలు కనుక్కోవడానికే ఈ జీరో అవరుని వాడుకోవాలి. ఇప్పుడు ఈ సమస్యను చాల ప్రధానమైనది కాబట్టి దీనిని రెయిజు చేయవలసిన బాధ్యత ఉన్నది. దీనిని ఎంతో బాధ్యతతో చర్చ జరపవలసిన అవసరం ఇరువైపుల ఉన్నది కాని ఈ జీరో అవరును ఇట్లా దుర్వినియోగం చేస్తూ టైము వృధా చేయడం బాగాలేదు. ఈ జీరో అవరుని అటు తెలుగుదేశం వైపు నుంచి గాని ఇటు కాంగ్రెసు వైపు నుంచి గాని చాల దుర్వినియోగం చేస్తున్నారు. దీనిని దుర్వినియోగం చేస్తూ పత్రికలలో రావడానికి, టి.వి.లలో రావడానికి దీనిని వాడుకుంటున్నారు.

ఈ సమస్యపైన ఒక గంట చర్చకు గాని రెండు గంటల చర్చకు గాని అవకాశం తీసుకోవచ్చును. అటువంటి అవకాశం తీసుకోకుండా జీరో అవరుని మాత్రం ఈ విధంగా దుర్వినియోగం చేయడం మంచిది కాదు.

Mr. Speaker:- Anything in addition to that?

Sri D.K. Samarasimha Reddy:- I have nothing to add or to delete.

(Interruptions)

(Sri K. Vidyadhara Rao, Sri A. Madhava Reddy, Sri N. Chandrababu Naidu, Sri B. Gopalakrishna Reddy rose to speak)

Mr. Speaker:- Unless I call you, why do you go on talking. I will not allow you to speak. I have not called you. Please resume your seats.

(Interruptions)

Please leave it there.

Sri D.K. Samarasimha Reddy:- Sir, May I make a suggestion?

Sri K. Vidyadhara Rao:- Sir, he said that there is nothing to add or to delete.

Sri D.K. Samarasimha Reddy:- Sir, probably, they did not understand what I said. I would like to clarify what I said. At the outset, I have abundantly made it clear that it is a matter pertains to a serious issue which has been pending in the Supreme Court and number of orders have also been passed in this. So, off hand, I cannot say anything now.

(Interruptions)

Sir, if they do not have any patience, what can I do?

Sri K. Vidyadhara Rao:- Sir, Sir.....

Mr. Speaker:- Mr. Vidyadhara Rao, I have permitted the Minister to speak. Unless he completes, you cannot say anything. This is not the way. Please keep quiet. Unless I call

you, do not speak and don't create a problem. There are many items on the Agenda and we cannot carryout the business, Please help me.

Sri D.K. Samarasimha Reddy:- Sir, as I have submitted earlier, I have made it very clear.

(Interruptions)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను సబ్‌మిట్ చేసినట్లుగా, అధ్యక్షా, నేను గారితో మనవిచేసేది వినయంగా ఏమిటంటే మనకు ఒక రూల్సు బుక్ ఉంది. ఆ బుక్‌లో మనకు ఇటువంటి దానికి అనేక రిఫరెన్స్ ఉన్నాయి అని నేను జవాబు చెప్పాను.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- You must have some patience. You must tolerate. మీరు మధ్యలో ప్రతి సెంటెన్సుకి లేచినారు అంటే అది సాంప్రదాయం కాదు. హౌసుకి మంచిది కాదు. మీరు ఏదైనా స్టేటుమెంటు చేస్తారా అని వారిని పరిశీలిస్తాము అని వారన్నారు.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:- వారు అర్థము చేసుకోలేదు. Probably they did not understand what I said. They must read with conjunction but not in a piece-meal.

Mr. Speaker:- My appeal to the Floor Leaders is that if you give a proper notice, I will consider it.

Sri K. Vidyadhara Rao:- Sir,.....

Mr. Speaker:- My appeal to all the Floor Leaders is, give proper notice, I will consider. As a Floor Leader, if you want to speak, I will call you. నేను మళ్లీ చెబుతున్నాను చూడండి. రెవెన్యూశాఖామాత్యులు చెప్పినది మీరు విన్నారు. ఒక నోటీసు ఇస్తే కన్సిడర్ చేస్తాము. ఇది ఇప్పటికి అవి మీరు నోటీసు ఇస్తే కన్సిడర్ చేస్తాము. విద్యాసాగరరావుగారు మీరు ఏమంటారు చెప్పండి. Whether you are accepting the suggestion or not?

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు ఒకే ఒక విషయం మీద క్లారిఫికేషన్ కావాలి. 11.20 అదేమంటే.....

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- I will see. ఇపుడు రెవిన్యూ మినిస్టరుగారి సజెషన్ ప్రకారంగా సర్కైన భోగట్టా కొరకు, డిస్కషన్ కొరకు నోటీసు యిస్తే వారు చెప్పగలుగుతామని అన్నారు కాబట్టి మీరు సర్కైన విధంగా నోటీసు యిస్తే దానిని కన్సిడర్ చేస్తాను.

Sri K. Vidyadhara Rao:- Today at 8-00 a.m. నేను నోటీసు యిచ్చాను.

Mr. Speaker:- I will not hear anything unless a straight answer comes.

(Interruptions)

I have already told you that I will consider it. మీరు ఉదయం నోటీసు యిచ్చారని అంటున్నారు. కాని నేను ఆ నోటీసు యింకా చదవలేదు. Are you prepared to accept it?

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఒకే ఒక క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను.

Mr. Speaker:- I won't allow anything.

Sri K. Vidyadhara Rao:- I will not be dictated. I would like to express my views. I will not be dictated like this.

Mr. Speaker:- I have not permitted you. నేను పర్మిషన్ యివ్వకుండా యిక్కడ సభ్యులు ఎవరైనా మాట్లాడితే, It will not go on record.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మీరు చెప్పిన ప్రకారంగా మేము నోటీసు యిస్తాము. దానిని మీరు కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker:- I will consider.

శ్రీ సి. నర్సిరెడ్డి:- తమరు నోటీసు యిస్తే కన్సిడర్ చేస్తామంటున్నారు. మంత్రిగారు కూడా దానికి ఒప్పుకుంటే, మేము నోటీసుయిస్తాము. దానిని తమరు కన్సిడర్ చేయండి.

Mr. Speaker:- The Minister himself has suggested this. You give a notice, I will consider.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షులవారు యిక్కడ అందరమూ కలిసి నోటీసు యిస్తే దానిని కన్సిడర్ చేస్తామంటున్నారు కాబట్టి యీ సబ్జెక్టును యింతటితో ముగించి ఎజెండాలోని నెక్స్టు సబ్జెక్టు తీసుకుంటే బాగుంటుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఒక విషయం మీద క్లారిఫికేషన్ అడగదలచుకున్నాను.

మిస్టర్ స్పీకర్:- దయచేసి యీ చర్చను యింతటితో ఆపితే బాగుంటుంది. మినిస్టరుగారు దీనిమీద రిప్లయి యివ్వడానికి కూడా ఒప్పుకున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- నేను ఒక విషయం మీద క్లారిఫికేషన్ అడగదలచుకుంటే తమరు ఎందుకు నాకు పర్మిషన్ యివ్వడంలేదు.

మిస్టర్ స్పీకర్:- విద్యాధరరావుగారు మీరు యీ విధంగా సభను.....

శ్రీ కె. విద్యాధరరావు:- నేను యిదివరకే యీ విషయంలో ఉదయం 8-00 గంటలకు నోటీసు యిచ్చాను.

Mr. Speaker:- If you have already given a notice, you need not give additionally. I will pass orders on that. Let us continue the Zero Hour.

శ్రీ కె. విద్యాసాగరరావు:- తమరు మేము యిచ్చిన నోటీసును కన్సిడర్ చేస్తామని అంటున్నారు కాబట్టి మేము నోటీసు యిస్తున్నాము. దయచేసి దానిని టాప్ ప్రియారిటీ క్రింద తీసుకొని కన్సిడర్ చేయండి.

Mr. Speaker:- You cannot compel me. I have already consulted the Floor Leaders.

Sri K. Vidyadhara Rao:- Sir, నేను ఒక విషయం మీద తప్పకుండా క్లారిఫికేషన్ మంత్రిగారిని అడగాలని నోటీసు యిదివరకే నేను యిచ్చి ఉన్నాను. కాబట్టి నాకు పర్మిషన్ యివ్వండి.

(Interruptions)

Mr. Speaker:- You are non-cooperating.

(Interruptions)

You are completely non-cooperating with the Chair.

శ్రీ కె. విద్యాధరరావు:- నాకు ఒకసారి మాట్లాడడానికి పర్మిషన్ యివ్వండి. మంత్రిగారు యీ విషయంలో యీ సభలో ప్రామిస్ చేశారు. All the promises have thrown to winds.

Mr. Speaker:- When I consulted the Floor Leaders to extend their cooperation in running the business smoothly, it means that their party men also should give cooperation. You have given notice. All your people expressed that it should be posted very urgently. I told that I will consider it. Do not throw challenge. Your Members have agreed to it. Therefore, let us take up the next business.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇపుడు మేము కొన్ని ముఖ్యవిషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకున్నాను.

Mr. Speaker:- For the information of the Members. I am coming to my Chambers very early only to do this job. Sometimes, we are rescheduling the business. ఇపుడు చంద్రబాబునాయుడు గారూ, యితర సభ్యులూ యీ విషయాన్ని వదలివేయండి. I will continue, where I stopped. ఇపుడు సభ్యులు నోటీసు యిస్తే నేను కన్సిడర్ చేస్తానని చెబుతున్నాను. యీ విధంగా సభ్యులు పర్మిషన్ లేకుండా మాట్లాడుతూ కాలాన్ని వృధా పుచ్చుతూ ఉంటే యిక్కడ బిజినెస్‌ను రీ షెడ్యూలు చేయవలసి వస్తున్నది. కొన్ని క్వశ్చన్స్, కొన్ని ఎజెండాలోని అయిటెమ్స్ పోస్టుపోను చేయవలసి వస్తున్నది. కాబట్టి యీ రోజు యిక జీరో అవర్ అనేది అయిపోయింది. తరువాత బిజినెస్‌లోనికి వెడదాము.

శ్రీ డి. నర్సయ్య (ఆసిఫాబాద్):- అధ్యక్షా, గుండాల మండలం, చెట్టుపల్లి గ్రామంలో 10 మంది గిరిజనులు, రైతులు వారికి సరైన వైద్య సదుపాయము లేక, వారిని దగ్గర ఉన్న హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళడానికిగాను రోడ్లు, రవాణా సౌకర్యాలు లేక పోవడంవల్ల ఆ 10 మంది పేద గిరిజనులు, రైతులు చనిపోయారు. ఈ సంఘటన యీ నెల 17, 18 తేదీలలో జరిగినా యింతవరకూ వైద్య సదుపాయం అక్కడ రోగులకు లభించ లేదు. కాబట్టి అక్కడ రోగులు ఇల్లెందు వచ్చి వైద్య సదుపాయం కల్పించి వారి రోగం బాగుచేసుకోవడానికి వీలుగా వెంటనే రవాణా సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అంతే కాకుండా వారికి భోజన రవాణా సౌకర్యాలు కల్పించాలి. చనిపోయినవారికి వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వెంటనే ప్రభుత్వం ప్రకటించాలని కూడా కోరుతున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- గౌరవసభ్యులు చెప్పిన విషయాలను నేను నోటు చేసుకున్నాను. నేను ఖమ్మం జిల్లా కలెక్టరుగారితో మాట్లాడి తగు చర్యలు తీసుకోవల సిందిగా ఆదేశాలు జారీ చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- నేను ఒక మహజరును ఖమ్మం జిల్లా ఆర్యసమాజ్ ప్రధాన కార్యదర్శిగారు సమర్పించినది అధ్యక్షుల వారికి సమర్పించుకొంటున్నాను. వారి కోరికలు ఏమంటే

1. To grant regional autonomy with Bhadrachalam as the capital city.
2. To ensure the land should be entrusted to only the aboriginals.....

(మహజరును సభాపతికి అందజేశారు)

శ్రీ కె. రామ్‌రెడ్డి (పరిగి):- అధ్యక్షా, ఈరోజు ఉదయం పేపర్లో చూసి ఉంటారు. నా నియోజకవర్గములో నిన్న 4-00 గంటలకు వెళ్ళి వారు లారీలో పోతూ ఉంటే ఆ లారీ బోల్తాపడి 17 మంది అక్కడికక్కడే చనిపోవడం జరిగింది. 14 మందిని మహబూబ్ నగర్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. ముగ్గురు ప్రమాద పరిస్థితిలో ఉన్నారు. అయితే

అక్కడ ఆర్. అండ్ బి. రోడ్డులో మహబూబ్‌నగర్ టు తాండూరు - ఇలా జరగడం మొదటి సారి కాదు. రెండు మూడు పర్యాయాలు ఆ కర్వ్‌లో ఏక్సిడెంట్స్ జరిగాయి. రెండు మూడు పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. అయినప్పటికి ఆ కర్వ్ రిపేర్ చేయడం జరగలేదు. చాలా బీద కుటుంబాలకు సంబంధించిన వారు చనిపోయారు. పెళ్ళికూతురు కూడా చనిపోవడం జరిగింది. పెళ్ళికుమారుని కాళ్ళు రెండూ విరిగిపోవడం జరిగింది. వీరంతా ఒక చిన్న పల్లెకు సంబంధించిన బీద కుటుంబాల వారు. వారి కుటుంబాలకు మీ ద్వారా సానుభూతి తెలుపుతూ ఆ బీద కుటుంబాల వారికి ఆర్థిక సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను - ఐదర్ ఇన్ క్కైండ్ ఆర్ ఇన్ కేష్ ఈ బీద కుటుంబాలకు సహాయం చేయాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా ఆ కర్వ్ విషయములో చాలాసార్లు రిప్రజెంట్ చేసినా ఏక్షన్ తీసుకోలేదు. ఆ రోడ్డు కర్వ్ రిపేర్ చేసే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఒక సిమెంట్ లారీ నెం. ఎ.పి.ఎమ్. 1315 తాండూరు నుంచి మహబూబ్‌నగర్ పోతూ ఉంటే వారు చెప్పిన చోట ఏక్సిడెంట్ అయిన మాట వాస్తవం. అయితే 19-4-1990న సాయంత్రము 4-00 గంటలకు ఈ ఏక్సిడెంట్ అయింది. మేరేజ్ పార్టీ ఆ సిమెంట్ లారీ మీద పోతున్నారు. మొత్తం 16 మంది చనిపోయారన్నట్లు ఇంతదాకా రిపోర్టు వచ్చింది. దానిలో 8 మంది మొగవారు, 4 స్త్రీలు, 2 మగపిల్లలు, 2 ఆడపిల్లలు - ఈ విధంగా మొత్తం 16 మంది చనిపోయారు. ఇది దురదృష్టకరంగా జరిగినటువంటి సంఘటన. Driver also has been arrested. He has been in the Police Custody. ఇకపోతే అక్కడ కర్వ్‌లోపల ఏక్సిడెంట్స్ అవుతున్నాయని గౌరవసభ్యులు చెపుతున్నారు. దానికి సంబంధించి ఆర్. అండ్ బి. వారికి అది ఏమి సంగతో చూడమని కూడా చెపుతాము. Regarding compensation, there are certain set guide-lines in the District Administration. This has happened in the Ranga Reddy District. We will ask the Collector, Ranga Reddy District to take action according to the rules Sir.

శ్రీ డి. శ్రీపాదరావు:- ఎరస్ట్వెల్ మున్సిపాలిటీలలో 30 బెడెడ్ హాస్పిటల్స్ అంతటా సాంక్షన్ చేసి.....

మిస్టర్ స్పీకర్:- మెడికలా, హెల్తా!

శ్రీ డి. శ్రీపాదరావు:- హాస్పిటల్స్ అంటే మెడికలే. కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్‌లో కొందరు ఉన్నారు. వారు ఎవరైనా నోట్ చేసుకుంటే - I never meant that the Minister should answer to me.

మిస్టర్ స్పీకర్:- మున్సిపల్ హాస్పిటల్స్ తెలంగాణాలో.....

శ్రీ డి. శ్రీపాదరావు:- ఎరస్ట్వెల్ మున్సిపాలిటీలలో.....

మిస్టర్ స్పీకర్:- రెవెన్యూ మినిస్టర్‌గారు తీసుకుంటారు.

శ్రీ డి. శ్రీపాదరావు:- 30 బెడెడ్ హాస్పిటల్స్‌ను అప్‌గ్రేడ్ చేసి అక్కడ పోస్టును డెప్యూటీ సివిల్ సర్జన్ పోస్టుకు అప్‌గ్రేడ్ చేసే సమయములో the then Government has aproved the 30 bedded hospital. మరి మొన్నటిసారి మాకు ఆర్డర్ వచ్చినప్పుడు 18 బెడెడ్ హాస్పిటల్ అని ఎటూ సంబంధము లేకుండా కన్‌స్ట్రక్షన్‌కి ఎస్టిమేట్ సాంక్షన్ చేసి హాస్పిటల్ కన్‌స్ట్రక్షన్‌కి ఆర్డర్స్ కూడా ఇచ్చారు. అటువంటి ఎరస్ట్‌వైల్ మున్సిపాలిటీలలో ఇచ్చినది మంతెన కూడా ఒకటి. ఆ సాంక్షన్ ఆర్డర్ ఏమైందో ఏమో కాని కన్‌స్ట్రక్షన్ చేస్తూ ఉంటే ఆపవలసి వచ్చింది. దానిని 30 చేసి అప్‌గ్రేడ్ చేయాలని. రెండవది వెనుకబడ్డ ఆ ప్రాంతములో నా దగ్గర 7 మండలాలు మంతెన నియోజకవర్గములో ఉంటే అక్కడ డాక్టర్స్ లేరన్నప్పుడు సెలక్టు చేసి అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చాము అన్నారు. Mr. Speaker Sir, Please hear me and give me one more minute please.

Mr. Speaker:- Zero Hour is half an hour only please.

శ్రీ డి. శ్రీపాదరావు:- అప్పాయింట్ చేసిన డాక్టర్స్ అది వెనుకబడ్డ ప్రాంతమని రోడ్లు లేవని పోకుండా ఉంటూ మూవ్‌మెంట్ ఆర్డర్స్‌కి కూడా జాయిన్ కాలేదు కాన్‌సెంట్ ఇచ్చినా, ఎవరైతే మేము పని చేస్తామని కాన్‌సెంట్ ఇచ్చారో వారు ఇంటర్‌వ్యూకి వచ్చినా రాకపోయినా క్వాలిఫికేషన్స్ ఉంటే ఆ ప్రాంతములో వారిని ఉద్యోగాలకు కన్సిడర్ చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను. డెఫినెట్‌గా ఏక్షన్ తీసుకొని ఆ ప్రాంతములో అప్పాయింట్ చేయాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహులు (ఆలేరు):- అసలు మొత్తం యూనివర్సిటీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదు. దాని ద్వారా హరిజన, గిరిజన, బహీనవర్గాల విద్యార్థులు ఎమ్.ఎ., ఎమ్.ఫిల్., పి.హెచ్‌డి. చేసినా ఉద్యోగాలు లేకుండా ఉండే పరిస్థితి ఏర్పడింది. దీని మీద స్వామి (మాజీ వైస్-ఛాన్సలర్) కమిటీ ఒకటి వేసి ఉన్నారు. వారు గవర్నమెంట్‌కు రిపోర్టును సబ్మిట్ చేయడం జరిగింది. అది సభ ముందు పెట్టగలిగితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా యూనివర్సిటీలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుచేయడానికి ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని కోరుతున్నాను.

Mr. Speaker:- That is concerned to Higher Education MInister please.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I will inform him.

మిస్టర్ స్పీకర్:- వెంకటేశ్వరరావుగారు ఇందాక అడిగినది జీరో అవర్ క్రింద రాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నకిరేకల్):- ఈవేళ వేలాది మంది పాలిటెక్నిక్ స్టూడెంట్స్ వచ్చి ఇక్కడ ప్రదర్శన చేస్తున్నారు. వారిది చాలా చిన్న సమస్య. అన్నింటికంటే ముఖ్యమైంది - ప్రశ్నా పత్రాలు తెలుగులో ఉండాలని. ఎందుకంటే ఎప్పుడు తెలుగు, తెలుగు అని చెప్పడం తప్ప - ఆ తెలుగుకు తెగులు తగిలిందేమో, అందుకని ఆ తెలుగును ఉద్ధరించడానికి. రెండవది వారికి ఇస్తున్నటువంటి స్కాలర్‌షిప్స్ మెస్ ఛార్జీలకు సరిపోవడం

లేదు అనేది. మూడవది, వారికి బి.టెక్ కాలేజీలతో సరిగా ఇవ్వండని అడగడానికి వస్తు న్నారు. ఈ విధంగా ప్రభుత్వం వారి కనీస కోర్కెలను ఆమోదించాలని ఆ కోర్కెలకు సంబంధించిన మెమోరాండమును తమకు పంపిస్తున్నాను.

(మెమోరాండమును అందజేశారు)

శ్రీ కె. ఈశ్వరకుమార్:– ఈ మెమోరాండమ్ ఇవ్వడం జరిగింది. నేను తప్పకుండా వారి సమస్యలను పరిశీలించడానికి ప్రయత్నిస్తానని గౌరవనీయ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక స్కూలుకు చెందిన విద్యార్థుల యొక్క తల్లితండ్రులు 124 మంది సంతకాలతో మీకు ఒక రిప్రి జెంటేషన్ ఇస్తున్నారు. దానిలో స్కూల్ ఫీజ్ విషయములో 1967లో స్లాబ్ ఫిక్స్ చేశారు. పేరెంట్ మంత్లీ ఇన్‌కమ్ రూ. 1600 ఉంటే రూ. 800 పే చేయాలనే దానిని రివైజ్ చేసి రూ. 1,000గా పెట్టారు. కేరళ, వెస్ట్ బెంగాల్‌లలో రూ. 1,500 మంత్లీ ఇన్‌కమ్ ఉంటే వారికి ఫ్రీ స్కాలర్‌షిప్స్, క్లోతింగ్ కూడా ఉంది. రెండవది, వీరికి మెరిట్ స్కాలర్‌షిప్స్ 1984–1985 నుంచి ఇవ్వడం లేదు. అది రివైజ్ చేయాలనేది రెండవ అంశం.

(రిప్రజెంటేషన్ అందజేశారు)

శ్రీ జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):– అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లా రామ చంద్రాపురం మున్సిపాలిటీతో శ్రీ వి. కామేశ్వరరావు అనే ఉపాధ్యాయుడు 16వ తేదీ నుంచి ఆయనకు జీతభత్యాలు 1983–1984 నుంచి చెల్లించకపోవడం చేత – అక్కడ ఉన్నటువంటి మున్సిపల్ కమీషనర్ రాజకీయ కక్షతో చెల్లించకుండా ఉండడం చేత – ఆయన, భార్యా బిడ్డలు తిండిలేక ఈవేళ 16వ తేదీ నుంచి ఇద్దరు కుమారులు, భార్య, ఆయన నిరాహార దీక్ష చేస్తున్నారు. అక్కడి మున్సిపల్ కమీషనర్, డి.ఇ.ఓ. ఎడ్యుకేషన్ డైరక్టర్ శాంక్షన్ చేసినా ఛైర్మన్ అడ్డుపెట్టి జీతము ఇవ్వకుండా రూ. 26,441–75 ఆపేశారు. ఆ కుటుంబము ఉపవాసాలతో ఉంది. శ్రీ వి. కామేశ్వరరావు, అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు. వారి కుటుంబంవారిని రక్షించాలని ఎడ్యుకేషన్ మినిస్టర్‌గారికి మీ ద్వారా రిప్రజెంటేషన్ పంపిస్తున్నాను.

(రిప్రజెంటేషన్ అందజేశారు)

## రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు

### (1) విశాఖపట్నంలో ఉక్కు కర్మాగార స్థాపనకు జరిపిన ఆందోళనలో మరణించిన వారిపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పన మరియు మరణించినవారి స్మారక చిహ్నాల నిర్మాణం గురించి

శ్రీ పి. వెంకటప్రాము:– అధ్యక్షా, మే నెల 3వ తారీఖున ప్రధానమంత్రి వి.పి.సింగ్ గారు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేస్తారన్న వార్త పేపర్లో వచ్చింది.

 రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన విషయములు: (1) విశాఖపట్నంలో ఉక్కు కర్మాగార స్థాపనకు జరిపిన ఆందోళనలో మరణించిన వారిపై ఆధార పడిన వారికి ఉపాధి కల్పన మరియు మరణించినవారి స్మారక చిహ్నాల నిర్మాణం గురించి.

ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ విషయంలో గతాన్ని ఒకసారి చూడడం భావ్యం. ఈ ఉక్కు కర్మాగారం కోసం 1966లో ఉద్యమం జరిగింది. ముఖ్యంగా ఆనాడు ఆంధ్ర యూనివర్సిటీ, దాని ఎఫిలియేటెడ్ కాలేజీలకు చెందిన విద్యార్థులు ఆ పోరాటంలో పాల్గొన్నారు. వారిలో కొందరు ఎం.ఎల్.ఏ.లు కూడా అయ్యారు. ఆనాడు అనేక మంది ఉద్యమంలో పాల్గొనడం, మొత్తం 22 మంది - విశాఖపట్టణం నార్త్‌లో ముగ్గురు, విశాఖపట్టణం సౌత్ నుంచి 11 మంది, ఈస్ట్ గోదావరిలో ఒక్కరు, కృష్ణా జిల్లాలో నలుగురు, గుంటూరులో ముగ్గురు చనిపోవడం జరిగింది. వందలాది మంది గాయపడడం జరిగింది. కొన్ని కోట్ల రూపాయల ఆస్థి పాడైపోయింది. ఇక్కడికి 5వ స్టీల్ ప్లాంట్ రావాలని కోరుకొంటే చివరకు ఆ స్టీల్ ప్లాంట్ రెండు, మూడు భాగాలుగా విభజింపబడి ఒక ముక్క మనకు వచ్చింది. ఆ దరిమిలా ఈరోజు వరకు చనిపోయిన వారి కుటుంబాలకుగాని, గాయపడిన వారి కుటుంబాలకుగాని ఏవిధమైన మేలు జరగలేదు. ఆ స్టీల్ ప్లాంట్‌ను ఈనాడు జాతికి అంకితం చేస్తున్న తరుణంలో ఉద్యమంలో చనిపోయినవారి చిహ్నంగా స్టీల్ ప్లాంట్ ఆవరణలో ఒక స్థూపాన్ని, అదేవిధంగా ఒక ఆడిటోరియాన్ని నెలకొల్పడం అవసరం. అట్లాగే ఆంధ్ర యూనివర్సిటీ ఆవరణలోగాని, బయటగాని - ఇది విద్యార్థులు నడిపిన ఉద్యమం కాబట్టి - వారి స్మృతి చిహ్నం ఏర్పాటుచేయడం అవసరం. అలాగే ఆనాడు ఉద్యమంలో విజయవాడలోని సంజీవరెడ్డిగారి విగ్రహాన్ని కూల్చివేయడం జరిగింది. ఆయన ఈ రాష్ట్రంలో గౌరవింపబడే నాయకుడు కాబట్టి తిరిగి అదే స్థలంలో ప్రభుత్వ ఖర్చుతో ఆయన విగ్రహాన్ని పున:ప్రతిష్ఠించినట్లయితే మనకు కూడా గౌరవంగా వుంటుందని మనవిచేస్తున్నాను. ఇదివరకు వారి విగ్రహం వున్న స్థలం అలాగే ఖాళీగా ఉంది. చనిపోయినవారి కుటుంబాలవారికి, అలాగే గాయపడినవారి కుటుంబాల వారికి చట్ట ప్రకారం ఉద్యోగాలు ఇవ్వడంగానీ, హౌస్ సైట్స్ ఇవ్వడంగాని, మరో రూపంలో సహాయం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఉక్కు ఫ్యాక్టరీ వచ్చినట్లయితే వేలాది ఉద్యోగాలు వస్తాయనే, తద్వారా నిరుద్యోగ సమస్య తీరుతుందనే ఉద్దేశంతో ఆనాడు ఆంధ్ర యూనివర్సిటీలో ఉద్యమం ప్రారంభమైనది. కాని రెండు వేల వరకు.....

మిస్టర్ స్పీకర్:- మీరు ఇచ్చిన నోటీసులో ఈ అంశాలన్నీ ఉన్నాయా?

శ్రీ పి. వెంకట్రావు:- నేను ఇచ్చిన నోటీసులో ఉన్నాయి కాని ప్రింట్ చేసిన దానిలో లేవు. ఆ ఉక్కు ఫ్యాక్టరీలోని ఉద్యోగాలలో ఎవరు వున్నారో రెవ్యూ చేసినట్లయితే క్రింది స్థాయి ఉద్యోగాలలోగాని, పై స్థాయి ఉద్యోగాలలోగాని, టెక్నీషియన్స్‌లోగాని ఆంధ్రులకు అన్యాయం జరుగుతోంది. కాబట్టి ఈ విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి తేసుకువెళ్ళి, రెవ్యూచేసి, చనిపోయినవారి కుటుంబాలకు న్యాయం చేకూర్చాలని కోరుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ కోసం జరిపిన పోరాటం సందర్భంగా చనిపోయిన వారి కుటుంబాల వారికి ఉద్యోగాలు ఇవ్వాలని మనం కోరుతున్నాం. ఉద్యోగాలతోపాటు వారికి నివాసగృహాలు కూడా ఇవ్వాలని కోరడం జరుగుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తేసుకుంటున్నదో చెప్పాలని మనవిచేస్తున్నాను.

విషయములు: (1) విశాఖపట్నంలో ఉక్కు కర్మాగార
స్థాపనకు జరిపిన అందోళనలో మరణించిన వారిష్టి ఆధార
పడిన వారికి ఉపాధి కల్పన మరియు మరణించినవారి
స్మారక చిహ్నాల నిర్మాణం గురించి·

Mr. Speaker:- I have received late - the notice of Mr. Chandrababu Naidu. Your name is not there. Either of you please. (the mike was not working) You see my fate. Mike will not co-operate; current will not co-operate and you will not co-operate. See my fate.

డా· ఎస్· వేణుగోపాలాచారి (నిర్మల్):- అధ్యక్షా, నేను మాట్లాడతాను· 1966లో అన్ని పార్టీలకు అతీతంగా ఉద్యమం జరిపి సాధించుకొన్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వచ్చే నెల మూడవ తేదీన గౌరవ ప్రధాన మంత్రి చేతుల మీదుగా జాతికి అంకితం కాబోయే సందర్భంలో కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను· ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు ఆనాటి ఆందోళనలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు·

మిస్టర్ స్పీకర్:- అక్కడ భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చే స్కీము ఉంది· అలాగే చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని మీరు నోటీసు ఇచ్చారు· అది చెపితే సరిపోతుంది·

డా· ఎస్· వేణుగోపాలాచారి:- ఆ ప్లాంట్ క్రింద భూములను కోల్పోయినవారికి, ఉద్యమంలో చనిపోయినవారి కుటుంబాల వారికి ఉద్యోగాలు కల్పించాలని, అదేవిధంగా భూములు కూడా ఇవ్వాలని కోరుతున్నాను· ఇక అక్కడ అనేక యాన్సిలరీ ఇండస్ట్రీస్ వచ్చేందుకు శ్రద్ధ వహించాలనీ, భూములు కోల్పోయిన వారికి భూములు ఇవ్వాలనీ – ఇది రాష్ట్ర సమస్య కనుక ప్రభుత్వమే ఇనిషియేటివ్ తీసుకొని శాసనసభలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి ప్రధానమంత్రిని కోరుతారా అని మీ ద్వారా అడుగుతున్నాను·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- అధ్యక్షా, 'విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు' అన్నారు· ఆంధ్రప్రదేశ్ ఉక్కు ఫ్యాక్టరీని స్థాపిస్తే ఉద్యోగాలు వస్తాయని అనేకమంది పోరాటం జరిపి ప్రాణాలు ఇచ్చారు· అలాంటి వారి కుటుంబాలకు చెందినవారు కనీసం అందులో ఉద్యోగాలు పొందలేకపోయారు· చనిపోయినవారి కుటుంబంలో ఒక్కరికైనా ఉద్యోగం కల్పించడం ప్రభుత్వం కనీస ధర్మంగా భావించి ఉద్యోగాలు ఇప్పించే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, ఈ ఉక్కు కర్మాగారం వేరే రాష్ట్రాలకు పోయేది· అలాంటి పరిస్థితిలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో కార్మికులు, పేదవారు, అలాగే కాంగ్రెస్‌వారి ఆధ్వర్యంలో కూడా విశాఖలో ఉక్కు కర్మాగారాన్ని సాధించుకొనేందుకు వీరోచితమైన పోరాటాలు చేశారు· మీకు గుర్తు ఉంది, ఆనాడు దీని గురించి శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేశాము· కమ్యూనిస్టు శాసనసభ్యులు రాజీనామా చేయడం జరిగింది· ఆనాడు జరిపిన పోరాటంలో ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాల వారికి ఉద్యోగాలు కల్పించవలసిన అవసరం ఉంది· వారి పిల్లలకు ఎక్స్‌గ్రేషియా కూడా ఇవ్వవలసిన అవసరం ఉంది· ఈ పోరాటం ఒక పార్టీకి పరిమితమైనది కాదు· కమ్యూనిస్టు

పార్టీవారు, తెలుగుదేశంవారు, కాంగ్రెస్‌వారు కూడా పాల్గొన్నారు. కాబట్టి మంత్రిగారు దీనిగురించి ఆలోచించి వారి కుటుంబాల వారికి ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను మొదట స్టేట్‌మెంట్ ఇచ్చి తరువాత ఏమైనా ఉంటే చెపుతాను. రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ.ఎంఎస్.నెం. 277 (పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ), తేదీ 19–6–1986న విశాఖ ఉక్కు కర్మాగారానికై జరిగిన ఉద్యమంలో చనిపోయిన వారి కుటుంబాలకు పునరావాసం కల్పించే నిమిత్తం, ప్రత్యేకంగా పోలీస్ ఫైరింగ్‌లో చనిపోయినవారి కుటుంబాల పునరావాసం కోసం ఒక ఉత్తర్వును జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం దగ్గర వున్న లెక్కల ప్రకారం చూస్తే కేవలం ఏడుగురు చనిపోయిన వివరాలు మాత్రం ఉన్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– 14 మంది.....

శ్రీ కె. రోశయ్య:– హెచ్చు మంది చనిపోయినట్లు పేపర్లో చదివినట్లు నాకు జ్ఞాపకం వస్తున్నది. ప్రభుత్వం దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 7 మంది చనిపోయి నట్లుగా ఉన్నది. 7 మంది వివరాలు ఉన్నాయి. వారికి సంబంధించి చనిపోయిన కుటుంబ వారసులకు తలకు ఒక్కంటికి 107 గజాల స్థలాన్ని ఇచ్చి ఇళ్ళు కట్టుకోవడానికి రూ. 13,800 రొక్కాన్ని ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా వీరిలో నలుగురికి ఉద్యోగాలు ఇవ్వడం కూడా జరిగింది. మిగిలిన ముగ్గురికి కూడా ఉద్యోగాలు ఇచ్చే విషయం పరిశీలనలో ఉన్నది. మరొక జీ.వో.లో మరొక నలుగురికి – చనిపోయినవారి కుటుంబాలవారి నిమిత్తం కూడా ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజ్ రూల్సు ఎమెండు చేస్తూ రిలాగ్జేషన్ ఇస్తూ చేయడం జరిగింది. పద్నాల్గా, పదహారా, పద్ధెనిమిదా? యీ నెంబరు నా దగ్గర స్పష్టంగా లేదు. గౌరవనీయులైనటువంటి సభ్యులు ఈ 7 కాకుండా అదనంగా వివరాలుంటే దయచేసి వాటిని ఇవ్వండని కోరుతున్నాను. వెంటనే ఎంక్వయిరీ చేయిస్తాను. వారు ఆ ఉద్యమంలో, అందులో అశువులు అర్పించిన వారని నిర్ధారణ అయితే వారి కుటుంబాలకు కూడా యీ సౌకర్యం ఎక్స్‌టెండు చేయడానికి ఎలాంటి అభ్యంతరం లేదు; తప్పకుండా ప్రయత్నం చేస్తాననేమాట నేను మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– పర్మనెంటుగా డిజేబుల్డు అయిన వారికి దయచేసి చూడండి.....

శ్రీ పి. వెంకటరావు:– ప్రాథమికంగా నేను రెండు విషయాలు అడిగాను. లిస్టు ఉన్నది మంత్రిగారికి ఇస్తున్నాను. ఇది ఖచ్చితంగా ఉద్యమం ద్వారా వచ్చిన ఫ్యాక్టరీ. కాబట్టి, వారికి ఏమైనా స్మారక స్థూపాన్ని స్టీల్ ప్లాంటులోగానీ, బయటగాని ఏర్పాటు చేస్తారా? శ్రీ సంజీవరెడ్డిగారి విగ్రహం పడిపోయింది. మరి ఆ విగ్రహాన్ని తిరిగి అదే స్థానంలో ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం తరఫున వేయాలని కోరుతున్నాను. ఈ లిస్టు మీకు పంపిస్తున్నాను.

(లిస్టు అందజేయడమైనది)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కమ్యూనిస్టు పార్టీ నుంచి రిజైన్ చేశారు. శాసనసభ్యు లకు కృతజ్ఞతలు చెప్పడం లేదే.... మేము పాల్గొన్నాము ఉద్యమంలో.... కనీసం కృత జ్ఞతలైనా చెప్పడం లేదు.... ఏమిటండీ?...

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగింది అర్థం కాలేదండి... మీరు అప్పుడు రిజైన్ చేసిన ఎం.ఎల్.ఏ.లకు ఉద్యోగాలు కావాలంటున్నారా?... లేక.....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– త్యాగానికి కనీసం ధన్యవాదాలు అర్పించాలి.....

శ్రీ కె. రోశయ్య:– చనిపోయినటువంటివారి స్మృత్యర్థం కోసం ఏదైనా స్మారక స్థూపం ఏర్పాటు చేస్తే బాగుంటుందని వారు సలహా ఇచ్చారు. కాని, అధ్యక్షా, ఆంధ్రుల హృదయాలలో కూడా ఎందరో మహానుభావులు ప్రత్యేకంగా ప్రాణాలు అర్పించినవారు ఉన్నారు. గాయపడినవారు, పెద్దలు శ్రీ విఠల్‌రెడ్డిగారు, శాసనసభ్యులు కొందరు రిజైన్ చేయడం ద్వారా మొత్తం యువత స్పందించి ఈ ఫ్యాక్టరీని సాధించుకున్నామనే మాట చిర స్థాయిగా ఉన్నది. దానికి రూపకల్పన చేసి స్మారకస్థూపం కట్టిస్తే బాగుంటుందనే మాట ప్రభుత్వం పరిశీలించినట్లుగా లేదు. ఏమైనా ఇది – దీని విషయంలో స్టీలు ప్లాంటు వారితో కూడా మాట్లాడవలసిన అవసరం ఉన్నది. ఆ ప్రాంగణంలో చేయాలంటే వారు ఎంత వరకు ఆమోదిస్తారో తెలియదు. Anyway, I am taking the suggestion of the Hon. Member Sri Venkat Rao.

రెండవది – ప్రాణాలు అర్పించిన కుటుంబాలకు ఎన్నోసార్లు సానుభూతి చెప్పాం. ఈ సందర్భంలో వారి కుటుంబాలకు, అశువులు బాసిన వారికి, ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి సహాయపడినవారికి, ఈ ఫ్యాక్టరీని సాధించడానికి ప్రయత్నించిన ప్రతి ఒక్కరికి కూడా ప్రభుత్వం పదేపదే నమోవాకాలు చెప్పుతున్నది.

శ్రీ పి. వెంకటరావు:– సంజీవరెడ్డిగారి విగ్రహం గురించి చెప్పలేదు.

శ్రీ కె. రోశయ్య:– అది విజయవాడలో సార్... ఆ విగ్రహానికి దీనికి సంబంధం లేదు. ఎందుకంటే, ప్రజలకు ఆగ్రహం వచ్చినప్పుడు విగ్రహాలను పడగొడతారు – ఉత్సాహం వస్తే పెట్టడం చేస్తుంటారు. ఆ విగ్రహాన్ని తొలగించిన తరువాత ఆ ప్రదేశంలో ఒక వినాయకుని విగ్రహం పెట్టారు. దాన్ని తాకేటట్లుగా లేదు. ఏమీ చేసేటట్లుగా లేదు. అది ఒక పెక్యులియర్ సమస్య. దీనికి, దానికి సంబంధం లేదు. మిత్రులు శ్రీ పి. వెంకటరావు గారు కృష్ణాజిల్లాలో ప్రముఖులు; వారు ఆలోచిస్తే మంచిది.

శ్రీమతి ఈ. విజయలక్ష్మి (విశాఖపట్నం – 1):– అక్కడ స్థానికులకు ఆ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను. ఆ తరువాత అక్కడ ఉద్యోగస్థులను అదర్ స్టేట్స్ నుంచి కూడా వచ్చేస్తున్నారు. స్థానికులకు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉన్నది అని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, దట్ యీజ్ ఎంటైర్‌లీ డిఫరెంటు క్వశ్చన్.. లోకల్‌గా ఉండేవారు, స్థలాలు కోల్పోయినవారికి, నిర్వాసితులకు, వారి కుటుంబాల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వడానికి పథకాలు ఉన్నాయి. స్థానికుల నుంచి రిక్రూట్‌మెంటు చేసుకోవాలంటే మరొక ఇబ్బంది కూడా ఉన్నది. But, for certain higher posts, ఫ్యాక్టరీ ప్రాంతంలోని వారే కాకుండా దేశంలో ఎక్కడి నుంచి అయినా తీసుకునే వసతి కూడా ఉన్నది. ఇది చిరకాలంగా చర్చించి వడపోసి ఒక పద్ధతి అమలుచేస్తున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- నేను అడిగింది ఏమిటంటే, పర్మనెంటుగా డిజేబుల్డు అయినవారికి కూడా కన్‌సిడర్ చేయండని అడిగాను.

శ్రీ కె. రోశయ్య:- అట్లాంటివారి సమాచారం ఏద్కెనా ఉంటే, దయచేసి మీ నోటీసులో ఉంటే తెలియపరచండి? We will certainly look into it.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, భారత రాష్ట్రపతిగా ఉన్నటువంటి పెద్దలు, గౌరవ నేయుల్నెన సంజీవరెడ్డిగారి విగ్రహం విశాఖ ఉద్యమంలో పడగొట్టడం జరిగింది. కాంగ్రెసు సభ్యులే చెబుతున్నారు - మీకు తెలుసు, నాకు అర్థం కావడంలేదు. రాడికల్స్, నక్సలైట్స్ లాంటి ఎన్నో ఉద్యమాలు చేస్తూ వారు స్మారక స్థూపాలను పెట్టాలని ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్నారు. భారత జాతీయ స్థాయిలో అధ్యక్షులుగా ఉండి, రాష్ట్రపతిగా ఉన్న వ్యక్తి, ముఖ్యమంత్రిగా రెండుసార్లు వచ్చినవ్యక్తి, అటువంటి వ్యక్తిని గుర్తించుకోవడం తప్పా యని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. నేను ఆ సజెషన్‌ను తీసుకుంటున్నానని బద్దం బాల్‌రెడ్డిగారికి మనవిచేస్తున్నాను. అక్కడ వినాయకుని విగ్రహం పెట్టారు. ఆ వినాయకుని తాకేది ఎవరు? మీరు తాకుతారా? ఎవరు తాకుతారు? అందువల్ల ఇది పెక్యులియర్ సమస్యయని మనవిచేశాను.

## (2) 'ఫుడ్స్ ఫ్యాక్టరీలో నిధుల దుర్వినియోగం' గురించి

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ప్రొద్దుటూరు ఫుడ్స్ ఫ్యాక్టరీలో సుమారు 20 నుంచి 25 లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు స్పష్టంగా తేలింది. ఇది గవర్నమెంటు ఫ్యాక్టరీ. ప్రభుత్వ ఉద్యోగులు, బాధ్యతగలవారు యీ దుర్వినియోగంలో పాల్గొన్నారు. ఇంత దుర్వినియోగం జరిగినప్పటికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ముల్లు గుచ్చుకున్నట్లుగా కూడా లేదు. మీరు వెంటనే విచారణ చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికి విచారణలో కూడా జాప్యం జరుగుతున్నది. ఆడిటర్స్ - వారు కూడా మేము విచారణ చేయమంటున్నారు. అక్కడ గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కాబట్టి, ఒక ప్రత్యేక అధికారిని పంపించి వెంటనే విచారణ చేయించడానికి ప్రయత్నం చేయాలి. ఎందుకంటే, మీరు ఎంత మందిని నిర్ద్వయించారో అందరూ నిరాకరిస్తున్నారు మేము విచారణ చేయమని. కాబట్టి, మీరు ఒక ప్రత్యేక అధికారిని ఇక్కడ నుంచి పంపించి విచారణ చేయించి అవినీతిపరులను, ఎవరు బాధ్యులను కాజేశారో వారిమీద క్రిమినల్ కేసు పెట్టి, వారిని అరెస్టు చేసి, వారి నుంచి

రాబట్టడానికి ప్రయత్నం చేయాలి··· దీన్ని విజయవంతంగా నడిపించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలనీ, మంత్రిగారు దీని విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ ; కోరుతున్నాను· ఒకవేళ ఈ రిపోర్టు మీకు రాకపోతే, సి·బి·సి·ఐ·డి·ని కూడా యిక్కడి నుండి పంపించి విచారణ చేయించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను·

శ్రీ ఎస్· వెంకటరెడ్డి:- అధ్యక్షా, యిప్పటికి ఒక కమిటీని పంపించాము· ప్రత్యే కాధికారిని పంపించమంటున్నారు కనుక, సి·బి·సి·ఐ·డి·ని కానీ, ప్రత్యేకాధికారిని గానీ పంపించి - ఫ్రాడ్ చేసిన వారిని రక్షించడానికి సిద్ధంగా లేము· కఠిన చర్యలు తీసుకోవ డానికి సిద్ధంగా వున్నాము - విచారణ చేయిస్తాము· గౌరవసభ్యులు చెప్పినట్లు ప్రత్యేకాధి కారిని పంపించి, వచ్చే రిపోర్టును బట్టి అవసరం అనుకుంటే సి·బి·సి·ఐ·డి·ని కూడా పంపిస్తామని మనవిచేస్తున్నాను·

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు 74 రూల్ క్రింద వచ్చే మ్యాటర్స్ తీసుకుందాం·

(కొందరు గౌ· సభ్యులు క్లారిఫికేషన్స్‌కు అవకాశం యివ్వలసిందిగా ఒకేసారి లేచి నిలబడి కోరడం జరిగింది)

ఇంకా ఏమి క్లారిఫికేషన్స్ అండీ· సి·బి·సి·ఐ·డి· ఎంక్వయిరీ అన్నారు· క్రయిమ్ బ్రాంచ్ ఎంక్వయిరీ అన్నారు తప్పకుండా చేస్తామన్నారు· ఇంతటితో వదలివేయండి· ఇప్పటికే రెండు గంటలు సమయం దీనికి యిచ్చాము·

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- అధ్యక్షా, మంత్రిగారిని నేను వివరం అడిగేది ఏమంటే, 'ఇఫ్స్', 'బట్స్'తో కాలయాపన చేయకుండా, తమరన్నట్లు అంటే సంతృప్తిపడే వారము· 'ఇఫ్ నెససరీ' అనే మాట వద్దు· టెరమ్స్ అండ్ కండీషన్స్ వద్దు·

శ్రీ ఎన్· వెంకటరెడ్డి:- ఆల్ రెడీ మేము పంపించాము· రిపోర్టు వచ్చాక కదా, తరువాత ఏమయినా చేసేది·

Mr. Speaker:- You have mentioned in your statement that the Committee could not conduct enquiry as the Chartered Accountant and the retired Cooperative Sub Registrar expressed their inability to assist the enquiry committee. How is it, I could not understand? You entrust it to some other agency.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:- మిస్ అప్రోప్రియేషన్ గొంతు నిర్దాక్షిణ్యంగా కోయాలి·

శ్రీ ఎన్· వెంకటరెడ్డి:- వారు రెఫ్యూజ్ చేశాక, 18-11-1989 తేదీనాడు, ఈ విషయంలో సలహా యివ్వవలసిందిగా కర్షక పరిషత్తును కోర్నారు·

శ్రీ సిహెచ్· విఠల్‌రెడ్డి:- కర్షక పరిషత్ ఏమి చేసింది?

శ్రీ ఎస్. వెంకటరెడ్డి:- నేను చెప్పింది విన్న తరువాత, మీరు అడిగితే నేను జవాబు చెబుతాను. 22-2-1990 తేదీ నాడు వ్రాసిన లేఖలో ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య లేదా ఏదైనా యితర ఏజన్సీ ద్వారా విచారణ జరిపించవలసిందిగా కర్షక పరిషత్ వారు సలహా యిచ్చారు. కడప యూనియన్ వారు సమాఖ్యను విచారణ జరిపించవలసిందిగా కోరారు. ఆరోపణకు సంబంధించిన లావాదేవీలపై ఆడిట్ చేయవలసిందిగా సమాఖ్యకు చెందిన ఛార్టర్డ్ అకౌంటెంట్‌ను కోరడమైనది. ఈ ఆడిటర్లు తమ నివేదికను రెండు వారాల్లో సమర్పిస్తారు.

మిస్టర్ స్పీకర్:- వారు 2 వీక్స్ అంటున్నారు. ఒప్పుకోండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సి.బి.సి.ఐ.డి. విషయం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- రిపోర్టు వచ్చాక అవసరం అయితే చేస్తాము అన్నారు. అంత కంటే ఎక్కువ చెప్పడానికి వారు సిద్ధంగా లేరు.

## ప్రభుత్వము దృష్టికి తేసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గలిగిన విషయములు

### (1) పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరములోని ఎం.ఆర్.కె. పాలిటెక్నిక్‌లోని దుర్వినియోగములను గురించి

Minister for Technical Education (Sri K. Eshwar Kumar):-

Certain allegations against the Secretary/Correspondent M.R.K. Polytechnic, Veeravasaram. One of the allegations is that the Secretary/Correspondent, M.R.K. Polytechnic, Veeravasaram has misappropriated huge amount relating to the corpus fund of Rs. 7.50 lakhs released by the Government. On the said allegations a departmental enquiry was conducted. Based on the findings of the enquiry officer, a show-cause notice was issued to the Management by the Director of Technical Education.

2. The replies to the show cause and the remarks of Director of Technical Education have been examined by the Government. Government accepted the findings of the Enquiry Officer, and instructed the Director of Technical Education to take action as per Sub-section (2) and (4) of the Section 24 of the Andhra Pradesh Education Act, 1982 to appoint a Special Officer and to initiate criminal proceedings against the persons involved.

3. In his proceedings dated: 30-11-1988, the Director of Technical Education issued orders suspending the management of M.R.K. Polytechnic, Veeravasaram and appointing a Special Officer to manage the affairs of the above said Polytechnic, Aggrieved by the said orders, the Management filed a Writ Petition in High Court on 01-12-1988. In their interim order

dated: 01-12-1988 the High Court suspended the proceedings of the Director of Technical Education dated: 30-11-1988, observing that the said proceedings were issued by the Director of Technical Education at the instance of Government when the competent authority was Director of Technical Education. The Director of Technical Education therefore issued orders withdrawing the proceeding of suspending the management and appointing a Special Officer without prejudice to the right of the competent authority to take appropriate action against the management. The Writ Petition filed by the Management has been finally closed by the High Court on 01-03-1990.

4. The Director of Technical Education has started further enquiries and the management was asked to appear before him on 21-03-1990. The management appeared for personal hearing on 21-03-1990, and also produced certain documents on 30-03-1990. They are being examined.

5. further the teachers and one students have given representation to the Commissioner and Director of Technical Education against the Management. The main demands of the teachers are:-

a) All the teachers working in the institute should be given appointment letters.

b) Service Registers to be opened for all staff members.

c) Annual increments are not being released regularly.

d) Regularisation of staff etc.

6. The Commissioner and Director of Technical Education called a meeting of the representatives of teachers, students, principal and the management, and issued further instructions to the management on 26-03-1990 as follows:-

a) All the staff who have been selected by the Staff Selection Committee must be given appointment orders.

b) The total No. of posts shall be in accordnace with the staffing pattern prescribed in the Annexure to G.O,Ms.No. 621, Labour Employment Nutrition and Technical Education Department, dated: 28-08-1981, and should see that there are no excess staff over and above the staffing pattern (both teaching and non-teaching).

c) All the vacant posts shall be filled through open advertisement and through staff selection committee consisting the subject experts suggested by the Commissioner for Technical Education. Necessary steps be taken to fill up the vacant posts immediately.

d) Service Registers shall be opened to all staff of the institution.

e) The staffing pattern in regard to Post of Junior Instructor, Senior Instructor and other staff in laboratories and workshop will be as per G.O.Ms. No. 621, Labour Employment Nutrition and Technical Education Department, dated: 28-08-1981;

f) All the eligible staff members may be given family planning incentive increments as it has been already given to some members by the management.

The management has been requested to send a compliance report within 20 days (i.e. before 15th April, 1990).

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):- మంత్రిగారు చెప్పిన సమాధానంలో కొన్ని సమస్యలు పరిష్కరించినట్లు ఉంది. కానీ రెండు నెలల క్రితం నేను ఎం.ఎల్.ఏ.గా, స్టాఫ్ వస్తే క్లియర్‌గా చెప్పారు. రివైజ్డ్ స్కేల్స్‌కు సంబంధించి 1986లో ప్రభుత్వం జి.వో. ఇచ్చింది. దానిని టి.కె. - 28703/87 ప్రకారంగా, అన్ని ప్రయివేటు కాలేజీలలో, గవర్న మెంట్ కాలేజీలలో కూడా ఇంప్లిమెంట్ చేయాలని టెక్నికల్ ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక ఇచ్చారు. పోడూరు కాలేజీలో పే చేస్తున్నారు. వీరవాసరం కాలేజీలో అమలు చెయ్యడం లేదు. పాలిటెక్నిక్ కాలేజీలు పెట్టే ముందే గవర్నమెంట్ మాదిరిగానే అన్ని ఎక్విప్‌మెంట్స్ ఉండాలని, రూల్స్ అప్లయి చేయాలని అన్నారు.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ డి. రాజగోపాల్:- కాలేజీ పెట్టే ముందే సర్వీస్ రిజిస్టర్స్, అప్పాయింట్‌మెంట్ ఆర్డర్స్ అమలుచేయాలి. జి.వో. ఉంది. 9 సంవత్సరాలయినా ఇక్కడ సర్వీస్ రిజిస్టర్స్ పెట్టలేదు. ఆర్డర్స్ లేవు. కొన్ని సమస్యలు మాత్రం పరిష్కారం చేశారు. 1986 రివైజ్డ్ పే స్కేల్స్ మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేస్తున్నారు. ఇచ్చిన జి.వో.ను అమలు చేస్తారా? ఎంత కాలంలోగా చేస్తారు? జి.వో.ఎంఎస్. నెం. 336, తేదీ. 29.8.1988 ప్రకారం 180 నుంచి 210 వరకూ విద్యార్థుల సంఖ్య పెంచమని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- క్లారిఫికేషన్ అంటే మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ఏమయినా యాంబిగ్యుటీ ఉంటే అడగాలి. వెంటనే ముగించండి. ఒక్క నిముషంలో పూర్తి చెయ్యండి.

శ్రీ డి. రాజగోపాల్:- వీరవాసరం పాలిటెక్నిక్ కాలేజీలో ఈ రివైజ్డ్ స్కేల్స్ ఎప్పటి నుంచి అమలు చేస్తారు? అన్ని కాలేజీల మాదిరిగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. కోర్టు తీర్పు ఇచ్చింది. రూ. 10 లక్షలకు పైగా మిస్‌మేనేజిమెంట్ చేశారు. వారి మీద చర్య తీసుకుని, సస్పెండ్ చేసి, స్పెషల్ ఆఫీసర్‌ను వేయాలి. హాస్టల్ పెడతామని మేనేజిమెంటు విద్యార్థుల నుండి వందల రూపాయలు కలెక్టు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తమదని, మంత్రిగారు తమ వారని ప్రాపగండా చేస్తున్నారు. సర్వీస్ రిజిస్టర్స్ మెయిన్‌టైన్ చెయ్యడం, ఆర్డర్స్ ఇవ్వడం వంటివి చేసి, రివైజ్డ్ పే స్కేల్స్ మంజూరు చేసి, స్టూడెంట్స్ హాస్టల్ ఏర్పాటు, స్పెషల్ ఆఫీసర్‌ను వేయడం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఈశ్వర కుమార్:– వీరవాసరం పాలిటెక్నిక్ కాలేజీకి 1981లో పర్మిషన్ ఇచ్చాము. 1981వ సంవత్సరం శాలరీస్ వరకూ ముందు మెన్షన్ చేసినట్లు శాలరీస్ పే చెయ్యమని చెప్పాము. 1986లో రివైజ్డ్ పే స్కేల్స్ ఇచ్చారు. కానీ 1986లో కానీ, ఆ తరువాత కానీ గవర్నమెంట్ క్రొత్త పే స్కేల్స్ పే చెయ్యమని ఆ కాలేజీని కానీ వేరే కాలేజీలను కానీ అడగలేదు. మేనేజిమెంట్ వాదన ఏమంటే, తమకు క్రొత్త ఆదేశాలు రాలేదు కనుక చెల్లించలేదంటారు. ఈ విషయాన్ని గురించి ఆలోచిస్తున్నాము. అన్ని ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీలు రివైజ్డ్ స్కేల్స్ అమలు జరిపేలా చూస్తాము. 1986 జి.ఓ. ప్రకారం చెల్లించేట్లు చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఒక్క క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్:– సారీ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మీరు ఒక రూలింగ్ ఇవ్వాలి.

శ్రీ డి. శివరామరాజు:– ఒక్క విషయం. లెక్చరర్స్ జీతాల గురించి.

మిస్టర్ స్పీకర్:– కూర్చోండి. బిజినెస్ కావాలి.

(ఇంటరప్షన్స్)

అడగడంతో మునిగేదేం లేదు. మినిస్టర్ ఫర్ రెవెన్యూ.

## (2) నెల్లూరు జిల్లాలోని తీవ్ర అనావృష్టి పరిస్థితుల గురించి

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, రాష్ట్రంలోని ఇతర జిల్లాల మాదిరిగా కాకుండా నెల్లూరు జిల్లా ఈశాన్య రుతుపవనాల మీద ఆధారపడి ఉంది. ఈ జిల్లాలోని సేద్యం పంటల పనులన్నింటిని ఈశాన్య రుతుపవనాల కాలంలోనే ఆరంభిస్తారు. నెల్లూరు జిల్లా కలెక్టరు 16–2–1990 తేదీన నెల్లూరులో నెలకొని ఉన్న అనావృష్టి పరిస్థితులపైన సవివరమైన నివేదికను పంపారు. మొత్తం 46 మండలాలలో 41 మండలాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని, అనావృష్టి సహాయ కార్యక్రమాల క్రింద రూ. 8.99 కోట్ల సహాయాన్ని మంజూరు చేయాలని ఆ నివేదికలో కోరారు.

రెవిన్యూ శాఖ మంత్రి ముఖ్యమంత్రిగారి ఆదేశాలననుసరించి సహాయ కార్యక్రమాల కమీషనరు 1990 మార్చి 14, 15 తేదీలలో నెల్లూరు జిల్లాను సందర్శించారు. అక్కడ ప్రబలి ఉన్న అనావృష్టి పరిస్థితుల గురించి ఆయన జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు, అనధికారులతో చర్చలు జరిపి జిల్లాలోని అనావృష్టి పరిస్థితిపై నివేదికను సమర్పించారు. అది ఈ క్రింది విధంగా ఉంది.

<u>పంట పరిస్థితులు:</u>

వర్షాలు లేనందున దాదాపు పైరులన్నీ పూర్తిగా ఎండిపోయాయి. మెట్ట పంటలు ఎండిపోయాయి. బావులన్నీ ఎండిపోయిన కారణంగా తోటలన్నీ కూడా ఎండిపోతున్నాయి.

<u>మంచినీరు:</u>

చాలా గ్రామాలలో బావులు ఎండిపోయాయి. భూగర్భంలో జలాలు తగ్గిపోయి నందున బోరు బావులు కూడా పూర్తిగా పనిచేయడం లేదు. పశువులకు మంచినీటి వనరులు కరువైనాయి. రజకులు పూర్తిగా తమ జీవనోపాధి కోల్పోయారు.

<u>పశుగ్రాసం:</u>

కొన్ని గ్రామాలలో రైతులు పశుగ్రాసం సరఫరా చేయాలని కోరారు.

అనావృష్టి పరిస్థితులపైన జిల్లా పరిపాలన యంత్రాంగం సమర్పించిన మదింపు, సహాయ కార్యక్రమాల కమీషనరు జరిపిన తనిఖీలను ఆధారంగా చేసుకొని ప్రభుత్వం, 41 మండలాలను అనావృష్టి పీడిత ప్రాంతాలుగా ప్రకటించి నెల్లూరు జిల్లాలో అనావృష్టి సహాయ కార్యక్రమాల కోసం నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. నిధులను మంజూరు చేస్తే అవసరమైన ఉత్తరువులను సాధ్యమయినంత త్వరలో జారీచేయడం జరుగుతుంది.

శ్రీ బి. సుందరరామిరెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు వివరంగా చెప్పారు. ఈ పరిస్థితి ఇప్పుడే కాదు. గత 10 సంవత్సరాల నుంచీ వస్తూంది. రిలీఫ్ కమీషనర్‌గారు ఇచ్చిన రిపోర్టులో రూ. 9కోట్లు వెంటనే రిలీజ్ చేయాలని మొదటి వాయిదాగా చెల్లించాలని చెప్పారు. కలెక్టరుగారు కూడా ఇదేవిధంగా కోరడంజరిగింది. జిల్లా ప్రజాపరిషత్ సమావేశంలో ఏకగ్రీవంగా రూ. 15 కోట్లు తక్షణమే విడుదల చేసి, ఈనాడు గల దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. 41 మండలాలలో సర్వసభ్య సమావేశాలలో అక్కడ గల కరువు పరిస్థితులను నివేదికలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. శాసన సభ్యులందరికీ నివేదికలు వచ్చాయి. ఈనాడు విడుదల చేస్తున్న రూ. 2 కోట్లు ఏవిధంగా రిలీఫ్ కార్యక్రమాలకు సరిపోతాయో అర్థం కాలేదు. రూ. 15 కోట్లు కావాలని జిల్లా ప్రజాపరిషత్ అడిగితే రూ. 2 కోట్లు ఇస్తున్నారు. ఈ కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి రూ. 2 కోట్లు ఏ మూలకూ రావని తెలియచేస్తూ, వెంటనే రిలీఫ్ కమీషనర్ కోరిన విధంగా కనీసం రూ. 10 కోట్లు అయినా ఈ జిల్లాకు విడుదల చెయ్యాలని మనవిచేస్తున్నాను. నెల్లూరులో ప్రత్యేకంగా ఈశాన్య రుతుపవనాల మీద ఆధారపడి వ్యవసాయం జరుగుతుందని మంత్రిగారు చెప్పారు. గత 10 సంవత్సరాల నుంచీ ఇదే పరిస్థితి ఉంది. ఈ కరువు ప్రాంతాలుగా డి.పి.ఎ.పి. ప్రకారం నెల్లూరును ప్రత్యేకంగా అప్‌ల్యాండ్ నెల్లూరును ప్రకటించి, ఈ కార్యక్రమాన్ని చేపట్టాలి. శాశ్వతంగా క్షామ నివారణ కార్యక్రమాలను చేపట్టాలి. డ్రాట్ మాన్యువల్ ప్రకారం, కలెక్టర్ నివేదిక ఇచ్చారు. ఆ ప్రకారం నిమ్మ తోటలు ఎండిపోయాయి. బావులకు మూడు వందల నుంచి నాలుగు వందల అడుగులు బోర్లు వేసినా, నీరు లేని పరిస్థితి. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల క్రింద బావులలో బోర్లు వేయడానికి అవకాశం లేదు. అధికారులుచెప్పారు. ప్రత్యేకంగా ఏవయినా ఆదేశాలు ఇచ్చి, ఇన్‌వెల్ బోర్లు వేయడానికి ప్రయత్నించాలి. ఆ విధంగా అక్కడ గల అధికారులకు ఆదేశాలివ్వాలి. మంచి నీటి సమస్య ఉంది.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు అన్నీ వివరంగా చెప్పారు. కేవలం డబ్బు గురించే సమస్య. అది అడగండి.

శ్రీ బి. సుందరరామిరెడ్డి:- రూ. 2 కోట్లు ఇచ్చామన్నారు. అది చాలదు. రూ. 10 కోట్లు కావాలి. మేమందరమూ డిమాండ్ చేస్తున్నాము. మంత్రిగారు స్పందించి ఉదారంగా నిధులు విడుదల చేయాలి. ముఖ్యమంత్రిగారితో, ఫైనాన్స్ మంత్రిగారితో మాట్లాడి, అదనంగా డబ్బు కేటాయించి, వివిధ కార్యక్రమాలను చేపట్టాలి. పశువులకు నీరు లేదని చెప్పారు. వాస్తవమే. వాస్తవం అది. ఈ దోబీస్ బట్టలు ఉతుక్కోవడానికి కూడా నీళ్ళు లేక అనేక ఇబ్బందులకు గురయ్యి వారి వృత్తి కోల్పోయే ప్రమాదం ఉంది. 12.2 మ.

Mr. Speaker:- For all these things money is important. You covered already. No further dose.

డా. బి. సుందరరామిరెడ్డి:- మంత్రిగారు దయచేసి ప్రకటన చేయాలని కోరుతున్నాను. ఎంత డబ్బు ఇస్తారు?

Mr. Speaker:- The Minister's prescription is more serious than yours. The only thing is money.

డా. బి. సుందరరామిరెడ్డి:- వారు ఇచ్చినటువంటి నివేదికలో సివియారిటీ అర్థం అవుతోంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మాకు ఒక నీతి. వాళ్ళకు ఒక నీతి. ఇంతసేపు మాట్లాడుతున్నారు. ఏమి నీతండీ?

మిస్టర్ స్పీకర్:- రాఘవరెడ్డిగారూ మీరు దయచేసి కూర్చోండి. ఆయన చాలాసేపు మాట్లాడారు. The same principle will apply.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఇట్లాంటి నీతి మీరు కూడా పాటిస్తే మేము నిరసన తెలియజేయవలసి ఉంటుంది.

Mr. Speaker:- Yes. I have permitted Penchalaiah. You please sit down. మీరు దయచేసి కూర్చోండి. మీరు అడిగే పద్ధతి మంచిది కాదు. పెంచలయ్యగారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ***

Mr. Speaker:- What Raghava Reddy says will not go on record. Mr. Penchalaiah, you please speak.

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- పెంచలయ్యగారూ మీరు చెప్పండి.

శ్రీ పి. పెంచలయ్య:- అధ్యక్షా, ఈ కరువు కాటకాల పరిస్థితులకు రెవిన్యూ మంత్రిగారు రూ. 2 కోట్లు విడుదల చేసారంటే - బడి పిల్లలకు పుస్తకాలూ, బలపాలూ కావాలంటే, బెల్లం చేతిలో పెట్టి సరిపెట్టినట్లుంది. అందువల్ల నేను చెప్పేది ఈ కరువు పరిస్థితుల వల్ల పంటలు కానీ, మెట్టపొలాలు కానీ ఎంత నష్టం వాటిల్లిందో మీరు రిపోర్టు తెప్పించుకొన్నారా? అది వివరంగా మంత్రిగారు చెప్పలేదు. అదే విధంగా.....

మిస్టర్ స్పీకర్:- పెంచలయ్యగారూ డబ్బుకు సంబంధించి చెప్పండి. అంత కంటే ఏమీ లేదు.

శ్రీ పి. పెంచలయ్య:- ఇక్కడ ఫైనాన్సు గురించే అడుగుతున్నాను. నష్టం ఎంతయిందో మీరు రిపోర్టు తెప్పించుకొంటే అది వివరించమని అడుగుతున్నాను. కేవలం రూ. 2 కోట్లు మాత్రం మంజూరు చేసినట్లు మంత్రిగారు చెబుతున్నారు. అందువల్ల ఈ పరిస్థితులను బట్టి నెల్లూరుజిల్లాలో డి.పి.ఏ.పి. జిల్లాగా ప్రకటిస్తారా, లేదా? ఇన్‌వెల్ బోర్‌వెల్స్ మంజూరు చేయాలని కోరారు. అక్కడ బావులలో ఇన్‌వెల్ బోర్‌వెల్స్ వేసినా కూడా ఒక్కోసారి అవి ఫెయిల్ అవుతాయి. అందుచేత సర్ఫేస్ బోర్‌వెల్స్‌కు కూడా పర్మిషన్ ఇస్తారా, లేదా?

**Mr. Speaker:- Whether the Minister for Revenue wants to say anything? I have not permitted you, Mr. Sesha Reddy. Mr. Yerran Naidu, I am very sorry. You please sit down.**

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏ తీవ్రమయిన పరిస్థితి ఉందని మనవి చేసారో అదే తీవ్రతను దృష్టిలో ఉంచుకొంటూ నేను అన్ని వివరాలూ చెప్పడం జరిగిందని కూడా వారితో సవినయంగా మనవిచేస్తున్నాను. ప్రభుత్వం కూడా దీని విషయంలో తీవ్రంగానే చర్య తీసుకోవడానికి ఆలోచిస్తున్నది. దాన్లో ఇప్పుడు రూ. 2 కోట్లు మేము రిలీజ్ చేసామంటే దానితో అయిపోయింది అని కాదు. ఇది టెంటేటివ్. ఎప్పటికప్పుడు రిలీజ్ చేయడం తప్ప - దీనిలో ఒక కోటి రూపాయలు డ్రింకింగ్ వాటర్ విషయంలో, వర్క్స్ జనరేట్ చేయడానికి ఒక కోటి రూపాయలూ రిలీజ్ చేయడం జరిగింది. అది ఖర్చు పెట్టడంతో పాటు ఇంకా పరిస్థితిని ఎప్పటికప్పుడు వీక్లీ రిపోర్ట్సు మానేటర్ చేస్తూ ఎప్పటికప్పుడు డబ్బు రిలీజ్ చేయడానికి ఈ ప్రభుత్వం వెనుకాడబోదని ఈ సందర్భంగా సవినయంగా మనవిచేస్తున్నాను. ఇదికాక, Different Departments have got different programmes and different budget with them. Even those Departments have also been directed to take up the measures and works - What all that they have to take up in the district, Sir. మేమట్లు, మీకున్న ఇబ్బందికరమయిన పరిస్థితుల లోపల ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను ఆదుకొంటుందనీ జిల్లాకు సహాయ సహకారాలను అందించడంలో మా తోడ్పాటు ఉంటుందనీ గౌరవసభ్యులకు సవినయంగా మనవిచేస్తున్నాను. ఇకపోతే

గౌరవసభ్యులు డి·పి·ఏ·పి· జిల్లాగా ప్రకటించాలని కోరారు· అధ్యక్షా, తమకు బాగా తెలుసు· గౌరవసభ్యులకు చాలా మందికి బాగా తెలుసు· డి·పి·ఏ·పి· జిల్లాగా డిక్లేర్ చేయడానికి There are certain norms and guidelines before the Government of India. It is not within our limit to declare any district falling withing the purview of the guidelines. Any district falling withing the norms and guidelines under the Drought Prone Areas Programme will be declared alone by the Government of India. మేము చేసే దానికి ఏమీ లేదు· Suppose if the district falls withing the norms and guidelines, then we will definitely recommend to the Government of India -అయితే, నెల్లూరు జిల్లా విషయం లోపల - I am afraid that it may not fall within the norms and the guidelines. there is definitely, a very serious situation prevailing in the Nellore District because of the failure of the North-East Monsoon. నార్త్ ఈస్ట్ మాన్సూన్ అని చెప్పక తప్పదు· మేము వీక్లీగా మానిటర్ చేస్తూ అంచనా వేస్తూనే ఉన్నామని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను· ఇంకేమయినా ఇబ్బందులుంటే ఎప్పటికప్పుడు వారు వ్రాత పూర్వకంగా కానీ లేక పర్సనల్‌గా కలిసి చెప్పినా కూడా ఆ కార్యక్రమాల్లో ఎలాంటి నిలుపుదల లేకుండా సత్వరమే తీసుకోవడానికి అన్ని ఆదేశాలూ ఇవ్వబడతాయి· మనం అందరమూ కలిసి ప్రజలను ఆదుకోవడానికి సమిష్టిగా కృషి చేద్దామని గౌరవ సభ్యులతో మనవి చేస్తున్నాను·

Mr. Speaker:- First, non-official business.

(Interrupitons)

Please resume your seats. Nothing more is required. The Minister has already inclined to everybody's point. మీరు దయచేసి కూర్చోండి· మినిస్టరు గారు ఆల్‌రెడీ రిప్లయ్ ఇచ్చారు· కావాలంటే ఎవరెవరు అడిగారో పేర్లు చదువుతాను· సుందరరామిరెడ్డి, శేషారెడ్డి, యానాదిరెడ్డి, జానకిరామ్, పెంచలయ్య గార్లు మాట్లాడారు· తక్కిన బిజినెస్ చేయాలా, లేదా? ఇప్పటికే అభ్యంతరం తెలిపారు· దీనికో పద్ధతి, ఇంకో దానికి ఇంకో పద్ధతా అన్నారు·

Sri K. Yerran Naidu:- Sir, I want to take one minute.

Mr. Speaker:- You are putting me in further embarrassing position.

శ్రీ కె· యానాదిరెడ్డి (కావలి):- ఒక్క నిముషం పర్మిట్ చేయండి· అధ్యక్షా, మంత్రిగారికి ఒక విషయం చెప్పాలి· 1970లో ఇదే రకమయిన కరువు వచ్చింది· ఆ రోజుల్లో నర్సారెడ్డిగారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక కోటి రూపాయలు ఇచ్చారు· ఆనాడు ఎం·ఎల్·ఏ·ల జీతం రూ· 275లు తీసుకునే వాళ్ళం· ఈ రోజు 20 సంవత్సరాల తరువాత

ఎంత తీసుకొంటున్నామో మీకు తెలుసు. ఆ రోజుల్లో ఉప్పు ధర రూపాయి ఉండేది. ఈనాడు రెండు రూపాయల పైన. క్లుప్తంగా రెండు మాటలు చెబుతాను. మా జిల్లా చాలా దెబ్బ తింది. మంత్రిగారు తగిన సహాయం చేయాలి. కమీషనర్‌గారి రిపోర్టు ఆధారంగా చేసుకొని, కలక్టర్ల రిపోర్టు ఆధారంగా చేసుకొని ఇచ్చే రూ. 2 కోట్లు చాలదు. సుమారు రూ. 15 కోట్లకు తక్కువ కాకుండా ఇస్తారా? మా జిల్లాను కరువు కాటకాల నుంచి ఆదుకొంటారని కోరుతున్నాను. మునిసిపాలిటీ నీళ్ళు లేకపోతే 4 ట్రాక్టర్లు పెట్టి నీళ్ళు తెచ్చుకొంటున్న నెల్లూరు జిల్లాను ప్రత్యేక దృష్టితో చూస్తారని ఆశిస్తున్నాను. ఇద్దరు మంత్రులు ఉన్నారని కాకుండా నాకు ఈ పోర్టుఫోలియోనే ఉందని కాకుండా వారు ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాను కాపాడమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- రెండు రిజల్యూషన్స్ ఇదివరకే మూవ్ అయినవి ఉన్నాయి. చినమల్లయ్యగారూ మీరు అగ్రీ అయితే డిఫర్ అవుదాము. ఇంకోనాడు చర్చించుదాము. మీరు కావాలి అంటే ఇక దీనితోనే సరిపోతుంది. డిమాండ్సు కూడా చాలా ఉన్నాయి.

శ్రీ ఎం. ఓంకార్:- ఒక సబ్మిషన్ సర్.

మిస్టర్ స్పీకర్:- ప్రతి వాళ్ళూ లేచి అడుగుతుంటే ఏమీ కాదు.

Mr. Speaker:- They stick to their guns. As far as time is concerned, I cannot stop it. I agree that today is non-official day. If you agree I will take up Demands. If you do not agree I will take up non-official business. మీరు మొదలు నిర్ణయం చేయండి. తరువాత వేరే విషయాలు చెబుదురు.

శ్రీ ఎం. ఓంకార్:- ఈవెనింగ్ సెషన్ పిలవండి సర్.

మిస్టర్ స్పీకర్:- నాన్‌అఫీషియల్ డే. రెండు రిజల్యూషన్స్ ఇదివరకే మూవ్ చేసారు. దాని మీద చర్చ జరగలేదు.

శ్రీ ఎం. ఓంకార్:- రిజల్యూషన్స్ మీద డిస్కషన్ జరగాలి. అంతే.

మిస్టర్ స్పీకర్:- అది చేద్దామా? లేకపోతే డిమాండ్స్ చేద్దామా? అందరినీ అడగనివ్వండి. If the House agrees we will sit in the evening also. చినమల్లయ్యగారూ ఇందాక తమరిని పిలిచినప్పుడు లేరు. మీకు రిజల్యూషన్స్ చాలా ప్రాధాన్యమా? ఇన్‌కంప్లీట్ డిమాండ్స్ చాలా ప్రాధాన్యమా? ఏది ప్రాధాన్యం ఉంది అన్నది మీరు నిర్ణయం చేసుకోండి. అది మీరు చెప్పాలి. ఇంతవరకు 11 డిమాండ్స్ ఓవర్‌లాప్ అయ్యాయి. పర్టిక్యులర్ డే అన్నీ గిలిటిన్ అయిపోతాయి. నాన్‌అఫీషియల్ డే కావాలనడం మీ హక్కు. అది తెలుసు నాకు. మీరు అగ్రీ అయితే పోస్ట్‌పోన్ చేయవచ్చు.

శ్రీ డి. చినమల్లయ్య:- ప్రతిరోజూ డిమాండ్సు కాకుండా....

మిస్టర్ స్పీకర్:- నా తప్పు అంటారా మీరు? మీరు ఎవరికి వారు ఒక్కొక్క రిస్ట్రెయింట్ అయితే, స్మూత్‌గా అయితే బిజినెస్ నడుస్తుంది. ఇప్పుడేమంటారు మీరు చెప్పండి. తమది తీసుకోవాలి అని అంటారా? ఏమంటారో మీరు చెప్పండి. తమరు రెండవ నెంబర్‌లో ఉన్నారు. మీది రీచ్ కాదు. రామకృష్ణుడుగారిది రీచ్ అవుతుంది. రామకృష్ణుడు గారి దానిమీద డిస్కషన్ అంటే వారు లేరు. నాన్‌అఫీషియల్ బిజినెస్ వేయకుండా ఈ ఆర్డర్‌లో రామకృష్ణుడు దానిమీద డిస్కషన్‌కు రావాలి.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, దొరకక దొరకక వారానికి ఒక రోజు నాన్ అఫీషియల్ డే దొరుకుతుంది. ఈవినింగ్ సెషన్ పిలవండి. ఈ రిజల్యూషనను కానివ్వండి.

<u>1990-91 సంవత్సరమునకు బడ్జెటు గ్రాంట్ల కొరకు అభ్యర్థన</u>

(1) అభ్యర్థన నెం. XXI - పట్టణాభివృద్ధి
(2) అభ్యర్థన నెం. XXXVI - గ్రామీణాభివృద్ధి
(3) అభ్యర్థన నెం. XLIX - స్థానిక సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలకు, నష్ట పరిహారములు మరియు ప్రత్యేక కేటాయింపులు

Mr. Speaker:- I request the Minister for Revenue to move the Demands on behalf of the Minister for Panchayathi Raj.

Sri D.K. Samarasimha Reddy:- With your permission, on behalf of the Minister for Panchayathi Raj, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 102,80,37,000 under Demand No. XXI - Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 380,59,47,000 under Demand No. XXXVI - Rural Development."

and

"That the Government be granted a sum not exceeding Rs. 9,03,53,000 under Demand No. XLIX - Compensations and Assignments to Local Bodies and Panchayat Raj Institutions."

Mr. Speaker:- Demands moved. Now Cut Motions.

DEMAND NO. XXI - URBAN DEVELOPMENT Rs. 102,80,37,000

Sarvasri Ch. Vidyasagara Rao, B. Bal Reddy, R. Ravindranath Reddy, V. Jayapal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Rs. 1/-

To discuss about proper selection of slum areas in the capital city for proposal improvement from funds generously provided by U.D.A. of Britain.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about bringing Krishna Waters to Hyderabad City from the forest one of Nagarjuna Sagar.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss the warning issued by the Municipal Commissioner, M.C.H., to VIPs that eradication of mosquito menace is their responsibility and not that of M.C.H.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about bringing legislation prohibiting wet cultivation in the capital city of Hyderabad to reduce Mosquito menace.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about the then Minister for Municipal Administration, Sri Koneru Ranga Rao, who preshurised the M.C.H. to approve the layout in 25,000 Sq. Yards of plot in Azamabad Industrial Area, which is in Supreme Court between the private person and the State Government.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about referring to the Judicial Inquiry about the role played by Sri Koneru Ranga Rao, the then Minister for Municipal Administration. in clearing on 5-1-1990 of the sale of six quarters of Madanapalli Municipality to employees against the Government Policy not to sell.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about the incomprehensible delay in completion of the two fly overs at Sanathnagar and Dabirpura and the two under ground crossings at Charminar Cross Roads and Kothi.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

Serious drinking water problem in Sangareddy - Dharna by B.J.P. Yuvamorcha on 13-3-1990.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about bad condition of roads, over flowing drains, accumulated in road corners and leaking drinking water under ground pipes in the capital city of Hyderabad which is celebrating 400th year of its existance.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about allotment of MIG, LIG and EWS Houses constructed in Medchal, Ranga Reddy District to the affluent and to those who owned houses already as on 21-1-1990.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about the revelation recently made by the Municipal Commissioner, M.C.H., that contractors cornered lakhs of rupees without executing works thanks to the collusion of the concerned supervisors, Engineers etc. of MCH. The steps proposed to be taken by the Government to arrest such leakage of revenue.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Rs. 100/-

To discuss the policy of the Government is allocating water from Singur Project for irrigation.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss the effect of Dharna by the B.J.P. & B.J.M. workers against steep rise in property taxes by M.C.H. in Circle III comprising of Chikkadpally, Ashoknagar, Gandhinagar, Musheerabad, Domalguda and other areas.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about the impediments in the construction of fly over at Sanathnagar.

Mr. Speaker:- Cut motions moved.

Sri Baddam Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about collusion by Warangal City Municipal Authorities with Sri E. Venkatarama Narsaiah who was the highest bidder for plot but failed to deposit the bid amount and in return was assigned 666 Sq. Yards vide Govt. Memo. No. 10/JI/85-11, dated: 23-3-1988 and Warangal District Gazette Extra-ordinary dt: 17-7-1989.

To reduce the allotment of Rs. 102,80,37,000/- for Urban Development by Re. 1/-

To discuss about grant of house site pattas to 64 families belonging to weaker sections residing for over 40 years in an area of 1450 Sq. Yards in Survey No. TS. No. 138/139 Pattebad, 5th Ward, Eluru Town.

Mr. Speaker:- Cut Motions moved.

DEMAND NO. XXXVI - RURAL DEVELOPMENT Rs. 380,59,47,000/-

Sri C. Vithal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 100/-

ప్రస్తుతం ఉన్న మండల వ్యవస్థను ఖండించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు నిరసనగా.

Mr. Speaker:- Cut Motion moved.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Re. 1/-

ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన ఇప్పటివరకు 5 వేల రూపాయలు చెల్లించనందులకు నిరసనగా.

Mr. Speaker:- Cut Motion moved.

Sri Baddam Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Re. 1/-

To discuss insufficient allotment of funds towards water supply, sewarage and sanitation in Warangal District.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Re. 1/-

To discuss the acute drinking water scarcity in towns and villages in Ranga Reddy District.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Re. 1/-

To discuss about opening of veterniary hospital at Raghavpet Village, Mallapur Mandalam, Mannegudem Village of Medipally Mandalam, Konraopet Village of Metpalli Mandalam and Bandalingapur Village of Ibrahimpatnam Mandalam, Kareemnagar District Villagers offer to provide buildings and open land.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Re. 1/-

To discuss about Dharna on 19-2-1990 before Krishna District Collectors Office by part-time Panchayati Raj Employees, Krishna District.

Mr. Speaker:- Cut motions moved.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా, పెనుగొండ మండలం ముల్లపర్రు గ్రామ పంచాయతీ ఆఫీసు బిల్డింగు ఎక్స్టెన్షన్‌కు క్రూసియల్ బాలెన్స్ 80,000 __ రూపాయలు గ్రాంటు చేయడం 1989 సంవత్సరంలో జరిగినది. కాని ఇంతవరకు 80,000 రూపాయలు విడుదల చేయక పంచాయతీ బిల్డింగ్ ఎక్స్టెన్షన్‌చేసి ఉండలేదు. సరికదా అధికారులు గ్రాంటులు లేవని చెప్పుచున్నారు. ఈ విషయము గురించి అనేక పర్యాయములు జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని అభ్యర్థించినప్పటికిని 80,000 రూపాయలు మంజూరు చేయక పంచాయతీ బిల్డింగ్ ఎక్స్టెన్షన్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 50/-

పశ్చిమ గోదావరిజిల్లా పోడూరు మండలం, తూర్పుపాలెం పంచాయతీకి మంచినీటి పథకం క్రింద మంచినీటి వాటర్‌ట్యాంకు నిర్మాణము కొరకు ప్రభుత్వమువారి ప్రయారిటీ లిస్టులో ఉన్నది. కాని ఇంతవరకు మంచినీటి వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టియుండ లేదు. మంచినీరు లేక గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుచున్నారు. అనేక పర్యాయములు మంచినీటి పథక నిర్మాణం ఈ గ్రామంలో చేపట్టాలని అధికారులను, ప్రభుత్వాన్ని అభ్యర్థించినప్పటికిని మంచినీటి పథక నిర్మాణం చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 50/-

పశ్చిమ గోదావరి జిల్లా, ఆచంట మండలం, ఆచంట గ్రామం హరిజనపేటలో (మార్కెట్‌వద్దపేట) చాలా సంవత్సరముల క్రితం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు స్థలం కేటాయించబడినది. కాని యింతవరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసి యుండలేదు. అనేక పర్యాయములు కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు జిల్లా అధికారులకు, ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికిని కమ్యూనిటీ హాల్ నిర్మాణము చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 10/-

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలం, దేవగ్రామం క్రొత్త హరిజన కాలనీని నిర్మించి చాలా సంవత్సరాలు అయినది. కాని యింత వరకు స్థలం కేటాయించినను స్త్రీల మరుగుదొడ్డి నిర్మించి యుండలేదు. స్త్రీలు మరుగుదొడ్డి లేక ఊహించని విధంగా ఇబ్బందులు పడుచున్నారు. దేవగ్రామ హరిజన కాలనీకి స్త్రీలకు మరుగుదొడ్డి నిర్మించ వలెనని అనేక పర్యాయములు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి మరుగుదొడ్డి నిర్మాణం కొరకు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు మండలం, అరట్లకట్ట పంచాయతీ పరిధిలో ఉన్న కమ్మ హరిజన పేటలో స్త్రీలకు మరుగుదొడ్ల నిర్మాణము కొరకు చాలా కాలం క్రితం ప్రభుత్వానికి పిటీషన్ పెట్టియున్నాము. కాని యింత వరకు స్త్రీలకు మరుగుదొడ్ల గురించి ప్రభుత్వం దృష్టికి అనేక పర్యాయములు తెచ్చినప్పటికి మరుగుదొడ్ల మంజూరు చేయనందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut motions moved.

Sri D. Chinna Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 100/-

ఇందుర్తి నియోజక వర్గములోగల 1. చిగురుమామిడి, 2. హుస్నాబాద్, 3. ఇందుర్తి, 4. కోహెడ, 5. బెజ్జంకి, 6. వడ్లూర్ బేగంపేట, 7. గన్నేరువరం, 8. శనిగరం, 9. తోటపల్లి, 10. బొమ్మనపల్లి మెజూర్ మంచినీటి స్కీములకు సంపూర్తి చేసి నీళ్లు అందివలేనందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut motion moved.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 100/-

కృష్ణా జిల్లా బందరు నుండి భవానీపురం వెళ్లు ఆర్. అండ్ బి. రోడ్ నుండి వెంకట దుర్గాంబపురం మత్స్య కార్మికుల కాలనీ వరకు జిల్లా పరిషత్ రోడ్‌ను అభివృద్ధి పరచనందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut motion moved.

Sri K. Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 380,59,47,000/- for Rural Development by Rs. 50/-

ఖమ్మం జిల్లా, భద్రాచలం పట్టణములో 2వ వాటర్ ట్యాంక్ వెంటనే ప్రారంభించ నందున నిరసనగా.

Mr. Speaker:- Cut motion moved.

Now I will adjourn the House for ten minutes and after that Non Official Business will be taken up.

(The House adjourned at 12.32 P.M.)

సభ తిరిగి మధ్యాహ్నము 12-51 గం॥లకు సమావేశమైనది.

(శ్రీ. కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## అనధికార తీర్మానం

### భారత రాజ్యాంగంలో 'పనిహక్కు' నిర్దేశాన్ని చేర్చుటక్కై భారత ప్రభుత్వాన్ని ఒప్పించవలసిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, పోయినసారి నేను మంత్రిగారికి ఒక మనవిచేసాను. చర్చ జరిగింది. దీనిలో ఫర్దర్‌గా చర్చ అవసరం లేకుండా దీనిని మీరు అంగీకరించండని చెప్పాము. ఇప్పుడు నేను 2, 3 నిముషములలో పూర్తి చేస్తాను. దీనిలో ఉన్నది ఏమిటంటే

> "This House resolves to recommend to the Government to pursue with the Government of India for a provision of 'right to work' incorporated in Part III of the Constitution of India."

ఇక్కడ అమెండుమెంటు ఏద్తైతే ఉందో అది వారు ఇచ్చారని అన్నారు. పోయినసారి మేము సూచించాము. అది చేయవలసి ఉంది. దీని ప్రాముఖ్యతను గురించి ఎవరూ చెప్పవలసిన పని లేదు. కాలాలు మారాయి, పరిస్థితులు మరాయి. వెనుకటి కాలంలో ప్రభుత్వం అంటే - రాజ్యం అంతా ఆ రాజుగారికి సంబంధించింది. మిగిలిన వారంతా గొర్రెల మందలలాగ ఉన్నారు. పశువుల కాపరిలాగ భగవంతుడు నిర్ణయించిన ప్రభువు అనుకునేవారు. ప్రజాస్వామిక వ్యవస్థలో అలాంటిది కాదు, ప్రజలందరిదీ ప్రభుత్వం. ప్రజలందరిదీ ప్రభుత్వం అయినప్పుడు ప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటి అంటే తప్పకుండా అందరూ జీవించడానికి హక్కు కలిగి ఉన్నప్పుడు - వారు పని చేసేటటువంటి హక్కు ఉన్నప్పుడే జీవించడం సాధ్యం అవుతుంది. ఆదేశిక సూత్రాలలో రైట్ టు వర్కు, రైట్ టు ఎడ్యుకేషన్ వగైరా, వగైరా మనం పెట్టాము ఆర్టికల్ 41 క్రింద. ఎడ్యుకేషను దగ్గరకు వచ్చేప్పటికి ఏదోవిధంగా రానున్న 10 సంవత్సరాలలో అది పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పుడు రైట్ టు వర్కు అనేటటువంటి దానిలో ప్రభుత్వమే సామాజిక బాధ్యత తీసుకోవలసి వస్తుంది. అది తీసుకున్నప్పుడే సాధ్యం అవుతుంది. ఉత్పత్తి సాధనాలు - భూములు కాని ఫ్యాక్టరీలు కాని ఇతర వనరులను కాని ఏవిధంగా రెగ్యులేట్ చేయాలి, ప్రతి మనిషి పని చేయడానికి ఏవిధంగా హక్కు కల్పించాలి అనేటటువంటిది ప్రభుత్వం యొక్క నైతిక, రాజకీయ బాధ్యత. అటువంటిది దృష్టిలో ఉంచుకున్నప్పుడు దీనికి చాలా ప్రాముఖ్యత ఉంది. దీనిలో నేను ఎక్కువ వివరణ ఇవ్వవలసిన పని లేదు. దయచేసి ప్రభుత్వం అంగీకరించి ఈ సమస్య మీద ఇంతటితో చర్చ ఆపి వేస్తే మిగిలిన రిజల్యూషన్ను తీసుకోవచ్చునని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం దీనిని అంగీకరించాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మంత్రిగారు లేరు.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా, మంత్రిగారు లేరట.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను ఉన్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అన్నింటికీ శ్రీ సమరసింహారెడ్డిగారు ఉన్నారు. ఎప్రాప్రియేట్ టైం, ఎప్రాప్రియేట్ స్పీచ్, ఎప్రాప్రియేట్ యాక్షను కనుక శ్రీ సమరసింహారెడ్డిగారు ఎప్రాప్రియేట్ మినిస్టరు.

Sri D.K. Samarasimha Reddy:- That answer will be for an appropriate speech itself.

డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి):- అధ్యక్షా, పనిచేసే హక్కును ప్రాథమిక హక్కుగా రాజ్యాంగంలో పొందుపరచాలని శ్రీ రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలో కాని దేశంలో కాని నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిపోతున్నది. అందుకని రాజ్యాంగంలోనే పనిచేసే హక్కును ప్రాథమిక హక్కుగా ఏర్పాటు చేస్తే అందరికీ పని చేయడానికి అవకాశం దొరుకు తుంది. అందుకని దీనిని తప్పకుండా భారత ప్రభుత్వం వారు రాజ్యాంగంలో పొందుపరిస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఈరోజు చదువుకున్నటువంటి నిరుద్యోగులే కాకుండా చదువుకోనటువంటి లేబరు క్లాస్ కూడా ఎటువంటి పని దొరకక చాలా బాధ పడుతున్నారు. ఇటువంటి వారికి పని కల్పించాలనే ఉద్దేశంతో గతంలో కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం జవహార్ రోజ్‌గార్ యోజన ఏదైతే స్కీము పొందుపరచబడిందో అందులో గ్రామాలకు కావలసిన అభివృద్ధి కాకుండా దానిలో కొన్ని పనిచేసే దినాలు పొందుపరచడం జరిగిందని నేను ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. అదేవిధంగా అన్ని స్థాయిలలో కూడా ఈ హక్కును సక్రమంగా అమలు పరిచేవిధంగా దీనిని ఏర్పాటు చేయాలని తమ ద్వారా మనవిచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి:- అధ్యక్షా, భారత రాజ్యాంగంలో పనికి హక్కు కల్పించా లనే తీర్మానాన్ని శ్రీ రామకృష్ణుడుగారు ప్రతిపాదించారు. నేను దానిని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. దీనిని నాన్ అఫిషియల్ తీర్మానంగా కాకుండా అధికార తీర్మానం ద్వారా ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం దీనిని అమలు చేయవలసిందిగా మనం కోరితే ఇంకా బాగుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఈరోజు దేశంలో ఎందరో నిరుద్యోగులు బాధపడుతున్న తరుణంలో రాజ్యాంగంలో పనికి హక్కు కల్పిస్తే ఈ దేశంలో ఉన్నటువంటి నైరాశ్యం, పేదరికం రూపుమాపడమే కాకుండా శాంతిభద్రతలు కూడా కాపాడబడతాయని మనవిచేస్తున్నాను. దీనిని ప్రభుత్వపరంగా తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించవలసినదిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ సి.వి. శేషారెడ్డి:- అధ్యక్షా, రామకృష్ణుడుగారు ప్రతిపాదించిన ఈ తీర్మానం ఎంతో సముచితమైనది. భారతదేశంలో కాని మన రాష్ట్రంలో కాని కోట్లాది మంది పనులు లేకుండా నానా బాధలు పడుతూ ఉంటే దానికి రాజ్యాంగంలో పనికి హక్కు కల్పించడమనేది ధర్మమైన పని. ఎన్.ఆర్.ఇ.పి. ప్రోగ్రాంలో అయితేనేమి జవహార్ రోజ్‌గార్ యోజన ప్రోగ్రాంలో అయితేనేమి ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని మన మాజీ ప్రధాన మంత్రిగారు

అనేక ప్రతిపాదనలు చేయడం జరిగింది. పనికి రాజ్యాంగంలో హక్కు కల్పించిన రోజున ఈ దేశంలో శాంతి భద్రతలు ఉండడానికి, నవ సమాజ నిర్మాణానికి, సమ సమాజ నిర్మాణానికి అవకాశం కలుగుతుంది. నిరుద్యోగ సమస్య పెరిగినందువల్ల పనిలేని యువకులు వేరే మార్గంలోకి పోయి, నక్సలైట్ల వైపు పోయి, శాంతిభద్రతలు లేకుండా దేశం సర్వ నాశనం అవడానికి సిద్ధంగా ఉంది. అందువల్ల రాజ్యాంగంలో పనికి హక్కు కల్పించిన రోజున అతివాద వర్గాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కనుక ఈ తీర్మానాన్ని బల పరుస్తూ, పని హక్కు రాజ్యాంగంలో చేర్చడానికి అధికార తీర్మానం పెట్టాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. 1·0 మ·

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:- అధ్యక్షా, ఈ రైట్ టు వర్క్ అనే ప్రతిపాదన ఈనాటి పరిస్థితులలో భారతదేశంలో చాలా అవసరం. ఆంధ్ర రాష్ట్రంలోనే కాకుండా ఈరోజు భారత దేశ వ్యాప్తంగా చూసినా, మన రాష్ట్రంలో చూసుకున్నా నిరుద్యోగుల సంఖ్య అంతా ఇంత కాదు. అక్షరాస్యుల సంఖ్య చూసుకుంటే కొద్దిగానే ఉంది. ఈ సమావేశంలోనే మూడు జిల్లాలలో ఒక సంవత్సరంలోపల నూటికి నూరు మందిని అక్షరాస్యులను చేయాలని అను కొన్నాము. దానితో బాటు నిరుద్యోగుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. ఈ పరి స్థితులలో చట్టాలు లేకుండా ఉన్నాయా? చట్టాలు పెట్టినంత మాత్రాన, తీర్మానాలు ఆమోదించినంత మాత్రాన, వాటికి ముద్ర పడినంత మాత్రాన సమస్య పరిష్కారం అవుతుందా? పరిష్కారం ఎలా వాటికి ఆలోచించకుండా తీర్మానాలు ఈ శాసనసభలో, పార్లమెంటులో పాస్‌చేసి, అటువంటి చట్టాలు తీసుకురావడం ద్వారా కేవలం కొంత మందిని భ్రమలో పెట్టడం తప్ప వాస్తవంగా అమలు జరుగుతాయా - అమలు జరగవు. శేషారెడ్డి గారు చెప్పినట్లు అతివాదమో ఇంకొక వాదమో అటువైపు వెళ్లడం అనేది వేరే విషయం. భారతదేశంలో పెరుగుతున్న శాంతి భద్రతలకు భంగకరమైన పరిస్థితులకు అదుపు అనేది లేకుండా పోతోంది. ఇంతకాలం శాంతి భద్రతలకు ఎవరు భంగం కలిగించారంటే ఈ నిరుద్యోగ సమస్య ఎవరు సృష్టించారో ఆ పాలక వర్గమే కారణమని శాస్త్రీయంగా ఆలోచిస్తే తెలుస్తుంది. ఈనాడు ఈ తీర్మానం చర్చిస్తున్నాము, ఆమోదిస్తున్నాము అంటే ఇది ప్రతిపక్షాల తీర్మానం, పాలకపక్ష తీర్మానం కాదు. అందరు ఏకగ్రీవంగా ఆమోదించ వలసిన తీర్మానం గాని అవి అమలు జరుగుతాయా? చట్టాలు అనేకం ఉన్నాయి దేశంలో - ఈ చట్టాలు వాస్తవ రూపంలో అమలుజరుగుతున్నాయా? బీడీ, సిగార్ ఏక్ట్ 1956లో చేయబడింది. అనేక ప్రయోజనాలు వస్తాయని అట్టడుగున ఉన్న కార్మికులు సంతో షించారు. ఒక 20 సంవత్సరాల తరువాత చట్టం సెంటర్‌లో చేశారు, రూల్స్ రాష్ట్రంలో చేశారు. ప్రతి చట్టం అమలు జరగదు, రూల్స్ అమలు జరగవు. ఈ చట్టాలు ఎందుకు చేస్తున్నది ఒకసారి ఆలోచించుకోవాలి. భూసంస్కరణ చట్టం 1971లో అన్ని శాసనసభలు చేశాయి. కేంద్రం అంగీకరించింది. ఆ భూసంస్కరణల చట్టం ఎంతవరకు అమలులోకి వచ్చింది మీ నివేదికల ద్వారానే అర్థం అవుతున్నది. ఈ దేశంలో ఉన్న ఉన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టు ఏమి చెప్పింది నేను మళ్లీ చెప్పవలసిన అవసరం లేదు. గిరి జనులకు చట్టం ఒకటి చేశాము - రెగ్యులేషన్ - 1 ఆఫ్ 71 చేశాము. షెడ్యూల్డ్ ప్రాంతా లలో గిరిజనేతరులు ఉండకూడదు అనుకొన్నాము. 20 లక్షల 40 వేల ఎకరాలలో 6 లక్షల ఎకరాలు వారి చేతిలోనే ఉన్నాయి. రెగ్యులేషన్ - 1 ఆఫ్ 71 అనేది రాజ్యాంగబద్ధమైన

హక్కు అయినా కూడా దానిని అమలు జరిపించడానికి కేంద్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వాలు గాని ఇంతవరకు చర్యలు తీసుకోలేదు అని ఆలోచించినప్పుడు, ఒక తీర్మానం పెట్టి, చర్చించి, ఏకగ్రీవంగా చప్పట్లు కొట్టి మరీ ఆమోదించాము. కాని వాటిని అమలు చేసే శక్తి సామర్థ్యాలు ఉన్నాయా? ఎవరికీ లేవు. సమూలంగా ఈ వ్యవస్థ మారకుండా, మార్చడానికి కావలసిన రాజకీయ లక్ష్యాలు మనకు రాకుండా, ఎన్ని చట్టాలు పెట్టినా చట్టాలు అమలు జరగవు. అధికారంలో ఉన్న వారు దోపిడీ వర్గానికి, పెట్టుబడిదారీ వర్గాలకు, భూస్వామ్య వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటువంటప్పుడు చట్టాలు పెట్టినంత మాత్రాన కేవలం కార్మికులను పేదవారిని దగా చేయడం, మోసం చేయడం తప్ప, భ్రమలలో పెట్టడం తప్ప ఏమీ లేదు. మనకు అమలు జరపడంలో చిత్తశుద్ధి ఉండాలి. ఈ తీర్మానాలు పెడుతున్నాము, ఎంతో చిత్తశుద్ధితో ఆమోదించబోతున్నాము. దాని అమలుకు మార్గాలు కూడా ఆలోచించాలి. నల్లడబ్బు స్వాధీనం చేసుకోగలిగితే అది సాధ్యమనేది నగ్న సత్యం. దోపిడీ విధానాన్ని అరికట్టగలిగితే అప్పుడు మొత్తం అందరికి పని కల్పించగలము. వాటిలోకి వెళ్ళకుండా, వాస్తవ జీవితంలోకి వెళ్ళకుండా, తీర్మానాలు ఎన్ని చేసినా తీర్మానాలు అలాగే ఉంటాయి. రెగ్యులేషన్ – 1 ఆఫ్ 71, భూసంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, గరీబీ హఠావోలను అమలు జరపడం లేదు. అమలు జరపలేని చట్టాలు చేయడంవల్ల లాభం లేదు. ప్రజలను మోసం చేయడం, భ్రమలు కల్పించడం తప్ప. ప్రభుత్వంలో పట్టుదల, అమలు జరపడానికి పూనుకోడానికి కావలసిన ఆసక్తి మాత్రం లోపిస్తున్నాయని నా ఆవేదన వెల్లడిస్తున్నాను.

ం శ్రీ పులి వీరన్న (మహబూబ్‌నగర్):– అధ్యక్షా, గౌరవసభ్యులు వై. రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన తీర్మానం 'రైట్ టు వర్క్' అనేది హర్షించతగినదే. ఇది నాన్ అఫీషియల్‌గా కాకుండా అఫీషియల్‌గా పెట్టి దీనిని రాజ్యాంగంలో పొందుపరచి పని కల్పించడం ఎంతో అవసరం. ఈనాడే కాదు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఈనాటి వరకు భారత ప్రభుత్వం కాని, రాష్ట్ర ప్రభుత్వం కాని ఎన్నో ప్రయోగాలు చేసాయి. వాటిలో కొన్ని సఫలీకృతం కావడం జరిగింది. కొన్ని కాలేదు. ఇట్లా ఉన్నప్పుడు మన దేశం ప్రపంచంలో ముందంజ వేయవలసిన అవసరం ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో మనదేశం ఒకటి కాబట్టి యీ నిర్ణయాన్ని తీసుకుని రాజ్యాంగంలో పొందుపరచడం అవసరం. దీనిని దృష్టిలో పెట్టుకుని 1969 నుంచి యీనాటి వరకు భారత ప్రభుత్వం ఎన్నో మార్పులు తీసుకుని రావడం జరిగింది. మొట్టమొదటిసారిగా యువకులు నైరాశ్యం నుంచి పెడ త్రోవను పట్టి నక్సలైట్స్, ఎక్స్‌ట్రీమిస్ట్స్ బయలుదేరి యీ ప్రభుత్వంలో మాకు బ్రతకడానికి అవకాశం లేదనే ఆలోచనతో ఎన్నో ఉద్యమాలు చేపట్టే సమయంలో ఆనాటి ప్రధాన మంత్రి శ్రీమతి యిందిరాగాంధీ ప్రివీపర్సెస్‌ను తీసివేయడం, బ్యాంకులను జాతీయం చేయడం, ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు భూసంస్కరణల ద్వారా తీసుకుని రావడం జరిగింది. అది మనందరికీ తెలుసు. దీనితో సరిపోదు అనే ఆలోచనతో ప్రధాని రాజీవ్ గాంధీ జవహర్ రోజ్‌గార్ పథకం చేపట్టడం జరిగింది. వ్యక్తికి ఒక పని కల్పించడం భారత ప్రభుత్వ విధానం కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ప్రభుత్వం అది హక్కు రూపకంగా పని కల్పించడం జరుగుతోంది. కాబట్టి యిటువంటి మహోన్నత కార్యక్రమాలు [illegible] ప్రపంచ దేశాలతో మనము పోటీ పడడానికి అవకాశం ఉంటుంది. ఇటువంటి

తీర్మానాన్ని మనము చేసి రాజ్యాంగంలో 'రైట్ టు వర్క్'ను పొందుపరచడం హర్షించతగిన విషయం. దీనిని బలపరుస్తూ కృతజ్ఞతలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం):– అధ్యక్షా, వై. రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన యీ నాన్ అఫీషియల్ రిజల్యూషను 'రైట్ టు వర్క్' అన్నది చాలా మంచి తీర్మానం. అయితే మన రాజ్యాంగంలో ఉన్నటువంటి సేలియంట్ ఫీచర్స్ మనము గమనిస్తే మనకు ఫండమెంటల్ రైట్స్ ఉన్నాయి. అదేవిధంగా డైరెక్టివ్ ప్రిన్సిపల్స్ ఉన్నాయి. ఫండమెంటల్ రైట్స్ అన్నప్పుడు ప్రతి ఒకరు ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్ కాని, రైట్ టు ప్రాపర్టీ కాని ఎన్నో నిబంధనలు అందులో పొందుపరచడం జరిగింది. అదేవిధంగా మనము డైరెక్టివ్ ప్రిన్సిపల్స్‌ను గమనిస్తే ప్రభుత్వానికి కొన్ని బాధ్యతలు ఉంటాయి. ప్రతి ఒకరికి విద్యను యివ్వాలి. ప్రతి ఒకరికి ఉపాధి కల్పన కల్పించాలి. అదేవిధంగా ప్రభుత్వపరంగా కొన్ని చర్యలు తీసుకుని వసతి కల్పించాలి; అనేది నిర్దేశించి యివ్వడం జరిగింది. అయితే ఆనాడు రాజ్యాంగాన్ని మనము గమనించినప్పుడు ఈనాడు కోర్టులలో యీ ఫండమెంటల్ రైట్స్‌కు ఎన్‌ఫోర్సబిలిటీ ఉండడం, అదేవిధంగా మనము గమనిస్తే యీ ఫండమెంటల్ రైట్స్‌కు ఉండేటటువంటి ప్రత్యేకమైన ప్రతిపత్తి యీ డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్‌కు లేకపోవడం వల్ల ఎవరయినా 'రైట్ టు వర్క్' కాని, అదేవిధంగా 'రైట్ టు ఎడ్యుకేషన్' కాని, యిటువంటివి అన్నీ ప్రభుత్వమే యివ్వాలని ఆనాడు తీసుకోవడంవల్ల మన రాజ్యాంగం రివల్యూషనరీ రాజ్యాంగంలాగ కనపడకుండా, కేవలం రివల్యూషనరీగా మార్పులు రావాలి. ఎందుచేతనంటే స్వరాజ్యం వచ్చిన తరువాత రివల్యూషనరీగా మనము మార్పులు తీసుకుని రావాలి అనేటటువంటి ఉద్దేశ్యంతో చర్యలు తీసుకోవడం జరిగిందే అనే ఒక భావన కల్గుతుంది. అటువంటి పరిస్థితులలో 'రైట్ టు వర్క్' అనేది మనము క్రియేట్ చేయడానికి రివల్యూషనరీ స్టెప్ కల్పించాలి. ఎందుచేతనంటే యీనాడు మన స్నేహితులు అనేకమంది చెప్పినారు. ఈనాడు అనేకమంది నిరుద్యోగులు ఉండడం వల్ల దేశంలో కాని, రాష్ట్రంలోకాని శాంతిభద్రతలు దెబ్బతినే అవకాశం కల్గుతున్నది. దీనివల్ల అనేకమైన చర్యలకు పూనుకున్నారనేది ప్రభుత్వాలు గమనిస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు గమనిస్తున్నారు. అయితే రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు చేసిన తర్వాత దీనిని మనము ఎంత వరకు అమలు చేయగల్గుతాము అన్నది ఆలోచన చేయవలసి ఉంటుంది. ఎందు చేతనంటే ఏది ఆచరణ యోగ్యం, ఏది ఆచరణ యోగ్యం కాదనేది ఆలోచన చేసినప్పుడు మనం ఫండమెంటల్ రైట్ క్రియేట్ చేసేటప్పుడు యీనాడు ప్రతి ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి. ప్రతి గ్రామములో చాలామంది వ్యవసాయం చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో అనేకమంది చదువుకునే యువకులు ఉద్యోగాలు లేకుండా ఉన్నారు. అటువంటి పరిస్థితులలో మనము అగ్రికల్చర్‌ను ఒక ఇండస్ట్రీగా తీసికొనడం అదేవిధంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. మన రెవెన్యూస్ పెంచుకోవలసిన అవసరం ఉంది. అటువంటిది ఏమైనా మనము చేద్దాము అనుకున్నప్పుడు రాజ్యాంగంలో మౌలికమైన మార్పులు తీసుకుని రావలసి ఉంది. మన రాజ్యాంగంలో రివల్యూషనరీ స్టెప్ తీసుకుని రావాలి. మనము యీ తీర్మానాన్ని అఫీషియల్‌గా పంపిస్తే ప్రభుత్వపరంగా తీసుకుని రావలసింది సెంటర్ కాబట్టి యీనాడు మౌలికమైన మార్పులు తీసుకుని రావాలని కోరుకుంటున్నారు కాబట్టి డైరెక్టివ్ ప్రిన్సిపల్ ఉండేటప్పుడు ప్రభుత్వం యిచ్చిందా, లేదా అనేది వారి దయాదాక్షిణ్యాల మీద ఉంటుంది కాబట్టి అందరికీ రైట్ ఉండాలి.

 అనధికార తీర్మానం: భారత రాజ్యాంగంలో 'పనిహక్కు' నిర్దేశాన్ని చేర్చుటకై భారత ప్రభుత్వాన్ని ఒప్పించవల సిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేయుట గురించి.

ఎవరికయినా ఉద్యోగం లేదు, నేను చదువుకున్నాను అనుకున్నప్పుడు నేను కోర్టుకు వెళ్లవచ్చును, లేకపోతే గవర్నమెంటు ఫీడ్ చేస్తుంది అనేటటువంటి ఒక హక్కుగా మనము కల్పించినట్లయితే బాగుంటుంది. ఆనాడు ప్రజాస్వామ్యం వచ్చినప్పుడు చక్కని వ్యవస్థను తీసుకుని వచ్చినప్పుడు తేడాలు ఉండకూడదని అందరూ ఒకేవిధంగా ఉండాలని, ఒక మౌలిక మైన మార్పును తీసుకుని వచ్చి మనందరం కలిసికట్టుగా ఉండాలని అనుకున్నాము. ఆనాడు మనము స్వరాజ్యాన్ని తీసుకుని వచ్చినాము కాబట్టి ఈ తేడాలు లేకుండా ఉండ డానికి దీనికి సంబంధించి మౌలికమైన మార్పులు తీసుకుని రావడం చాలా ఆనందంగా ఉంటుందని నా అభిప్రాయంగా యీ రిజల్యూషన్‌ను బలపరుస్తూ, దీనికి తగిన చర్యలు సెంట్రల్ గవర్నమెంటు తీసుకోవలసిన సమయం ఆసన్నం అయిందని యీనాటి పరిస్థితు లను మనము అవగాహన చేసుకుంటే అర్థం అవుతున్నదని సభా ముఖంగా తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మన భారత రాజ్యాంగంలో 'పని కల్పించే హక్కు'ను ప్రవేశపెట్టాలని శ్రీ. రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానానికి మా పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. మనకు స్వాతంత్ర్యము వచ్చి 43 సంవత్సర ములు అయినా కాని యీ నిరుద్యోగ సమస్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. పని కల్పించే హక్కు కేవలం చట్టాల వరకే పరిమితం అయితే బాగుండదు. చట్టం చేయడం మన వంతు అయితే చట్టాలు పని చేయకుండా గుడ్డిగా ఏర్పడుతున్నాయనేది ప్రతి సామాన్యునికి బాధాకరంగా ఉంది. అయితే మన దేశం బీద దేశం అయినప్పటికి ఈనాడు పని చేయడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నప్పటికీ పని కల్పించలేని అభాగ్యులను చేసేటటువంటి బాధ్యత ఎవరి మీద ఉందనేది ఈనాడు ఆలోచిస్తే అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తే యీ పని కల్పించే అవకాశాలు ఉంటాయి. కాని ఈనాడు ప్రతి ఒక్కరికే దేశభక్తి, జాతీయ భావం ఉన్నప్పుడు యీ పనిని కల్పించే అవకాశాలు ఉంటాయని మనకు అర్థం అవుతున్నది. ఈనాడు మనకు దేశభక్తి, జాతీయ భావాలు కరువు అవుతున్నాయి కాబట్టి యీనాడు పని కల్పించే హక్కు యీ చట్టాలు సరిగా పని చేయడం లేదు అనడానికి ఉదాహరణకు జపానుకు స్వాతంత్ర్యం మన కంటే తర్వాత వచ్చి నప్పటికీ వారు ఏ రకంగా ప్రపంచ దేశాలలో ముందంజలో ఉన్నారో స్పష్టంగా అర్థం అవుతున్నది. అక్కడ ప్రతి ఒక్కరు పని చేస్తున్నారు. అక్కడ పనిచేయలేని సోమరిపోతులు ఎవరూ లేరనేది ప్రతి ఒక్కరికే తెలుసు. అయితే అక్కడ వారు ఉదయం 10 గంటలకు పనిలోకి పోతే అక్కడ ఉన్న రోడ్లు అన్నీ ప్రశాంతంగా ఉంటాయి. ఒక్కరు కూడా నడిచే పరిస్థితులు లేవు. కాని మన దగ్గర ఉదయం గం. 8 నుంచి అర్ధరాత్రి గం. 12 అయి నప్పటికీ ప్రశాంతంగా ఉండకుండా యీ రోడ్లు అన్నీ రద్దీగా ఎట్లా ఉంటాయో, యీ నిరుద్యోగ సమస్య మన దేశానికే కాదు ప్రపంచానికే తెలియజేస్తున్నాను. ఇది మనకు సిగ్గుచేటు. అందువల్ల గతంలో 5 సంవత్సరముల క్రితం రాజీవ్‌గాంధీ యువకుడు ప్రధాన మంత్రిగా వస్తే దేశంలో ఉన్న నిరుద్యోగ సమస్య పోతుందని చాలా మంది యువకులు భావించారు. కాని రాజీవ్‌గాంధీ ప్రధానిగా వచ్చేప్పటికి 4 కోట్ల నిరుద్యోగులు ఉంటే వేరు [illegible] పోయేప్పటికి అది 8 కోట్లకు వచ్చింది. ఇప్పటికే అది 10 కోట్లకు పెరిగి [illegible] ఈనాడు మన రాష్ట్రంలో మన లెక్కల ప్రకారం తీసుకుంటే 35 లక్షల

మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ 35 లక్షల మందికి పని కల్పించలేని నిస్సహాయతను మన ముఖ్యమంత్రిగారు చెబుతూనే ఉన్నారు. తాను ఉద్యోగాలు యివ్వించలేని పరిస్థితి ఉంది. ఉద్యోగాలు యివ్వించినప్పటికీ కేవలం సంవత్సరానికి 1 లక్ష మందికి ఉద్యోగాలు కల్పించి ఉత్పాదన కల్పిస్తాము అంటున్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు వచ్చి గత 7 సంవత్స రముల నుంచి మరుగునపడిన సెట్విన్ సంస్థకు రూ. 25 కోట్లు యిచ్చి అది యింకా సమర్థవంతంగా పనిచేస్తే యింకొక రూ. 25 కోట్లు యివ్వడానికి సిద్ధంగా ఉన్నాను అని అన్నారు. ఎవరి కాళ్లమీద వారు నిలబడేటట్లు చేతుల నిండా పని కల్పించాలి. ప్రభుత్వం అట్లాంటి అవకాశం ఎంతవరకు యివ్వరో, ఎన్ని చట్టాలు చేసినా ఉపయోగం లేదు. చేసిన చట్టాలు పూర్తిగా అమలు చేయాలి. సెట్విన్ ఏర్పాటు చేశారు. దానిద్వారా ఎంతో దుర్విని యోగం జరుగుతున్నది. అక్కడ ఉపాధి కల్పిస్తున్నారా అని చూస్తే అటువంటిది ఏమీ లేదు. పని కల్పించే పద్ధతులు ఉండాలి. సోమరిపోతు కాకూడదు. ప్రజలు బాగుపడితే గాని దేశం బాగుపడదు. ఈ రాష్ట్ర శాసనసభలో పని కల్పించే హక్కు ప్రొవిజను కల్పించమని, భారత రాజ్యాంగంలో పొందుపరచమని యిక్కడ తీర్మానం చేసి అక్కడకు పంపితే దాని ప్రకారం భారత రాజ్యాంగంలో పనిచేసే హక్కు కల్పించినప్పుడు, నిరుద్యోగులకు ఉద్యోగం యివ్వ నప్పుడు దీని ప్రకారం వారు కోర్టుకు పోయే అవకాశం కల్పించాలి. మనిషికి పని కల్పించ నప్పుడు ఆ నిరుద్యోగి కోర్టుకు వెళ్లే హక్కు, అధికారం ఉండాలి. నిరుద్యోగ సమస్య గ్రామాలలో 70 పర్సంటు వరకు ఉంది. చాలా మందికి తిండి తిప్పలు లేక హరిజన, గిరిజనులు చెట్లు పుట్టలు పట్టుకుని పోయే పరిస్థితి ఉంది. అందుకనే ఈనాడు రాడికల్స్ ప్రభావము ఎక్కువగా మన రాష్ట్రములో ఉంది. ఏ చట్టాలు వచ్చినప్పటికి అమలుపరచ డంలో జాగ్రత్త తీసుకోవాలి. ఈ అనధికార తీర్మానాన్ని ప్రభుత్వం అంగీకరించి పాసు చేసి నిరుద్యోగ సమస్యను రూపు మాపడానికి కార్యక్రమాలు తీసుకుని శ్రద్ధ తీసుకుంటే బాగుంటుంది. ఈ అనధికార తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించి భారత రాజ్యాంగంలో పని కల్పించే హక్కు కల్పించాలని కోరుతూ మీరు ఈ అవకాశం యిచ్చినందులకు ధన్యవాదా లర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ వై. రామకృష్ణుడుగారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం పని హక్కు తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఈవేళ దేశములో ఉన్న నిరుద్యోగ సమస్య తీర్చాలంటే శాసనసభ్యులు చెప్పినట్లుగా తీర్మానాలు ప్రవేశ పెట్టినందువలన తీరే పరిస్థితి కాదు. ప్రభుత్వము నిర్దిష్టమైన కార్యక్రమం తీసుకుని నిరుద్యోగ యువకులకు పని కల్పించాలంటే ఏ ప్రాంతములో రా మెటీరియల్ దొరుకుతుందో అక్కడ పరిశ్రమలు అభివృద్ధి చేయాలి. మన రాష్ట్రంలో ప్రకృతి సిద్ధంగా ఎన్నో వనరులు ఉన్నాయి. ఆ వనరులను మనం వెలికి తీసి వాటిని ఉపయోగించినట్లయితే నిరుద్యోగులకు పని యిచ్చే అవకాశం ఉంటుంది. ఎన్నో పరిశ్రమలు మూతపడే పరిస్థితి ఉంది. పరిశ్రమ కొన్నాళ్లు కొనసాగిన తరువాత కొనసాగలేని పరిస్థితులు ఏర్పడుతాయి. ఆయా ప్రాంతములో దొరికే వనరులను బట్టి అక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. డెల్టా ప్రాంతములో అప్‌లాండు ఏరియాలో ఎగ్రో బేస్డ్ ఇండస్ట్రీలు పెట్టినట్లయితే ఆ ప్రాంత ములో ప్రతి గ్రామంలోని యువకులకు జీవనోపాధి అవకాశాలుంటాయి. తమరికి తెలుసు. కోనసీమ, శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొబ్బరి పీచు రా మెటీరియల్ ఉత్పత్తి

అవుతున్నది. అక్కడ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వము ప్రోత్సాహము చూపిస్తుందా? మెట్ట ప్రాంతములో ఎగ్రో ఇండస్ట్రీ పెట్టినట్లయితే పని కల్పించే అవకాశం ఉంటుంది. పని చేయకుండా శ్రమించలేకుండా ఉండే కారణం కూడా ఉంది. అందువలన ఇండస్ట్రీ రన్ చేసి ఫలితం పొందిన తరువాత మూసి వేసే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం పని కల్పించేం దుకు వనర్లు ప్రభుత్వం ఉపయోగించుకుని నిరుద్యోగులందరికి పని కల్పిస్తేనే చాలా వరకు నిరుద్యోగ సమస్య తీరే అవకాశం ఉంటుంది. బాల్‌రెడ్డిగారు జపాన్‌లో చాలా బాగా కష్టపడతారని చెప్పారు. నిరుద్యోగులు గురించి ఇండస్ట్రీస్ బాగా పెట్టాలి. వనర్లు సేక రించాలి. నాలుగ్గైదు గంటలు పనిచేసి అంతకంటే ఎక్కువ పని చేయకూడదనే భావం ప్రస్తుతం అందరిలో ఉంది. రాష్ట్రంలో నిర్దుష్టమైన కార్యక్రమాన్ని తీసుకుని వనర్లు ఉపయోగించుకుని ఆ విధంగా రాష్ట్రంలో నిరుద్యోగుల్ని ఉపయోగించుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం యిచ్చినందులకు హృదయపూర్వక నమస్కార ములు తెలియచేస్తున్నాను.

శ్రీ కె. గంగాధర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రవేశపెట్టిన నాన్ అఫీషియల్ రిజల్యూషనును నేను బలపరుస్తున్నాను. మనకు స్వాతంత్ర్యము వచ్చి 42 సంవత్సరాలైనా కూడా భారత రాజ్యాంగంలో పనిచేసే హక్కును ప్రాథమిక హక్కుగా చేర్చకపోవడానికి నిరశిస్తూ యిప్పటికైనా మన అసెంబ్లీలో తీర్మానం రూపంలో వచ్చినందుకు సంతోషం అయినప్పటికి యిందాక గౌరవనీయులైన శాసనసభ్యులు శ్రీ ఎన్.వి. కృష్ణయ్యగారు చెప్పినట్లు ఏ పథకం ప్రవేశపెట్టినా చట్టంలో ఉన్నటువంటి అవకతవకలను రూపు దిద్దక పోతే ఏ చట్టము కూడా సవ్యంగా అమలు కాదు. ఎన్.ఆర్.ఇ.పి; ఆర్.ఎల్.ఇ.జి.పి; జె.ఆర్.వై. పథకాల క్రింద గ్రామాలలో వారికి కేటాయింపుతూ ఉంటే ఆ పథకాల క్రింద గ్రామాలలో ఉన్నటువంటి నిరుద్యోగ యువకులకు, కార్మికులకు, కూలీలకు పని కల్పించా లనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి వారికి ఉపయోగపడేలా ఆలోచన చేస్తే – గ్రామ సర్పంచులు మధ్య దళారీలు ఉపయోగించి ఈ పథకాల యొక్క లక్ష్యం నెరవేరకుండా చేశారు. ఇప్పుడు అమలులో ఉన్నటువంటి గ్రామోదయ పథకం, సెల్ఫ్ ఎంప్లాయిమెంటు స్కీమ్సు, ట్రైసెమ్ స్కీమ్సు – ఈ స్కీమ్సు అన్నీ కూడా సమాజంలో ఉన్నటువంటి పెట్టుబడిదారీ వ్యవస్థ తమ స్వలాభాలకు ఉపయోగించుకుని, ఈ పథకాలను రాజకీయంగా తమకు అనుగుణంగా ఉపయోగించుకుని లాభాలు పొందుతున్నారు. దీని వలన గ్రామాలలో ఉన్నటువంటి పేద ప్రజానీకానికి ఎటువంటి పని దొరకడం లేదు, నిరుద్యోగులకు పని దొరకడంలేదు. 80 శాతము పైగా గ్రామాలలో నిరుద్యోగులు ఉన్నారు. వ్యవసాయ ప్రాంతాలైన గ్రామాలలో ఏగ్రో ఇండస్ట్రీస్ స్థాపించి నిరుద్యోగులకు పని-చేసే హక్కు ఈ పథకాల ద్వారా కల్పించాలని కోరుతున్నాను. పని చేసే హక్కు భారత రాజ్యాంగంలో పొందు పరిచే నిమిత్తం దీనిని నాన్ అఫీషియల్ తీర్మానంగానే ఈ శాసనసభ పంపించవలసిందిగా కోరుతున్నాను. ఈ నాన్ అఫీషియల్ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri K. Suresh Reddy:- Mr. Speaker, Sir, I totally support this non official resolution moved by Sri Y. Ramakrishnudu regarding 'the right to work'.

As you are aware, unemployment is the cause of many social evils. Keeping this in view, the Government has initiated number of programmes. When Sri Rajiv Gandhi was the Prime Minister, he had initiated programmes like Jawahar Rojgar Yojana and Nehru Rojgar Yojana and much employment was generated. Alongwith that, schemes like Jeevan Dhara were also started by him for the Harijans. I would like to bring to the notice of the House, sensing the seriousness of it, our Chief Minister has strengthened SETWIN through which employment is being generated to one lakh unemployed youth. But, unfortunately a lot remains to be done for which this right to work has to be made a constitutional right. Hence, I totally support this resolution.

Chairman:- Now the House stands adjourned till 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 1-31 P.M. to meet again at 8.30 A.M. on Saturday, the 21st April, 1990)